# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | TGTEL/25/A1737 | వాస్తవాలే వార్తలుగా..

4.9.2025 గురువారం Thursday | సంపుటి (volume): 1 సంచిక (Issue): 83 | పేజీలు : 16 Pages : 16 | వెల రూ. 2.00 | Published from : Hyderabad Circulated to : Telangana



రిపోర్టర్లు కావలెను

జర్నలిజంలో ఆసక్తి ఉన్నవారికి నేటి సాక్షి ఆహ్వానం పలుకుతుంది.

తెలుగు రాష్ట్రాలలో జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయిల్లో రిపోర్టర్లుగా పని చేయుటకు ఆసక్తి, అనుభవం ఉన్నవారు ఈ క్రింది నంబర్లకు కాల్ చేసి సంప్రదించగలరు.

9119949944

7897222788 - 7897222789




## పాలమూరును ఎండబెట్టిన కేసీఆర్

### ఎంపీగా గెలిపించినా పట్టించుకోని నేత

- తెలంగాణ వస్తే అభివృద్ధి జరుగుతుందని మోసపోయాం
- గ్రీన్ ఛానల్ ద్వారా ప్రజెక్టులకు నిధులు మంజూరు
- అవకాశాలను అంది పుచ్చుకోవాలని సీఎం రేవంత్ పిలుపు
- మూసాపేట కార్నింగ్ కంపెనీ రెండో యూనిట్ ప్రారంభం

ఒకప్పుడు పాలమూరు వలసల జిల్లాగా ఉండేదని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. ఎక్కడ తట్ట పని, పార పని ఉన్నా పాలమూరు జిల్లా వారే కూలీలని తెలిపారు. అందుకు ప్రధాన కారణం మనం చదువులో వెనకబడి ఉండటమే అని పేర్కొన్నారు. స్వరాష్ట్రం వస్తే.. అభివృద్ధి జరుగుతుందని భావించామని చెప్పుకొచ్చారు. కానీ తెలంగాణ వచ్చాక కూడా అభివృద్ధి జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

**మహబూబ్‌నగర్, సెప్టెంబర్ 3:** అప్పట్లో పాలమూరు విశ్వవిద్యాలయం కేవలం ఒక ఏ కాలేజీలా మాత్రమే ఉండిందని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. ఇప్పుడు రాష్ట్రాన్ని నడిపించే అవకాశం వచ్చిందని తెలిపారు. ముసాపేట మండలం వేముల కార్నింగ్ కంపెనీలో రెండవ యూనిట్‌ను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.. ఇపుడు విద్యా, ఉపాధి, అవకాశాలను జిల్లా అంది పుచ్చుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అప్పట్లో దివంగత నేత ఇందిరా గాంధీ ఎస్సీ, ఎస్టీలకు భూములు అసైన్ చేసిందని పేర్కొన్నారు. ఇపుడు చదువుకుంటేనే తలరాత మారుతుందని స్పష్టం చేశారు. మీరు చదువుకోవాలంటే కావలసిన వసతుల కల్పన బాధ్యత తాను తీసుకుంటానని భరోసా ఇచ్చారు.

మిగతా 2 లో

## మీ గొడవల్లోకి నన్ను లాగకండి

- హరీష్‌రావు, సంతోష్‌రావు వెనక నేనెందుకు ఉంటాను?
- నాకు అంత సమయంలేదు..
- కవిత వ్యాఖ్యలపై సీఎం స్పందన

02



## రేపు కేటీఆర్‌కు ఇలాంటి గతే!

### బీఆర్ఎస్‌ను హస్తగతం చేసుకునే కుట్రలు

- నన్ను బయటకు పంపేందుకు ఎప్పటినుంచో ప్లాన్‌లు
- గుంటనక్కలు హరీష్, సంతోష్‌ల పట్ల జాగ్రత్త
- రేవంత్‌తో కుమ్మక్కయిన హరీష్ రీవు
- మీడియా సమావేశంలో కవిత సంచలన వ్యాఖ్యలు

03

**హైదరాబాద్, సెప్టెంబర్ 3:** బీఆర్ఎస్‌ను హస్తగతం చేసుకునేందుకు గుంటనక్కల్లా చుట్టూ చేరిన హరీష్ రావు, సంతోష్ రావులతో జాగ్రత్త అంటూ కేసీఆర్ తనయ కవిత హెచ్చరించారు. అధికారంలో ఉండగా అడ్డగోలుగా సంపాదించుకున్న వీరు ఇప్పుడు మీకు కూడా ఎసరు పెట్టే పనిలో ఉన్నారు..తస్మాత్ జాగ్రత్త అని అన్నారు. అన్నా రామన్నా నీవు కూడా వరితో జాగ్రత్త అంటూ హెచ్చరికలు చేశారు.

## పార్టీకి, ఎమ్మెల్సీ పదవికి కవిత రాజీనామా

03

సస్పెండ్ చేయడంతో నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడి



## హిందూ శరనార్థులకు ఊరట

- పాస్‌పోర్టు లేకున్నా ముస్లిమేతర శరణార్థులకు ఆశ్రయం
- కేంద్ర హెూంశాఖ వెల్లడి

04


పాకిస్థాన్, బంగ్లాదేశ్, అఫ్గానిస్థాన్ నుంచి వచ్చి భారత్‌లో ఆశ్రయం పొందుతున్న మైనార్టీలకు కేంద్రం ఊరట కల్పించింది. వివిధ రకాల కారణాలతో డిసెంబరు 31, 2024 తేదీ లోపు భారత్‌కు వచ్చిన ముస్లిమేతర శరణార్థుల వద్ద పాస్‌పోర్టు, ఇతర పత్రాలు లేకపోయినా వారు భారత్‌లో ఉండేందుకు అనుమతిస్తున్నట్లు కేంద్ర హోంశాఖ వెల్లడించింది.



## లక్షా పదివేలు

04

- భగ్గుమంటున్న బంగారం ధరలు
- 10 రోజుల్లోనే ఏకంగా 5 వేలకు పైగా



## 6న హైదరాబాద్ గణేశ్ నిమజ్జనం

- హాజరవుతున్న హోంమంత్రి అమిత్ షా
- నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు పూర్తి: డిసిపి

.. వివరాలు 2లో



## ప్రియుడి మోజులో భర్త హత్య

- తరవాత కూతురును కడతేర్చిన రాకాసి
- పోలీసుల విచారణతో గుట్టురట్టు

02



## నాంపల్లి కోర్టుకు నాగార్జున

.. వివరాలు 2లో

## విదేశాల నుంచి ఆగిన యూరియా దిగుమతులు

- కొరత అందుకేనని వెల్లడించిన కేంద్రం
- వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 3:** యుద్ధాల కారణంగా కేంద్రం ఇతర దేశాల నుంచి యూరియా దిగుమతి చేసుకోలేదని, అందువల్లనే కొరత ఏర్పడిందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. దిల్లీలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో యూరియా సరైన సమయంలో ఉత్పత్తి చేయలేదన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న కొరత తెలంగాణను కూడా

మిగతా 2 లో

## కాంగ్రెస్ పార్టీది దండుపాళ్యం బ్యాచ్

- ప్రజలకు దమ్మిడీ మేలు చేసేది కాదు
- కాంగ్రెస్‌పై మరోమారు కేటీఆర్ విమర్శలు

03



కాంగ్రెస్ పార్టీది దండుపాళ్యం బ్యాచ్ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇది ఎత్తుకుపోయే బ్యాచ్ తప్ప ఇచ్చే బ్యాచ్ కాదని కేటీఆర్ విమర్శించారు.

మిగతా 2 లో



## కాళేశ్వరం అవినీతిపై కావాలనే కాలయాపన

- ఫోన్ ఫోన్ ట్యాపింగ్‌పై ఎందుకు అడగడం లేదు
- మీడియాతో మంత్రి బండి సంజయ్

03

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



# పాలమూరును ఎండబెట్టిన కేసీఆర్

మొదటి పేజీ తరువాయి

గ్రీన్ ఛానల్ ద్వారా జిల్లా ప్రాజెక్టులకు నిధులు మంజూరు చేస్తున్నామని చెప్పారు.పాలమూరు జిల్లా ఒకనాడు వలసలకు మారుపేరు అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా మూసపేటలో సిఎం రేవంత్ రెడ్డి పర్యటించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ.. పాలమూరు బిడ్డల భాగ స్వామ్యం లేకుండా ఏ ప్రాజెక్టు నిర్మాణం జరగలేదని పే ర్కొన్నారు. చదువు, నీళ్లు జిల్లా ప్రజలకు అందుబాటు-లో లేక వలసలు పోయారు. కృష్ణా జలాలు పక్క నుంచి వెళ్తున్నా తాగు, సాగు నీటి సమస్యలు ఉన్నాయి. సమస్య పరిష్కారానికి ప్రభుత్వ పెద్దలు ప్రయత్నాలు చేయలేదు. తెలంగాణ ఉద్యమంలో పాలమూరు జిల్లా అండగా నిలిచింది. కెసిఆర్ మహబూబ్‌నగర్ ఎంపిగా గెలిపించారని సిఎం అన్నారు. కెసిఆర్‌ను ఎంపిగా గెలిపించినా తమ ప్రాంతానికి సముచిత న్యాయం జరగలేదని సిఎం రేవంత్ మండిపడ్డారు. గత ప్రభుత్వ హయాంలో పలు ప్రాజెక్టులు సంపూర్ణంగా పూర్తి కాలేదు. పేరుకే పాలమూరు వర్సిటీ అయినా.. పిజి కాలేజీగానే మిగిలింది. చదువు, ఉపాధి, నీటిపారుదలలో జిల్లాను అభివృద్ధి చేసుకోవాలి. ప్రణాళికలు రచించుకోకపోతే జిల్లాకు శాశ్వతంగా అన్యాయం జరుగు తుంది. జిల్లాకు ట్రిపుల్ ఐటీని మంజూరు చేసుకున్నాం. 14 అసెంబ్లీ స్థానాల్లో యంగ్ ఇండియా స్కూల్స్ ఏర్పాటు-చేస్తున్నాం. నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు ఇవ్వడానికి జిల్లా వేదిక కాబోతోందని సిఎం స్పష్టం చేశారు.కొడంగల్, నారాయణపేటకు ఎత్తిపోతల పథకం తెస్తే.. ఫిర్యాదు చేస్తున్నారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. అక్కడ భూసేకరణ కోసం వెళ్తే.. రైతులు కొడంగల్లో ఇచ్చినట్లు- రూ. 20 లక్షలు డిమాండ్ చేస్తున్నారని వివరించారు. కొడంగల్ పరిస్థితి వేరు.. నారాయణపేట పరిస్థితి వేరు అని స్పష్టం చేశారు. నారాయణ పేట వారికి కావాలంటే ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామన్నారు. ఇక్కడ భూసేకరణ కోసం మంత్రి



వాకిటి శ్రీహరి, ఎమ్మెల్యే పర్ణికారెడ్డి, కలెక్టర్‌లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ప్రతిపక్షాలు.. ఈ ప్రాజెక్టులను అడ్డుకోవాలని ప్రయత్నిస్తున్నాయని రేవంత్ రెడ్డి మండిపడ్డారు. మీడియా కూడా లేనిపోని వార్తలకు అపోహలకు తావు ఇవ్వవద్దని విజ్ఞప్తి చేశారు. ఇక్కడ బ్రహ్మోస్ మిస్సైల్ ఉత్పత్తి చేపట్టేందుకు యత్నిస్తున్నామని తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్‌లకు స్థలాలను చూపించండని కోరారు. గతంలో మన పేదరికాన్ని చూపేందుకు పాలకులు టోనీ బ్లెయిర్‌ను తీసుకువచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇపుడు మన అభివృద్ధిని.. ప్రాజెక్టులను విద్యా సంస్థలను చూపించేందుకు వివిధ దేశాల నాయకులను పిలవాలని ఆశాభావం వ్యక్తం చేశారు. కుర్చీలో కూర్చున్న ప్రతి నాయకుడు.. ఆయనను నమ్ముకున్న ప్రజలకు మొదటి ముద్దను పెట్టాలని రేవంత్ పేర్కొన్నారు. తనకు ఏ అవకాశం వచ్చినా.. మొదటి ముద్ద పాలమూరుకు పెడతా అని ధీమా వ్యక్తం చేశారు. ఒకప్పుడు రాష్ట్రంలో ఏ పార్టీ ఉ ండకూడదని చూసిన వారు.. ఇపుడు వాళ్లకు వాళ్లే కడుపులో కత్తులు పెట్టుకుని.. కౌగిలించుకుంటున్నారని కీలక వ్యాఖ్యలు చేశారు. తాను హరీష్ రావు, సంతోష్ రావు వెనకాల ఉన్నానని ఒకరు, కవిత వెంట ఉన్నానని మరొకరు అంటున్నారని.. ఎవరి వెనకాల తాను ఎందుకు ఉంటా.. అని ప్రశ్నించారు. తాను ప్రజల అభివృద్ధి కోసం ముందు ఉంటానని వివరించారు. ఈ సమావేశంలో సీఎం వెంట మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు తదితరులు పాల్గొన్నారు.

# 6న హైదరాబాద్ గణేశ్ నిమజ్జనం

## హాజరవుతున్న హోంమంత్రి అమిత్ షా

## నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు పూర్తి: డిసిపి



**హైదరాబాద్, సెప్టెంబర్ 3:** హైదరాబాద్‌లో నిర్వహించే గణేశ్ నిమజ్జనంలో పాల్గొనేందుకు ఈ నెల 6న కేంద్ర హోంశాఖమంత్రి అమిత్ షా రానున్నారు. మోజంజాహి మార్కెట్ వద్ద గణేశ్ విగ్రహాలకు స్వాగతం పలికి ప్రసంగిస్తారు. ఆరోజు మధ్యాహ్నం 1:10కి ప్రత్యేక విమానంలో బేగంపేట విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడి నుంచి నేరుగా ఐటీసీ కాకతీయకు చేరుకుంటారు. భోజన విరామం అనంతరం మధ్యాహ్నం 2 నుంచి 3 గంటల వరకు బీజేపీ ముఖ్య నేతలతో భేటీ కానున్నారు. రాష్ట్రంలో నెలకొన్న తాజా రాజకీయ పరిస్థితులు, పార్టీ బలోపేతం, స్థానిక సంస్థల ఎన్నికల సమాయత్తంపై ఆరా తీయనున్నట్లు- పార్టీ వర్గాలు తెలిపాయి. మధ్యాహ్నం 3 నుంచి 3:30 వరకు భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి 46 ఏళ్ల ప్రయాణంపై ఐటీసీ కాకతీయలో ఏర్పాటు చేసే ఫోటో ఎగ్జిబిషన్‌ను కేంద్ర హోంమంత్రి ప్రారంభించి.. కమిటీ సభ్యులతో గ్రూప్ ఫోటో దిగనున్నారు. 3:30 నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఎస్ఎస్‌బీ 28వ బెటాలియన్ హెడ్‌క్వార్టర్స్‌కి వర్చువల్‌గా శంకుస్థాపన చేస్తారు. ఐటీసీ కాకతీయ నుంచి సాయంత్రం 4 గంటలకు మెజాంజాహీ మార్కెట్ వినాయక చౌక్‌కు చేరుకుని గణనాథులకు స్వాగతం పలకడంతో పాటు- గణేష్ శోభాయాత్రను ఉద్దేశించి ప్రసంగిస్తారని భాజపా వర్గాలు తెలిపాయి.

# 6న గణేశ్ నిమజ్జన సెలవు ప్రకటన

**హైదరాబాద్, సెప్టెంబర్ 3:** గణేశ్ నిమజ్జనం సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ఈ నెల 6న శనివారం సెలవు ప్రకటించింది. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లో సెలవు ఇస్తున్నట్లు తెలిపింది. అక్టోబర్ 11న రెండో శనివారం పనిదినంగా పరిగణిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. 6న హైదరాబాద్‌లో జరగనున్న నిమజ్జనానికి జీహెచ్‌ఎంసీ కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తోంది. ఆరోజున సుమారు 50 వేల విగ్రహాలు నిమజ్జనానికి వస్తాయని అధికారులు అంచనా వేస్తున్నారు. గణేష్ నిమజ్జనానికి పోలీస్ శాఖ తరుపున అన్ని ఏర్పాట్లు- చేశామని సెంట్రల్ జోన్ డీసీపీ శిల్పవల్లి తెలిపారు. నగరవ్యాప్తంగా దాదాపు 3 వేల మంది పోలీసులను మోహరించామని, అన్ని శాఖల సమన్వయంతో నిమజ్జనం జరగబోతుందని చెప్పారు. ప్రతి సంవత్సరం లాగే ఖైరతాబాద్ బడా గణపతిని 6వ తేదీ ఉదయాన్నే టస్కర్ ఎక్కిస్తారని, శోభాయాత్రకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పూర్తి ఏర్పాట్లు చేశామన్నారు. సమస్యాత్మక ప్రాంతాలను ఐడెంటిఫై చేసి ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తున్నామన్నారు. ఈ సారి ఖైరతాబాద్ బడా గణపతి శోభాయాత్ర కు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా వస్తున్నారని.. ఆయన రాక సందర్భంగా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామన్నారు డీసీపీ శిల్పవల్లి. ముఖ్యంగా చార్మినార్, ఎంజే మార్కెట్ ఏరియాలో ఎప్పటికప్పుడు పోలీస్ అధికారులు పర్యవేక్షణ ఉంటుందని తెలిపారు. గణేషుడి మండపాల దగ్గర ఆకతాయిలను గుర్తించడానికి ఇప్పటికే షీ టీ-మ్స్, ఎస్వోటీ-పోలీసులు మఫ్టీలో విధులు నిర్వహిస్తున్నారని చెప్పారు. వినాయక నిమజ్జనం సందర్భంగా సెప్టెంబర్ 6, 7 తేదీల్లో నగరంలోని పలు ప్రాంతాల్లో ఆంక్షలు ఉంటాయని తెలిపారు. మిలాద్ ఉన్ నబి ర్యాలీని ముస్లింలు ఈ నెల 14కు వాయిదా వేసుకున్నారన్నారు. ఇతర జిల్లాల పోలీసులు, ప్రత్యేక బలగాలను బందోబస్తుకు వాడుతున్నామని చెప్పారు. పెద్ద విగ్రహాలు నిమజ్జనం అయ్యేవరకు కానిస్టేబుల్ స్థాయి అధికారి ఉంటాడని తెలిపారు. ట్యాంక్ బండ్ వద్ద గణేష్ నిమజ్జనం చేసేటప్పుడు విగ్రహాలను విసిరేయకుండా క్రేన్ల సహాయంతోనే నిమజ్జనం చేయాలని సూచించారు.

# ప్రియుడి మోజులో కట్టుకున్న భర్త హత్య

## తరవాత కూతురును కడతేర్చిన రాకాసి

## పోలీసుల విచారణతో గట్టురట్టు

**భూపాలపల్లి, సెప్టెంబర్ 3:** ప్రియుడి మోజులో పడి భర్త, కూతురిని కసాయి తల్లి హత్య చేసి అడ్డంగా దొరికిపోయింది. ఈ సంఘటన జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలంలో జరిగింది. తొలుత భర్తను చంపి తప్పించుకుంది. అయితే కూతురుకు తెలుస్తుందనే ఉద్దేశ్యంతో ఆమెను కూడా మట్టుబెట్టాలని చేసిన ప్లాన్ బెడిసి కొట్టింది. ఈ క్రమంలో కూతురును చంపి అడవిలో కూతురు మృతదేహం పడేసి చుట్టూ క్షుద్రపూజలు చేసినట్లు- నమ్మించింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వడితల గ్రామంలో కవిత అనే మహిళ తన భర్త, కూతురు వర్షిణితో కలిసి ఉంటుంది. భర్త పక్షవాతంతో బాధపడుతుండగా అదే గ్రామానికి చెందిన ఓ యువకుడితో వివాహేతర సంబంధం పెట్టు-కుంది. ఈ వివాహేతర సంబంధం గురించి తెలుస్తుందని భర్తను జూన్ 25న చంపి వ్యాధితో చనిపోయాడని నమ్మించి అంత్యక్రియలు చేసింది. వివాహేతర సంబంధం విషయం కూతురికి కూడా ఎలాగైనా తెలుస్తుందని ప్రియుడితో కలిసి వర్షిణి(22)ని కసాయి తల్లి కూడా కడతేర్చింది. కూతురు మృతదేహాన్ని భూపాలపల్లి - కాటారం జాతీయ రహదారికి పక్కన అడవిలో పడేసింది. అనంతరం మృతదేహం చుట్టూ నిమ్మకాయలు, పసుపు, కుంకుమ చల్లి ఆధార్ కార్డు పెట్టి నరబలిలా నమ్మించింది. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు మృతదేహం వద్దకు చేరుకొని కవితను అదుపులోకి తీసుకొని తనదైన శైలిలో ప్రశ్నించడంతో నిజాలు ఒప్పకుంది. 2 నెలల క్రితం ప్రియుడితో కలిసి భర్తను, ఇప్పుడు కూతురిని హత్య చేసినట్లు ఒప్పుకుంది. మరో హత్య కోసం కూడా ప్లాన్ చేసినట్టు-సమాచారం. దీంతో ప్రియుడు, కవితను పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు.

# నాంపల్లి కోర్టుకు నాగార్జున



**హైదరాబాద్,సెప్టెంబర్ 3:** హైదరాబాద్‌లోని నాంపల్లి కోర్టుకు సినీ నటు-డు అక్కినేని నాగార్జున, అక్కినేని నాగ చైతన్య హాజరయ్యారు. మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలపై న్యాయమూర్తి ఎదుట నాగార్జున, చైతన్య స్టేట్‌మెంట్ రికార్డు చేశారు. అనంతరం నాగార్జున మీడియాతో మాట్లాడుతూ తాను వేసిన పరువునష్టం దావా కేసులో కోర్టుకు హాజరైనట్లు- తెలిపారు. న్యాయస్థానంలో కేసు విచారణ జరుగుతోందన్నారు.

# విదేశాల నుంచి ఆగిన యూరియా దిగుమతులు

మొదటి పేజీ తరువాయి



పీడిస్తోందని పేర్కొన్నారు. రాష్ట్రానికి 9.8 లక్షల టన్నుల్లో 5.3 లక్షల టన్నులే సరఫరా చేశారు. ప్రతి నెలలో పంపిణీ చేయాల్సిన యూరియాలో కోత పెట్టారు. సెప్టెంబర్‌లో రావాల్సిన 1.6 లక్షల టన్నులు సరఫరా చేయలేదు. ఇతర దేశాల నుంచి వస్తోన్న యూరియానే సరఫరా చేస్తున్నారు. రామగుండం పరిశ్రమ నుంచి కూడా ఒక్క బస్తా ఇవ్వలేదు. కొరత కారణంగా రాష్ట్ర రైతులు ఆందోళనలో ఉన్నారు. అన్ని పంటలకు సెప్టెంబర్‌లో యూరియా చివరి కోటా వేయాల్సి ఉంటుందన్నారు. ఇటీవల భారీ వర్షాల వల్ల ఆరేడు జిల్లాల్లో అన్ని శాఖల్లో తీవ్ర నష్టం సంభవించింది. రాష్ట్రంలో పంటలు, రోడ్లు, మౌలిక సౌకర్యాలు దెబ్బతిన్నాయి. చేనేత రంగంపై పన్నులు ఉండకూడదని కేంద్రంపై ఒత్తిడి తెస్తున్నాం. వ్యవసాయ పరికరాలపై జీఎస్టీ రద్దు చేయాలని కేంద్రాన్ని కోరుతున్నాం. ఆయిల్‌పామ్ దిగుమతిపై సుంకాలు 40 శాతానికి పెంచాలని తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. భారత రాష్ట్ర సమితి నుంచి కవిత సస్పెన్షన్ వ్యవహారంతో తమకు సంబంధం లేని వ్యవహారం అని తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. కాళేశ్వరం వ్యవహారాన్ని సీబీఐ విచారణకు ఇచ్చినట్లు- తెలిపారు. ఏది ఉన్నా.. వాళ్లే చూసుకుంటారన్నారు. ఇదిలావుంటే ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కలిశారు. ఆయిల్ పామ్ గెలలకు టన్నుకు రూ. 25000 కనీస మద్ధతు ధర కల్పించేలా ఆయిల్ పామ్ దిగుమతి సుంకాన్ని 44 శాతానికి పెంచాలని మంత్రి విజ్ఞప్తి.చేశారు. తెలంగాణలోని నారాయణపేట, ములుగు, కొమురంభీం ఆసిఫాబాద్, సంగారెడ్డి, భద్రాద్రి కొత్తగూడం జిల్లాలను ప్రధాన్ మంత్రీ ధన్-ధాన్య కృషి యోజన పథకంలో చేర్చాలని విజ్ఞప్తి చేశారు. వ్యవసాయ యంత్రాలపై, మైక్రో ఇరిగేషన్ పరికరాలపై ఉన్న 12 శాతం జీఎస్టీని మినహాంచాలని విజ్ఞప్తి చేశారు. పాస్ఫరస్, పొటాషియం, సల్ఫర్ వంటి పోషకాలపై సబ్సిడీ పెంచి యూరియాతో సమానంగా ధరలో సమతుల్యత తీసుకురావాలని మంత్రి తుమ్మల కోరారు.

# మీ గొడవల్లోకి లాగకండి

## హరీష్‌రావు, సంతోష్‌రావు వెనక నేనెందుకు ఉంటాను..?

## కవిత వ్యాఖ్యలపై సీఎం రేవంత్ రెడ్డి స్పందన



**హైదరాబాద్, సెప్టెంబర్3:** 'ఎవరో వెనక నేనెందుకు ఉంటాను.. నేను ఎవరి వెనుక ఉండను.. ఉంటే ముందే ఉంటాను.. ప్రజలు తిరస్కరించిన వాళ్ల వెనుక నేనెందుకు ఉంటాను.. నాకు అంత సమయంలేదు.. మీ గొడవల్లోకి మమ్మల్ని లాగొద్దు.. అంటూ కవిత వ్యాఖ్యలపై సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. గతంలో వేరేవాళ్లను ఎదగనీయనివాళ్లు.. ఇప్పుడు పంచాయితీలు పెట్టుకుంటున్నారు'.. అంటూ సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. కడుపులో కత్తులు పెట్టుకుని కౌగిలించుకుంటారు.. ఒకరిపై ఒకరు యాసిడ్ దాడులు చేసుకుంటున్నారు.. బీఆర్ఎస్ కాలగర్భంలో కలిసిపోతున్న పార్టీ.. అంటూ రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. గొప్ప పేరు ఉన్న జనతా పార్టీ కనుమరుగు అయ్యింది.. ఎంతోమందికి అవకాశాలు ఇచ్చిన అద్భుతమైన పార్టీ టీడీపీ.. కొందరి కుట్రల వల్ల తెలంగాణలో సమస్యను ఎదుర్కొంటోంది.. దుర్మార్గాలు చేసిన బీఆర్ఎస్ ఎలా మనుగడ సాధిస్తుంది.. అంటూ సీఎం రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. నాడు అక్రమ కేసులు పెట్టి ఎందరినీ ఎంతమందిని జైలుకు పంపించారు. ఇయాల వాళ్ళే తన్నుకుంటున్నారు. ఒకరు ఒకరు కడుపులో కత్తులు పెట్టుకొని కౌగిలించుకుంటున్నారు.. ఎవరు అక్కర లేదు వాళ్ళని వాళ్ళే పొడుచుకుంటున్నారు.. చేసిన పాపాలు ఎక్కడికి పోవు ఖచ్చితంగా ఆ పాపాలు వెంటాడుతూనే ఉంటాయి. వాళ్ళు అనుభవించి తీరాల్సిందే.. అంటూ రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఆయన వెనకాల ఈయన ఉన్నాడని.. ఈయన వెనకాల ఆయన ఉన్నాడని చెబుతున్నారని.. అదంతా అర్థరహితమంటూ.. హరీష్ రావు, సంతోష్ రావు వెనకాల రేవంత్ రెడ్డి ఉ న్నారన్న కవిత వ్యాఖ్యలపై సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తంచేశారు.

# ఇందిరమ్మ ఇల్లు లేని ఊరు ఉండదు

## కాంగ్రెస్ అంటేనే పేదలపక్షం

## ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభంలో సిఎం రేవంత్ రెడ్డి

**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 3:** హనుమాన్ గుడి లేని ఊరు ఉండొచ్చు గానీ.. ఇందిరమ్మ ఇల్లు లేని ఊరు ఉ ండదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. పేదలందరికీ ఇళ్లు వచ్చేలా చేయాలన్నా.. ధరణి భూతం నుంచి రైతులకు విముక్తి కల్పించాలన్నా సమర్థుడైన మంత్రి కావాలని భావించా. అందుకే, పార్టీ అధిష్ఠానాన్ని ఒప్పించి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి గృహనిర్మాణ, రెవెన్యూ శాఖలు అప్పగించా. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ కార్యక్రమాన్ని మంత్రి పొంగులేటి విజయవంతం చేశారని అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం బెండాలపాడులో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఏర్పాటు చేసిన గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం దామరచర్లలో నిర్వహించిన బహిరంగసభలో సీఎం ప్రసంగించారు.ఇల్లులేని ప్రతి పేదవాడికి ఇల్లు ఇస్తామని గతంలో వైఎస్ఆర్ ప్రకటించారు. రాష్ట్రంలో 2004 నుంచి 2014 మధ్య 22 లక్షల ఇంది రమ్మ ఇళ్లను కాంగ్రెస్ ప్రభుత్వం కట్టించి ఇచ్చింది. ఇం దిరమ్మ ఇళ్లలోకి పేదలు ప్రవేశించినప్పుడు వచ్చే ఆనందం వెలకట్టలేనిది. పేదల కష్టాలు మాకు తెలుసు కాబట్టే .. పేదరికాన్ని రూపుమాపాలని నిర్ణయించుకున్నాం. రాష్ట్ర ప్రజలకు పదేళ్లపాటు.. కొత్త రేషన్ కార్డులు అంటే ఏం టో తెలియదు. మా ప్రభుత్వం రాగానే లక్షలాది రేషన్ కార్డులు, ఇళ్లు ఇచ్చాం. మేము ఏ బియ్యం తింటున్నామో.. పేదలకూ అవే సన్నబియ్యం ఇస్తున్నాంఅని రేవంత్‌రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ విషనాగు. ఈ పాములో కాలకూట విషం ఉంది. అయితే, ప్రజలు దాని కోరలు ఎప్పుడో పీకేశారని సీఎం రేవంత్‌రెడ్డి తీవ్రంగా విమర్శించారు. మునుపెన్నడూ లేని విధంగా రేషన్ షాపుల్లో సన్నబియ్యం సరఫరా చేస్తున్నామని అన్నారు. అనంతరం ఇందిరమ్మ



ఇళ్లను ప్రారంభించి లబ్ధిదారులతో కలిసి గృహ ప్రవేశం చేశారు. తెలంగాణ తొలి దశ ఉద్యమం ఖమ్మం జిల్లా పాల్వంచలోనే మొదలైందని, ఖమ్మం జిల్లా ప్రజల తెలంగాణకు దిశ దిశను చూపించారన్నారు. పేదలు ఇందిరమ్మ ఇళ్లలోకి గృహ ప్రవేశం చేసినప్పుడు కలిగిన ఆనందం నేను జూబ్లీహిల్స్‌లో గృహప్రవేశం చేసిన రోజు కూడా రాలేదన్నారు. 4500 ఇండ్లు కేవలం అశ్వరావు పేటకు ఇచ్చా. కొందరికి పేదరికం అంటే ఎక్స్ కర్షన్.. మేము పేద వర్గంలో పుట్టి పెరిగి, వారితో అన్ని సమానంగా పంచుకున్నాం. పేదలుగా బతకడం మా జీవన విధానం. పేదరికం తెలిసి, కుటుంబ సభ్యులుగా భావించే పార్టీ కాంగ్రెస్ పార్టీ. ఇందిరమ్మను పేద ప్రజల గుండెల్లో అమ్మలా గుడి కట్టుకున్నారు. పేదలు కళ్లు కాయలు కాసేలా వేచి చూసిన గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఎలాంటి సంక్షేమం అందలేదు. ఉమ్మడి ఖమ్మం జిల్లా సమయస్ఫూర్తి కలిగిన జిల్లా. అందుకే ఈ జిల్లా నుంచి ముగ్గురు మంత్రులను చేశాం. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండాలి. పదేళ్లు కాంగ్రెస్ అధికారంలోకి ఉండి ఉంటే పేద వర్గాల కష్టాలు తీరిపోయేవని అన్నారు. కర్యక్రమంలో మంత్రి పొంగులేటి, ఎంపిలు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
గురువారం 4 సెప్టెంబర్ 2025 | కరీంనగర్ | 3

# రేపు కేటీఆర్‌కూ ఇలాంటి గతే

- బీఆర్ఎస్‌ను హస్తగతం చేసుకునే కుట్ర
- నన్ను బయటకు పంపేందుకు ఎప్పటినుంచో ప్లాన్‌లు
- గుంటనక్కలు హరీష్, సంతోష్ పట్ల జాగ్రత్త
- రేవంత్‌తో కుమ్మక్కయిన హరీష్ రావు
- ప్రెస్‌మీట్‌లో కవిత సంచలన వ్యాఖ్యలు



**హైదరాబాద్, సెప్టెంబర్ 3:** బీఆర్ఎస్‌ను హస్తగతం చేసుకునేందుకు గుంటనక్కల్లా చుట్టూ చేరిన హరీష్ రావు, సంతోష్ రావులతో జాగ్రత్త అంటూ కేసీఆర్ తనయ కవిత హెచ్చరించారు. అధికారంలో ఉండగా అడ్డగోలుగా సంపాదించుకున్న వీరు ఇప్పుడు మీకు కూడా ఎసరు పెట్టే పనిలో ఉన్నారు..తస్మాత్ జాగ్రత్త అని అన్నారు. అన్నా రామన్నా నీవు కూడా వరితో జాగ్రత్త అంటూ హెచ్చరికలు చేశారు. నన్ను పార్టీ నుంచి బయటకు పంపడానికి కారణమైన వీరు మన కుటుంబం విచ్ఛిన్నం కావాలని పన్నాగం పన్నారని అన్నారు. బీఆర్ ఎస్‌లోని కొందరు తనపై పనిగట్టుకుని దుష్ప్రచారం చేశారని ఎమ్మెల్సీ కవిత ఆరోపించారు. మాజీ మంత్రి హరీశ్‌రావు, మాజీ ఎంపీ సంతోష్‌ను ఉద్దేశించి ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. భారత రాష్ట్ర సమితి నుంచి సస్పెండ్ చేసిన నేపథ్యంలో కవిత మీడియా సమావేశం నిర్వహించారు. హైదరాబాద్‌లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో మాట్లాడుతూ.. భారత రాష్ట్ర సమితి ప్రాథమిక సభ్యత్వానికి, ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేస్తున్నట్లు ఈ సందర్భంగా కవిత ప్రకటించారు. పార్టీలో ఉంటూ కేవలం డబ్బు సంపాదించుకోవాలనే ఆలోచన ఉన్నవాళ్లు, వ్యక్తిగత లబ్ధి పొందాలనుకునే వాళ్లు మేం ముగ్గురం కలిసి ఉండకూడదని ఇలా కుట్రలు చేశారని కవిత ఆరోపించారు. ఈ సందర్భంగా ఆమె సంచలన వ్యాఖ్యలు చేశారు. మా కుటుంబం బాగుండొద్దు.. మేం విచ్ఛిన్నమైతేనే వాళ్లకు అధికారం వస్తుంది. నేను, నాన్న, అన్న కలిసి ఉండటం చాలా మందికి ఇష్టం లేదు. దీనిలో భాగంగా మొదటిగా నన్ను బయటకు పంపించారు. అదిక్కడితో ఆగదు. నాన్నా.. మీ చుట్టూ ఏం జరుగుతుందో ఓసారి చూసుకోండి. రేపటి నాడు ఇదే ప్రమాదం రామన్న (కేటీఆర్)కు, మీకూ పొంచి ఉంది. భారత రాష్ట్ర సమితిని హస్తగతం చేసుకునే కుట్రలోనే నన్ను బయటకు పంపించారని కవిత వ్యాఖ్యానించారు. తెలంగాణ ఉద్యమంలో మొదటినుంచీ హరీశ్‌రావు లేరు. పార్టీ పెట్టిన 10 నెలల తర్వాత వచ్చారు. సీఎం రేవంత్‌రెడ్డికి హరీశ్‌రావు ఎప్పుడో లొంగిపోయారు. ఆయన్ను గమనించుకో రామన్న అంటూ హెచ్చరించారు. సీఎం రేవంత్‌రెడ్డి, హరీశ్‌రావు ఒకే విమానంలో ప్రయాణించారా? లేదా? చెప్పాలి. సంతోష్, హరీశ్‌రావు గ్యాంగ్ భారత రాష్ట్ర సమితికి పట్టిన జలగలని కవిత తీవ్రస్థాయిలో విమర్శించారు. కాళేశ్వరంలో అవినీతికి హరీష్ రావే కారణమన్నారు. తుమ్మిడిహట్టి నుంచి మార్చిందే హరీష్ రావని అన్నారు. హరీష్ రావు మీద ఆరోపణలు వచ్చిన పాల సరఫరా, ఫామ్ హౌజ్ గురించి మరుసటి రోజే మాయం అయ్యాయని అన్నారు. ఆనో ట్రబుల్ షూటర్ కాదు...ట్రబుల్ క్రియేటర్ అని ఘాటు విమర్శలు చేశారు. మెగా కాంట్రాక్టర్‌తో పోచంపల్లి మోకిల్లాలో 750 కోట్ల విల్లా ప్రాజెక్టులు చేపట్టారని అన్నారు. ఇవన్ఈన గుర్తించి కుటుంబాన్ని విచ్ఛిన్నం చేస్తున్న ఈ ఇద్దరిపట్ల జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. పార్టీకి కూడా ఇదో హెచ్చరిక అన్నారు.

## హరీష్ రావు బబుల్ షూటర్

హరీష్‌రావు ట్రబుల్ షూటర్ కాదని, బబుల్ షూటర్ అని కవిత వ్యంగ్యాస్త్రాలు సంధించారు. తన ప్రాణం పోయినా కేసీఆర్‌కు అన్యాయం జరగనివ్వనని స్పష్టం చేశారు. కవిత వేరే పార్టీలో చేరుతుందంటూ జరుగుతుం దన్న ప్రచారంపై కూడా ఆమె క్లారిటీ ఇచ్చారు. తాను ఏ పార్టీలో చేరనని, తనకు ఏ పార్టీతో పనిలేదని స్పష్టం చేశారు. జాగృతి కార్యకర్తలు, అభిమానులతో మాట్లాడాకే భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తానని అన్నారు. తన 20 ఏళ్ల జీవితాన్ని బీఆర్ఎస్, తెలంగాణ కోసం పనిచేయడానికి వెచ్చించానని, సస్పెన్షన్‌పై మరోసారి ఆలోచించాలని కవిత కోరారు. సోషల్ మీడియాలో తనపై తప్పుడు ప్రచారం చేస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. కేటీఆర్‌ను ఓడించేందుకు ప్రత్యర్థులకు హరీష్‌రావు డబ్బు పంపారన్నారు. పోచంపల్లికి మోకిలాలో వందల కోట్ల ప్రాజెక్ట్ వచ్చిందని, హరీష్‌రావు, సంతోష్ బీఆర్ఎస్‌ను జలగల్లాగా పట్టిపీడిస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్, బీజేపీతో ఇద్దరూ అంటకాగుతున్నారన్నారు. సంతోష్‌రావు బాధితులు చాలా మంది తనకు ఫోన్ చేస్తున్నారని చెప్పారు. తనపై పుకార్లు చేసిన వారు.. చేయించిన వారు అంతకుఅంత అనుభవిస్తారంటూ శాపనార్థాలు పెట్టారు. తాను కర్మ సిద్ధాంతాన్ని నమ్ముతానని స్పష్టం చేశారు. ఏదీ ఏమైనా తన ప్రాణం పోయినా కేసీఆర్‌కు మాత్రం అన్యాయం జరగనివ్వనని ఆమె కుండ బద్దలు కొట్టారు. తనపై ఇన్ని కుట్రలు, ఇన్ని అవమానాలు అవసరమా? అంటూ బీఆర్ఎస్ అగ్రనేతలను కల్వకుంట్ల కవిత ఈ సందర్భంగా అడిగారు. ఎన్నో జన్మల పుణ్యం ఉంటేనే కేసీఆర్‌కు తాను కుమార్తెగా జన్మించానని చెప్పారు. అలాంటి కేసీఆర్‌ను, ఆయన పార్టీని తాను ఎందుకు ఇబ్బంది పెట్టాలనుకుంటానని ఆమె పేర్కొన్నారు. అయితే కేసీఆర్‌పై ఒత్తిడి పెంచి తద్వారా తనను సస్పెండ్ చేయించారంటూ కల్వకుంట్ల కవిత ఆవేదన వ్యక్తం చేశారు. ప్రెస్ మీట్‌లో హరీశ్ రావు, సంతోష్ రావుపై కల్వకుంట్ల కవిత సంచలన ఆరోపణలు చేశారు. వీరిద్దరూ బీఆర్ఎస్ పార్టీని అస్తగతం చేసుకోవాలని కుట్రలు చేస్తున్నారని కవిత అన్నారు. మొత్తం వాళ్లే చేశారు నాన్నా.. అంటూ కవిత వారిరువురి మీదా తీవ్ర ఆరోపణలు గుప్పించారు. హరీశ్‌రావు టార్గెట్‌గా ఎమ్మెల్సీ కవిత తీవ్ర విమర్శలు గుప్పించారు.

## పార్టీకి, ఎమ్మెల్సీ పదవికి కవిత రాజీనామా

**హైదరాబాద్, సెప్టెంబర్ 3:** తను పార్టీ నుంచి సస్పెండ్ చేసిన కారణంగా బీఆర్ఎస్ ప్రాథమిక సభ్యత్వానికి, ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేస్తున్నట్లు కవిత ప్రక టించారు. కేసీఆర్ తనపై సస్పెన్షన్ వేటు వేయడంతో తన నిజాయితీని నిరూపించుకునేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు. బుధవారం హైదరాబాద్‌లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో కవిత మాట్లాడారు. తన ఆత్మాభిమానం కాపాడుకునేందుకు తాను ఈ పదవికి, పార్టీకి రాజీనామా చేసినట్లు తెలిపారు. తాను చేసిన వ్యాఖ్యల వల్ల ఏదో జరిగిపోయినట్లు- దుష్టచతుష్టయం ఏదో ప్రచారం చేస్తుందంటూ కవిత మండిపడ్డారు. తన విషయంలో రెండు గ్యాంగులు జరగనిది జరిగి నట్లుగా ప్రచారం చేశారని మండిపడ్డారు. కేసీఆర్ వద్దకు వెళ్లితే.. తనను గన్‌మెన్లు అడ్డుకున్నట్లు రాయిం చారన్నారు. ఆరడుగుల బుల్లెట్ ఈ రోజు తనను గాయపరిచిందన్నారు. సంతోష్ రావు.. చేసిన పనులతో కేటీఆర్‌కు చెడ్డ పేరు వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. హరీష్, సంతోష్ మూతాలు.. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలతో కుమ్మక్కయ్యాయన్నారు. హరీష్ రావును పక్కన పెట్టుకుని.. నిజాలు మాట్లాడిన తనను బయటకు పంపాంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.



# అవినీతిలో కవితకు భాగస్వామ్యం లేదంటే ఎలా

### ఆమె మాటలు నమ్మదగ్గవిగా లేవు: కాంగ్రెస్

**హైదరాబాద్, సెప్టెంబర్ 3:** పదేళ్ల పాటు బీఆర్ఎస్ పాలనలో కీలక స్థానంలో ఉన్న కవితకు అవినీతి వ్యవహారాల్లో భాగస్వామ్యం లేకుండా అవి జరిగాయని అనటం అసాధ్యమని మంత్రి శ్రీధర్ బాబు విమర్శించారు. ప్రజల సొమ్ము దోచుకున్న తర్వాత, వాటాలో తేడా రావడంతోనే కవిత బహిరంగ వేదికపైకి వచ్చారని వ్యాఖ్యానించారు. కవిత రాజీనామాపై ఆయన తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కవిత కొన్ని కఠోర సత్యాలు, కొన్ని అబద్ధాలు మాత్రమే మాట్లాడారని ఆయన అన్నారు. కవిత నిజంగా అవినీతి విషయాల్లో ఆధారాలు ఇస్తే వాటిని పరిశీలించి, తగిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ముఖ్యంగా లిక్కర్ మార్ట్ కేసు, ఎమ్మెల్సీ నవీన్ రావు తండ్రిపై ఎత్తేసిన కేసు వంటి అంశాలపై సరైన వివరాలు ఇస్తే కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే స్పందిస్తుందని హామీ ఇచ్చారు. కేసీఆర్‌పై స్ప్రై చేయాల్సిన అవసరం లేదన్నారు. స్ప్రై చేయడం మాకు అలవాటు కాదు.. ఫోన్ ట్యాప్‌లు మీరు చేశారు. మీరు మీలో మీరే గొడవ పడి బయటపడుతున్నారని అంటూ బీఆర్ఎస్ నాయకత్వంపై విరుచుకుపడ్డారు. ఆయన కవిత ఇటీవలే అమెరికా నుండి తిరిగివచ్చిన తర్వాత హరీష్ రావు, సంతోష్‌పై ఆరోపణలు చేయడం, అంతకు ముందు కేటీ-ఆర్‌పై విమర్శలు చేయడం బీఆర్ఎస్ లోపల విభేదాలను బహిర్గతం చేస్తోందని అన్నారు. ఇదిలావుంటే కవిత రాజీనామా చేయడాన్ని మహేష్ గౌడ్ స్వాగతించారు. నైతికతకు కట్టుబడి ఎమ్మెల్సీ పదవికి కూడా రాజీనామా చేయడం శుభపరిణామమని అన్నారు. కవిత కేసీఆర్ వదిలిన బాణం మాత్రమే. ప్రజల దృష్టిని డైవర్ట్ చేయడానికి ఇవన్నీ చేస్తున్నారు. అయితే నైతికతతో తీసుకున్న ఈ నిర్ణయం సానుకూలమే అని వ్యాఖ్యానించారు. అంతేకాక, రాబోయే ఎన్నికల నాటికి బీఆర్ఎస్ అనే పార్టీ రాజకీయ ముఖచిత్రంలో ఉండదని మహేష్ గౌడ్ స్పష్టం చేశారు.

# కాంగ్రెస్ పార్టీది దండుపాళ్యం బ్యాచ్

### ప్రజలకు దమ్మిడీ మేలు చేసేది కాదు ● కాంగ్రెస్‌పై మరోమారు కేటీఆర్ విమర్శలు



**హైదరాబాద్, సెప్టెంబర్ 3:** కాంగ్రెస్ పార్టీది దండుపాళ్యం బ్యాచ్ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇది ఎత్తుకుపోయే బ్యాచ్ తప్ప ఇచ్చే బ్యాచ్ కాదని కేటీఆర్ విమర్శించారు. ఖమ్మం జిల్లాకు చెందిన కాంగ్రెస్ నేత ఊకంటి ప్రభాకర్ రావుతో పాటు 300 మంది కార్యకర్తలు కేటీఆర్ సమక్షంలో చేరారు. దమ్మున్న నాయకుడు ఉంటే దమ్మిడి లేకున్నా సంక్షేమ పథకాలు ఆగవు. చిత్తశుద్ధి గల్ల ప్రభుత్వం ఉంటే పనులు చేస్తది తప్ప సాకులు వెతకదు. ఈ సన్నాసులకు ప్రభుత్వం నడపడం చేతకాదు. ఎంతసేపు ఢిల్లీకి మూటలు పంపడం.. పదవులు కాపాడుకోవాలనే సోయి తప్ప ఇంకోటి లేదు. చివరకు కేసీఆర్‌ను తిట్టాలి అదే వారి పని అని కేటీఆర్ ధ్వజమెత్తారు. బీజేపీ ఎంపీ రఘునందన్ రావు పార్లమెంట్‌లో తెలంగాణలో అప్పులు ఎంత అని ప్రశ్న వేసిండు. పదేండ్లలో కేసీఆర్ ప్రభుత్వం చేసిన అప్పు, వదిలిపెట్టిపోయిన అప్పు మూడున్నర లక్షల కోట్లు- అని కేంద్రం చెప్పింది. అందులో కేసీఆర్ రాకంటే ముందు 72 వేల కోట్ల అప్పు ఉంది. ఆయన వచ్చిన తర్వాత 2 లక్షల 80 వేల కోట్ల అప్పు చేసిండు. ఇది మాత్రమే అప్పు అంటూ కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో స్పష్టంగా చెప్పింది. అయినా కాంగ్రెస్ నేతలకు సిగ్గులేదు. ఒకడు ఆరు లక్షలు అంటడు.. ఇంకొకడు ఏడు లక్షలు అంటడు. ఇంకోడు ఎనిమిది లక్షలు.. నోటికి ఎంత వస్తే అంత మాట్లాడుతున్నాడు.. ఆధారం, ప్రామాణికం, పత్రం అడిగితే లేదంటరు. ఉపన్యాసాలు అదరగొట్టాలి.. మీడియా మేనేజ్‌మెంట్ చేసుకోవాలి.. ఇదే కాంగ్రెస్ నేతల పని. వారి మీదికి దృష్టికి రాకుండా.. డైవర్షన్ గేమ్ ఆడుతున్నారు. కాళేశ్వరం, ఫార్ములా రేస్, విద్యుత్ అంశాల మీద సొల్లు పురాణం తప్ప ప్రజలకు పనికొచ్చే పని చేయలేదు అని కేటీ-ఆర్ నిప్పులు చెరిగారు. పంచాయతీ ఎన్నికలు అయినా, ఢిల్లీ ఎన్నికలు అయినా ఎగరాల్సింది గులాబీ జెండానే. కేసీఆర్ నాయకత్వంలో ముందుకు పోవాలి. చిన్నచిన్న సమస్యలు ఉంటాయి.. వాటిని పకక్కన పెట్టాలి. తెలంగాణ ప్రజల కోసం కేసీఆర్ మళ్లీ సీఎం కావాలి. ప్రజలు ఇవాళ కేసీఆర్‌ను గుర్తు చేసుకుంటు-న్నారు ఎందుకంటే.. మన మధ్యన ఒక పెద్దాయన ఉంటే ఆయన విలువ తెలియదు. ఆయన ఆ పోజిషన్‌లో లేనప్పుడే తెలుస్తుంది. ఎప్పుడైనా చీకటిని చూస్తనే వెలుగు విలువ తెలుస్తుంది. గాడిదను చూస్తేనే గుర్రం విలువ తెలుస్తుంది. ఇవాళ గాడిదులు ఎవరైతే ఉన్నారో వారిని చూసిన తర్వాత కేసీఆర్ విలువ ప్రస్పుటంగా తెలుస్తుంది. కాంగ్రెస్ పార్టీకి ఓటేసి మోసపోయామని రైతులు బాధపడుతున్నారు. ఆడబిడ్డల పెళ్లిళ్లకు ఇస్తామన్న తులం బంగారం ఇవ్వడం లేదు.. చివరకు ఇనుము కూడా ఇవ్వరు. ఇది ఎత్తుకుపోయే బ్యాచ్ తప్ప ఇచ్చే బ్యాచ్ కాదు. ఇది దండుపాళ్యం బ్యాచ్.. బంగారం ఇచ్చే బ్యాచ్ అసలే కాదు. ఒక్కొక్క వర్గాన్ని చైతన్యవంతం చేసి.. గెలుపు దిశగా పయనించాలని కేటీఆర్ పిలుపునిచ్చారు.

# కొండపోచమ్మ సాగర్‌కు భారీగా గోదావరి జలాలు

**సిద్దిపేట, సెప్టెంబర్ 3:** గజ్వేల్ పరిధిలోని మర్కూక్ మండలంలోని కొండపోచమ్మ సాగర్ జలాశయంలోకి గోదావరి జిల్లాలను ఎత్తిపోసే ప్రక్రియ ప్రారంభమైంది. రంగనాయక సాగర్ జలాశయం నుంచి మల్లన్న సాగర్ జలాశయంలోకి ఎనిమిది పంపుల ద్వారా గోదావరి జలాలను విడుదల చేశారు. మల్లన్న సాగర్ నుంచి కొండపోచమ్మ సాగర్ పంప్ హౌస్‌కు మూడు పంపుల ద్వారా గోదావరి జలాలను ఎత్తిపోసే ప్రక్రియను ఈ రోజు ప్రారంభించారు. మూడు పంపుల ద్వారా 3,750 క్యూసెక్కుల నీటిని జలాశయంలోకి విడుదల చేస్తున్నట్లు- జలాశయం నిర్వహణ విభాగం ఏఈ సాయికుమార్ రెడ్డి తెలిపారు. ప్రస్తుతం జలాశయంలో 6.85 టీ-ఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు- తెలిపారు

# కాళేశ్వరం అవినీతిపై కావాలనే కాలయాపన

### ఫోన్ ఫోన్ ట్యాపింగ్‌పై ఎందుకు అడగడం లేదు

### మీడియాతో మంత్రి బండి సంజయ్




**కరీంనగర్, సెప్టెంబర్ 3:** కాళేశ్వరం అవినీతిపై ఎన్డీఎస్ఏ, విజిలెన్స్ రిపోర్టులు వచ్చాక కూడా కాలయాపన చేశారని, ఇప్పుడు సీబీఐకి అప్పగిస్తున్నారని కేంద్రమంత్రి బండి సంజయ్ విమర్శించారు. మరి ఫోన్ ట్యాపింగ్ కేసును సీబీఐకి ఎందుకు ఇవ్వట్లేదో చెప్పాలని డిమాండ్ చేశారు. కవిత భారత రాష్ట్ర సమితికి రాజీనామా చేస్తే ఏంటని ప్రశ్నించారు. కాళేశ్వరం నుంచి దృష్టి మరల్చేందుకే కవిత అంశం ముందుకు వచ్చిందన్నారు. కాళేశ్వరం, గొర్రెలు, బర్రెల కుంభకోణంపై చర్చ జరగాలని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ అవకతవకలపై సీబీఐ వేయాలని తొలుత డిమాండ్ చేసింది తామేనని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ స్పష్టం చేశారు. అయితే తమ డిమాండ్‌పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెండేళ్ల కాలయాపన చేశారని మండిపడ్డారు. బుధవారం కరీంనగర్‌లో కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ.. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ రిపోర్ట్ ఆధారంగా సీబీఐ విచారణ ఎలా చేస్తుందంటూ ఆయన సందేహం వ్యక్తం చేశారు. కమిషన్ రిపోర్ట్ బీఆర్ఎస్ చేతిలో పెట్టి.. సీబీఐతో విచారణా అని ఆయన వ్యంగ్యంగా ప్రశ్నించారు. ఘోష్ కమిషన్ రిపోర్ట్ బీఆర్ఎస్‌కు ఇచ్చి.. దొంగ చేతికి సీఎం రేవంత్ రెడ్డి తాళాలు ఇచ్చారంటూ ఎద్దేవా చేశారు. కాళేశ్వరంలో అవినీతి జరిగిందంటూ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ బిడ్డ కవిత చెప్పిందని ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ గుర్తు చేశారు. కేసీఆర్ బిడ్డ రాజీనామా చేస్తే ఏమవుతుందంటూ కేంద్ర మంత్రి బండి సంజయ్ సందేహం వ్యక్తం చేశారు. కవితను సస్పెండ్ చేస్తే ఎం? చేయకపోతే ఎం? అంటూ అభిప్రాయపడ్డారు. పార్టీ అంతర్గత వ్యవహారాన్ని కావాలనే బయటకు తెచ్చారని ఆయన పేర్కొన్నారు. కాళేశ్వరం అవినీతిని డైవర్ట్ చేయడానికే.. తెరపైకి కవిత అంశం తీసుకు వచ్చారని కేంద్ర మంత్రి సంజయ్ విశ్లేషించారు. కవిత ఎపిసోడ్‌తో తెలంగాణకు ఏమైనా లాభం ఉందా? అంటూ బండి సంజయ్ ప్రశ్నించారు.

# ఏఐ పరిజ్ఞానాన్ని తప్పనిసరిగా పెంపొందించుకోవాలి

### జర్నలిస్టులకు మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి సూచన



**హైదరాబాద్,సెప్టెంబర్3 :** బుధవారం నాంపల్లిలోని తెలంగాణ మీడియా అకాడమీ ఆడిటోరియంలో కృత్రిమ మేధలో, టూల్స్ టె-క్నిక్స్, వర్క్ షాపును తెలంగాణ మీడియా అకాడమీ, అదిరా డాటా లీడ్స్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రముఖ దినపత్రికలు, టీవీ ఛానల్స్ కు చెందిన తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ భాషలకు సంబంధించిన దాదాపు 100 మందికి పైగా జర్నలిస్టులు ఈ వర్క్ షాప్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియా అకాడమీ చైర్మన్ కే.శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, జర్నలిజం రంగంలో కూడా ఏఐని విరివిగా వాడుతున్నారని అన్నారు. అందులో భాగంగా న్యూస్ రూములు పరివర్తన చెందినందున జర్నలిస్టులు కూడా ఏఐ పరిజ్ఞానాన్ని తప్పనిసరిగా పెంపొందించుకోవాల్సిన అవసరం ఉ ందన్నారు. జర్నలిజంలో భాగంగా డిజిటల్ మీడియా, సోషల్ మీడియాలో ఏఐ ని జర్నలిస్టులు వృత్తిలో భాగంగా ఉపయోగించుకొని రిపోర్టింగ్ లో సులభతరమైన పద్ధతులను పాటించి తక్కువ సమయంలోనే ఎక్కువ అంశాలను పాఠకులకు, వీక్షకులకు అందించవచ్చు అని ఆయన తెలిపారు. ఏఐ సాంకేతికత పై లోతైన నైపుణ్యం ఉన్న, ఇంటర్నేషనల్ - ట్రైనర్ ఉడుముల సుధాకర్ రెడ్డి శిక్షణ నిర్వహించారు. దేశంలో వివిధ ప్రాంతాలలో ఏఐ శిక్షణ కార్యక్రమాలు విస్తృతంగా జరుగుతున్నాయన్నారు. అలాగే మన తెలంగాణలో జర్నలిస్టులకు ఏఐలో శిక్షణా కార్యక్రమం నిర్వహించడం ఇదే మొదటి ప్రయత్నం అని ఆయన అన్నారు. ఉడుముల సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ, జర్నలిస్టు కూడా నిత్య విద్యార్థి లాగా ఉండాలన్నారు. అదేవిధంగా తాను కూడా నిత్యం ఏదో ఒకటి నేర్చుకుంటూ నిత్య విద్యార్థిగానే కొనసాగుతున్నానని తన వృత్తి జీవితం గురించి వివరించారు. ఏఐ శిక్షణలో భాగంగా ఏఐ టూల్స్ ఉపయోగాలు, ప్రమాదాలు, ఏఐ పద్ధతులు, నియమ నిబంధనలు, ప్రాథమిక అంశాల గురించి విస్తృతంగా వివరించారు. కృత్రిమ మేధ జర్నలిస్టుల వృత్తిలో భాగంగా తప్పనిసరి అయిందని, ఏఐ మనసును భ్రమింప జేసి తప్పుడు సమాచారాన్ని వివక్ష లాంటి సమాచారాన్ని అందించే ప్రమాదం ఉందన్నారు. తన వద్ద ఉన్న ఉదాహరణల ఆధారంగా ఏఐ అవుట్ పుట్ టూల్స్ కూడా జాతి, మత, వర్గ, లింగ భేదాలు కలిగించే కంటెంట్ ను అందిస్తాయన్నారు. ఆటోమేషన్ లో భాగంగా ఏఐ ఏజెంట్స్ వస్తున్నాయని, దీని ద్వారా రాబోయే కాలంలో వివిధ రకాల ఉద్యోగాలు కోల్పోయే అవకాశం ఉందని ఆయన తెలియజేశారు. చాట్ జిపిటి, పెర్ప్లెక్సిటీ-, నోట్ బుక్ ఎల్ ఎం, గూగుల్, జమినయి, మిడ్ జర్నీ, సోరా, విఇఓ3, తదితర టూల్స్ ని పరిచయం చేసి జర్నలిస్టులు ఎలా ఉ పయోగించాలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్, ఉదాహారణల ద్వారా అవగాహన కలిగించారు. ఆఓ డాటా -ట్రెయినింగ్ లో వినియోగంలో లోపం వల్ల, ప్రామ్టింగ్ ఇంజనీరింగ్ సరిగా చేయకపోవడం వల్ల, ఈ వివక్ష లేదా తప్పుడు సమాచారం వ్యాప్తి చెందుతుంది అన్నారు. ఆఓ నైతిక నియమాలు తదితర అంశాలకు లోబడి జర్నలిస్టులు బాధ్యతా యుతంగా కృత్రిమ మేధ పరిజ్ఞానంను ఉపయోగించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మీడియా అకాడమీ కార్యదర్శి నాగులపల్లి వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.



# హిందూ శరణార్ధులకు ఊరట

- పాస్‌పోర్టు లేకున్నా ముస్లిమేతర శరణార్థులకు ఆశ్రయం
- కేంద్ర హెూంశాఖ వెల్లడి



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 3:** పాకిస్థాన్, బంగ్లాదేశ్, అఫ్గానిస్థాన్ నుంచి వచ్చి భారత్‌లో ఆశ్రయం పొందుతున్న మైనార్టీలకు కేంద్రం ఊరట కల్పించింది. వివిధ రకాల కారణాలతో డిసెంబరు 31, 2024 తేదీ లోపు భారత్‌కు వచ్చిన ముస్లిమేతర శరణార్థుల వద్ద పాస్‌పోర్టు, ఇతర పత్రాలు లేకపోయినా వారు భారత్‌లో ఉండేందుకు అనుమతిస్తున్నట్లు కేంద్ర హోంశాఖ వెల్లడించింది. ఆయా దేశాల నుంచి వచ్చిన హిందువులు, క్రైస్త్రవులు, సిక్కులు, జైనులు, బౌద్ధులు, పార్సీలకు భారత పౌరసత్వం కల్పిస్తామని పేర్కొంటూ నోటిఫికేషన్ జారీ చేసింది. అయితే గతేడాది అమల్లోకి వచ్చిన పౌరసత్వ సవరణ చట్టం(సీఏఏ) ప్రకారం.. 2014 డిసెంబరు 31 కంటే ముందు పాకిస్థాన్, బంగ్లాదేశ్, అఫ్గానిస్థాన్‌ల నుంచి వలస వచ్చిన ముస్లిమేతర శరణార్థులకు మాత్రమే భారత పౌరసత్వం కల్పించనున్నట్లు- కేంద్రం వెల్లడించింది. తాజాగా ఈ పౌరసత్వ నిబంధనలకు సడలింపులు కల్పిస్తూ ఈ నిర్ణయం తీసుకుంది. పౌరసత్వ సవరణ చట్టం(సీఏఏ) 2025లో భాగంగా ఈ చర్యలు తీసుకుంటు-న్నట్లు- కేంద్ర హోంశాఖ తన ఉత్తర్వుల్లో పేర్కొంది. 'అఫ్గానిస్థాన్, బంగ్లాదేశ్, పాకిస్థాన్‌లలో మతపరమైన హింసల కారణంగా భయంతో డిసెంబరు 31, 2024 తేదీలోపు భారత్‌ను ఆశ్రయించిన ముస్లిమేతర శరణార్థులకు భారత పౌరసత్వం ఇవ్వడానికి కేంద్రం చర్యలు తీసుకుంటుంది. చెల్లుబాటు అయ్యే గుర్తింపు పత్రాలు లేకపోయినా భారత్‌లో నివసించవచ్చు. ఇకపై వారికి న్యాయపరమైన అడ్డంకులు తొలగిపోతాయి. దశాబ్దాలతరబడి కాందిశీకుల్లా బతుకుతున్న వారికి గౌరవప్రదమైన జీవితం లభిస్తుంది. దేశంలో ఎక్కడి-కైనా వారు రాకపోకలు సాగించొచ్చు. ఆస్తులు కొనవచ్చని హోంశాఖ వెల్లడించింది. పాకిస్థాన్, బంగ్లాదేశ్, అఫ్గానిస్థాన్‌ల నుంచి వలస వచ్చిన ముస్లిమేతర శరణార్థుల వద్ద తగిన పత్రాలు లేకపోయినా వారికి సత్వరం మన పౌరసత్వాన్ని ఇచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం గతేడాది పౌరసత్వ సవరణ చట్టం-2019 ని అమల్లోకి తెచ్చింది. సీఏఏ (ఈష|ఃురూ ఆప|ప|ష ఆ-ష)-2019 చట్టం ప్రకారం.. పాకిస్థాన్, బంగ్లాదేశ్, అఫ్గానిస్థాన్‌ల నుంచి వలస వచ్చిన ముస్లిమేతర శరణార్థుల వద్ద తగిన పత్రాలు లేకపోయినా వారికి సత్వరం భారత పౌరసత్వాన్ని ఇచ్చేలా కేంద్రం నిబంధనల్ని రూపొందించింది. 2014 డిసెంబరు 31 కంటే ముందు ఈ మూడు దేశాల నుంచి మన దేశానికి వచ్చిన హిందువులు, -కై-స్తవులు, సిక్కులు, జైనులు, బౌద్ధులు, పార్సీలకు ఈ నిబంధనలు వర్తిస్తాయి. దరఖాస్తు పక్రియ అంతా ఆన్‌లైన్‌లోనే ముగుస్తుంది.

## సంపాదకీయం




# అవినీతి కారణంగా బీఆర్ఎస్ అంతర్ధానం!

బీఆర్ఎస్‌లో అవినీతి ఉందని, పాలనను అడ్డంపెట్టుకుని అందరూ బాగా సంపాదించారని కవిత వ్యాఖ్యల వల్ల మరింత స్పష్టం అయ్యింది. హరీష్ రావు, సంతోష్ రావులు బాగా సంపాదించారని కవితే స్వయంగా ఆరోపిస్తున్నారు. వారే మీడియాను ఆడిస్తున్నారని కూడా చెప్పారు. కేసీఆర్ కుటుంబాన్ని విచ్ఛిన్నం చేయడమే వారి లక్ష్యం అని కూడా ఆమె చెప్పారు. మొత్తంగా ఇదంతా బీఆర్ఎస్‌లో అంతర్గత సమస్యలకు కారణంగా చూడాలి. అన్నింటికీ మించి కేసీఆర్ కేవలం ఫామ్‌హౌజ్‌కే పరిమితంకావడం, అధికారం పోగానే ప్రజల్లోకి రాకపోవడం వల్ల పార్టీ పతనానికి చేరిందని చెప్పాలి. అధికారం ఉండగా అవినీతిలో మునిగారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను కాలరాశారు. అధికారం, డబ్బుతో విర్రవీగారు. తాను అచేతనంగా మారడంతో సమస్యలు వస్తున్నాయని ఇప్పుడు కేసీఆర్ గుర్తించడం లేదు. తాను కట్టిన కాళేశ్వరం సకల సమస్యలకు సమాధానమని చెప్పిన నేత, దానిని ఎదుర్కొనేందుకు ముందుకు రాలేదు. అసెంబ్లీకి ముఖం చాటేశారు. ఇదంతా కేవంల ఏడాదిన్నరలో పార్టీ పూర్తిగా తుడిచిపెట్టుకుపోయే దశకు చేరుకోవడానికి కేవలం కేసీఆర్ స్వయంకృతం తప్ప మరోటి కాదు. నాయకుడు అన్న వాడు ఎప్పుడూ ఉత్సాహంగా ముందుకు సాగాలి. అవినీతిని ఎదుర్కోవాలి. అధికారం ఉంటే అనుభవించమే కాదు...అవమానాలు వచ్చినా ధైర్యంగా నిలబడాలి. అప్పుడే నేతగా ప్రజలు గుర్తిస్తారు. కవిత వ్యవహారంతోఇప్పుడు బీఆర్ఎస్ అవినీతి పతాక స్థాయిలో కనిపిస్తోంది. అనేక పథకాల ద్వారా పార్టీలో ఉన్నవారు ఎంతగా సంపాదించారో ప్రజలకు అర్థం అయ్యింది. ప్రాంతీయ పార్టీలు అన్నీ తట్టుకుని నిలబడ గలగాలంటే నేత అన్నవాడు గట్టిగా ఉండాలి. కానీ కేసీఆర్ తనకు నచ్చిన విధంగా ఉంటూ వచ్చాడు. అధికారం ఉన్నప్పుడు నడిచింది. కానీ ఇప్పుడు నడవదు. అందుకే బీఆ ర్ఎస్ మనుగడ అన్నది ప్రశ్నార్థకంగా మారింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సీఎంగా మూడు దశాబ్దాల క్రితం ప్రమాణ స్వీకారం చేసిన చంద్రబాబునాయుడు ఇంకా అదే ఉత్సాహం తో ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. తనను జైలులో వేసినా గట్టిగా నిలబడి కొట్లాడాడు. పార్టీలో కార్యకర్తలకు, నేతలకు ధైర్యం ఇచ్చాడు. తరిగి పార్టీని అధికారంలోకి తీసుకుని వచ్చే వరకు విశ్రమించలేదు. ఇది చంద్రబాబు పట్టుదలకు తార్కాణంగా చూడాలి. చంద్రబాబుతో పోలిస్తే వయసులో చిన్నవాడైనా కేసీఆర్ అంతగా ఏనాడూ నిలబడలేకపోయారు. ఇకపోతే ప్రాంతీయ పార్టీలు కేంద్రంలో ఏ పార్టీతో సంబంధాలు పెట్టుకున్నాయన్నది ప్రధానం కాదు. అవసరార్థం అది కామన్‌గా జరుగుతూనే ఉంటుంది. కాదనుకుంటే వదిలేస్తుంటారు. చంద్రబాబులాగా కరుణానిధి, మమతా బెనర్జీ, జయలలిత కూడా బీజేపీతో నూ కాంగ్రెస్ తోనూ సంబంధాలు ఏర్పర్చుకున్నవారే. అయినా వారు తమ అస్తిత్వాన్ని పణంగా పెట్టి రాజకీయం నెరప లేదు. వారు ప్రజల్లో ఉంటూనే రాజకీయం చేశారు. ఏది జరిగినా ఓటమిని అంత సులభంగా అంగీకరించే వారు కారు. పట్టుబట్టి మళ్లీ గెలవడానికి సర్వశక్తులు ఒడ్డేవారు. ఆ తెగువ కేసీఆర్‌లో కనిపించడం లేదు. ప్రజలకు అసవరమైతే వారే ఓటేస్తారని భావించే రకంగా కేసీఆర్ ఉంటున్నారు. అందుకే ఆయన పార్టీ అనేక ఒడిదుడుకులను ఎదుర్కొంటోంది. తెలంగాణ రాష్ట్ర సమితి ఏర్పడ్డ లక్ష్యాలకు, ఆశయాలకూ దూరం కావడంతో పాటు, కేసీఆర్ నేల విడిచి సాము చేయడం వల్ల పార్టీ ఈ దుస్థితిని ఎదుర్కొంటుందన్నది ముమ్మాటికి నిజం. కవితను బయటకు పంపడం ద్వారా ఓ రకంగా పార్టీకి మరిన్ని సంక్షోభాలు తెచ్చుకున్న ట్లుగానే గుర్తించాలి. అలాగే పార్టీ అవినీతి పాలన చేసిందన్న వాదనకు కవిత వ్యాఖ్యలు బలం చేకూర్చాయి. హరీష్ రావు, సంతోష్‌లపై అవినీతి మరకలు వేసినా అవి నేరుగా కేసీఆర్‌కే తాకాయని గుర్తించాలి. ప్రాంతీయ నాయకులకున్న స్థిరత్వం, లక్ష్యశుద్ధి, ప్రజాస్వామ్య స్ఫూర్తి కేసీఆర్ దగ్గర లేకపోవడం కూడా ఇందుకు కారణంగా చూడాలి. అధికారం వస్తే అనుభవించడ లేకుంటే వదిలేయడం అన్న తార్కిక ధోరణిలో కేసీఆర్ ఉండడం కూడా పార్టీ పతనానికి కారణంగా చూడాలి. తెలంగాణ ప్రజల్లో, ముఖ్యంగా సామాజికంగా బలహీనవర్గాల్లో ఆకాంక్షలు పెరిగిపోయిన క్రమంలో జయశంకర్, కోదండరాం వంటి అనేక మంది నేతలు నిర్మించిన ఉద్యమం ఆయన రాజకీయంగా బలపడేం దుకు తోడ్పడింది. కానీ దానిని ఆయన గుర్తించలేదు. జయశంకర్ సార్ ఎన్ని అవమానాలు ఎదురైనా ఓర్మితో భరించారు. ఇక కోదండరామ్‌తో పాటు అనేకమంది ఉద్యమకారులను కేసీఆర్ మెడపట్టి గెంటేశారు. అసోంలో అస్సాం గణపరిషత్ కూడా ఇలాగే పతనం అయ్యింది. ప్రాంతీయ పార్టీల్లో వారసులు ఉండడం, తండ్రి తరవాత వారు పెత్తనం చేయడం సహజం. మమతా బెనర్జీకి కూడా మేనల్లుడు వారసుడిలా వెన్నంటి ఉన్నారు. కాని ఆ పార్టీలేవీ వారసుల మూలంగా అంతర్గత సంక్షోభంలో చిక్కుకోలేదు. ములాయం, లాలూప్రసాద్, కరుణానిధి, శిబూ సోరెన్‌ల వారసులే ఆ తర్వాత ముఖ్యమంత్రులయ్యారు. పైగా వారి బంధువులు కూడా పార్టీల్లో, పదవుల్లో కీలక స్థానాలు పోషించారు. జయలలిత ఉన్నప్పుడు నెచ్చెలి శశికళ పెత్తనం చేశారు. కానీ పార్టీని దెబ్బతీయలేదు. కాంగ్రెస్‌లో కూడా రాహుల్, ప్రియాంక ఎంత సన్నిహితంగా, ఎవరి బాధ్యతలు వారు నెరవేరుస్తూ, అధికారం కోసం చెమటోడుస్తున్నారు. కానీ బీఆర్ఎస్ కుటుంబసభ్యుల వల్ల దెబ్బతింటున్నదని గట్టిగా చెప్పానికి కవిత సస్పెన్షన్ కారణంగా చూడాలి. కేసీఆర్ పార్టీని గాలికి వదిలేయడం, ప్రజల్లోకి రాకపోవడం, చుట్కోటరీల ప్రభావానికి లోను కావడం వల్ల కవితను దూరం చేసుకోవడం తో పాటు, ఇంటిగుట్టును రోడ్డున పడేసుకున్నారు. కేసీఆర్ అప్రమత్తంగా, జాగ్రత్తగా లేకపోవడం వల్ల, సరైన మార్గదర్శకత్వం అందించపోవడం వల్ల, ఎవరి పాత్ర ఏంటన్నది నిర్దేశించకపోవడం వల్ల ఇప్పుడు కోలుకోలేని దెబ్బతిన్నారనే చెప్పాలి. కేసీఆర్ విషయాన్ని గ్రహించరు...ఎవరైనా ఏమైనా చెబితే అర్థం చేసుకోరు. దేశ రాజకీయాల్లో చక్రం తిప్పగలనని ఆశించిన కేసీఆర్ అలా ప్రచారం చేసుకున్న తీరు కూడా ఆయనలోని నాయకత్వ లోపాన్ని ఎత్తి చూపింది. ఫాంహౌజ్‌లో ఉంటూ పూర్తిగా జాతీయ రాజకీయాలపై దృష్టి సారించడం సాధ్యం కాదని తెలుసుకోలేదు. ఇంటిని చక్కదిద్దుకోలేక ఇప్పుడు ప్రజల్లో అభాసు పాలయ్యారు. ఇంటిగుట్టును బయటపెట్టుకున్నారు. కాళేశ్వరం తదితర ప్రాజెక్టుల్లో అవినీతిపై విచారణ జరుగుతున్న వేళ దానిని ఎదుర్కోవడంలో పూర్తిగా విఫలం కావడం కూడా కేసీఆర్ నాయకత్వ లోపానికి నిదర్శనంగా చూడాలి. అలాగే తనచుట్టూ రాజకీయంగా ఆలోచనలు చేసి చెప్పే అనుభవజ్ఞులను దూరం చేసుకున్నారు. కేవలం అధికారం, డబ్బు సంపాదన మత్తులో తెలంగాణను ఆగం చేసిన పార్టీగా బీఆర్ఎస్ మిగిలిపోయింది. త్వరలో అంతర్థానం అయినా ఆశ్చర్యం లేదు.

# హరీష్ రావు, రేవంత్ కుమ్మక్కు నిజమే

## గతంలోనే తాను ఈ విషయం చెప్పా

## ఇప్పుడు కవిత కొత్తగా చెప్పిందేమి లేదు

## పోచంపల్లి, నవీన్‌రావు అక్రమాలపై విచారణ జరపాలి

## మీడియాతో ఎంపి రఘునందన్ రావు డిమాండ్



**హైదరాబాద్, సెప్టెంబర్ 3:** రేవంత్‌రెడ్డి, హరీశ్‌రావు కుమ్మక్కయ్యారని తాను గతంలోనే చెప్పానని భాజపా ఎంపీ రఘునందన్ రావు అన్నారు. కవిత కూడా ఇప్పుడు అదే విషయంచెబుతోందని అన్నారు. ఆమె ఇప్పుడు మీడియాతో కొత్తగా చెప్పింది ఏం లేదని పేర్కొన్నారు. వాళ్ల పార్టీ వ్యవహారాల గురించి మాట్లాడదల్చుకోలేదని తెలిపారు. కవిత చెప్పిన మోకిల ప్రాజెక్టు అవకతవకల గురించి విచారించాలని చెప్పారు. పోచంపల్లి శ్రీనివాసరెడ్డి, నవీన్‌రావు చేసిన అక్రమాలపై విచారణ జరపాలన్నారు. జడ్పీ అధ్యక్షుడిగా నన్ను ఎవరు ఓడించారో గతంలో కేసీఆర్‌కు చెప్పాను. ఆరోజు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. మెదక్ ఎంపీ ఎన్నికల్లో ఇబ్బందిపెట్టాలని చూసినట్లు- గతంలోనే చెప్పా. కవిత ఇంకా వేరే విషయాలు కూడా మాట్లాడితే బాగుండేది. ఆమె మాటలతో భారత రాష్ట్ర సమితి అవినీతి పునాదుల మీద విస్తరించబడిందని తేలింది. మళ్లీ వచ్చే ఎపిసోడ్‌లో భారత రాష్ట్ర సమితి పెద్దలు చేసిన అవినీతిని బయటపెడితే బాగుంటుంది. పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, నవీన్‌రావు చేసిన అక్రమాల మీద మీరు పార్టీలో, ప్రభుత్వంలో ఉన్నప్పుడు ఎందుకు చర్యలు తీసుకోలేదని రఘునందన్‌రావు కవితను ప్రశ్నించారు. బీఆర్ఎస్ పార్టీలో తాజాగా చోటు చేసుకున్న పరిణామాల నేపథ్యంలో మెదక్ ఎంపీ రఘునందన్ రావు స్పందించారు. బుధవారం హైదరాబాద్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. దుబ్బాకకు మీ కుటుంబం చేసిన అన్యాయం గురించి తాను అనేక సార్లు చెప్పానన్నారు. అలాగే దుబ్బాకు హరీష్ రావు వల్లే అన్యాయం జరిగిందని కూడా తాను ఆనాడే చెప్పానని తెలిపారు. బీఆర్ఎస్‌లో తాను ఓడిపోవడానికి కారణం ఏమిటో కూడా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు గతంలోనే చెప్పానన్నారు. ఒకే విమానంలో సీఎం రేవంత్ రెడ్డి, హరీష్ రావులు ప్రయాణం చేశారని తాను గతంలోనే చెప్పానని పేర్కొన్నారు. అయితే కవిత చెప్పిన దాంట్లో కొత్తదనం ఏమీ కనిపించడం లేదన్నారు. మోకిల్లాలో జరుగుతున్న విల్లా ప్రాజెక్ట్‌పై విచారణ జరిపించాలని ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. అలాగే పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, నవీన్ రావులపై వెంటనే ఏసీబీ డీజీతో విచారణ జరిపించాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి ఆయన సూచించారు. గతంలో నార్సింగి టాస్క్‌ఫోర్స్ డీసీపీగా సందీప్ రావు చేసిన అరాచకాలు చెప్పాల్సి ఉండేదన్నారు. సంతోష్ రావు వియ్యంకుడి హోదాలో మాత్రమే సందీప్ రావు అనేక అరాచకాలు చేశారని వివరించారు. అతడి ద్వారానే సంతోష్ రావు సెటిల్‌మెంట్లు చేసేవారన్నారు.

# భగ్గుమంటున్న బంగారం ధరలు

## లక్షా పదివేల దిశగా పరుగులు

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 3:** బంగారం ధరలు భగ్గుమంటున్నాయి. గత 10 రోజులుగా పెరుగుతూ వస్తున్న గోల్డ్ రేట్స్.. ఎప్పుడూ లేని విధంగా కొత్త గరిష్ఠాన్ని తాకాయి. బుధవారం బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.1,06,970గా.. 22 క్యారెట్ల ధర రూ.98,050గా ట్రేడ్ అవుతోంది. ఈరోజు 24 క్యారెట్ బంగారం 10 గ్రాముల ధర రూ.880.. 22 క్యారెట్ బంగారం రూ.800 పెరిగింది. ఈ 10 రోజుల్లోనే ఏకంగా 5 వేలకు పైగా పెరగడం విశేషం. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా బంగారం లక్షా పది వేల రూపాయల చేరువకు వచ్చేసింది. హైదరాబాద్ మార్కెట్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,06,970గా.. 22 క్యారెట్ల ధర రూ.98,050గా కొనసాగుతోంది. విశాఖ, విజయవాడలో కూడా ఇవే ధరలు కొనసాగుతున్నాయి. దేశ రాజధాని ఢిల్లీలో 24 క్యారెట్ బంగారం 10 గ్రాముల ధర రూ.1,07,120గా.. 22 క్యారెట్ ధర రూ.98,200గా ట్రేడ్ అవుతోంది. ధరలు పెరుగుతుండడంతో సామాన్యులు కంగారుపడి పోతున్నారు. ఇక దీపావళి నాటికి బంగారం ధరలు ఎలా ఉంటాయో అని టెన్షన్ పడుతున్నారు. మరోవైపు వెండి ధర కూడా బంగారం బాటలోనే నడుస్తోంది. గత ఐదు రోజులుగా వెండి పెడుతోంది. బులియన్ మార్కెట్‌లో కిలో వెండిపై ఈరోజు రూ.900 పెరిగి.. రూ.1,27,000గా నమోదైంది. హైదరాబాద్ మార్కెట్‌లో కిలో వెండి లక్షా 37 వేలుగా ఉంది. బుధవారం ఉదయం 10 గంటల వరకు గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్లో నమోదైన గోల్డ్, సిల్వర్ ధరలు ఇవి. ప్రాంతాల వారీగా ధరల్లో మార్పులు ఉంటాయన్న విషయం తెలిసిందే.

# కేసీఆర్ విదిలిన బాణం కవిత

## టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్



**హైదరాబాద్, సెప్టెంబర్ 3:** కేసీఆర్ కుటుంబ సభ్యులు అవినీతి సొమ్మును పంచుకొని ఇప్పుడు తిట్టుకుంటున్నారని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. ఎమ్మెల్సీ కవిత వ్యాఖ్యలపై ఆయన స్పందించారు. కవిత చెప్పిన విషయాలన్నీ వాస్తవమేనని, రాష్ట్రంలో పదేళ్లపాటు యథేచ్ఛగా దోపిడీ జరిగిందన్నారు. పంపకాల్లో విభేదాలు వచ్చి ఇప్పుడు బయటపడుతున్నారు. వాళ్ల పార్టీ లేకుండా వారే చేసుకుంటున్నారు. కవిత ఇన్ని రోజులు బాణాన్ని కేటీఆర్ మీదకు ఎక్కుపెట్టారు. అకస్మాత్తుగా ఆ బాణాన్ని హరీశ్‌రావు మీదకు తిప్పారు. అమెరికా వెళ్లి వచ్చాక కవిత వైఖరిలో మార్పు కనిపించింది. కవిత.. కేసీఆర్ వదిలిన బాణమని నా సందేహం. కేసీఆర్ కుటుంబంలో ఇది కొత్త నాటకం అని అన్నారు.

# కేసీఆర్‌కు కూతురుకన్నా పార్టీయే ముఖ్యం

## మాజీమంత్రి మల్లారెడ్డి వ్యాఖ్య

హైదరాబాద్, సెప్టెంబర్ 3: కేసీఆర్‌కు కూతురుకన్నా, పార్టీ ముఖ్యమని, అందుకే సస్పెండ్ చేశారని భారత రాష్ట్ర సమితి నుంచి ఎమ్మెల్సీ కవిత సస్పెన్షన్‌పై ఆ పార్టీ నేత, మాజీ మంత్రి మల్లారెడ్డి స్పందించారు. పార్టీని ధిక్కరించిన ఆమెపై వేటు- వేయడం సరైన నిర్ణయమేనని చెప్పారు. బోయిన్‌పల్లిలో శ్రీవెంకటేశ్వర లారీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన గణనాథుడి ప్రత్యేక పూజా కార్యక్రమంలో మల్లారెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్‌కు కుమార్తె, కుమారుడు ముఖ్యం కాదు.. ఆయనకు పార్టీయే ముఖ్యం. దేశవ్యాప్తంగా ఇలాంటి సస్పెన్షన్లు ప్రతి పార్టీలో జరిగాయి. ప్రతి కుటుంబంలో గొడవలు సహజం. తెలంగాణ ప్రజలే కేసీఆర్‌కు ముఖ్యం. తన కుమార్తె, కుమారుడి కోసం పార్టీని ఆయన నాశనం చేసుకోలేరు. కాళేశ్వరంపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఈ విషయంలో సీబీఐ మాత్రమే కాదు.. ఎవరూ ఏమీ చేయలేరు. సీబీఐ పేరుతో కేసీఆర్‌ను ఇబ్బంది పెట్టాలనుకోవడం సరికాదు. ఆయనలాంటి గొప్ప వ్యక్తి తెలంగాణ నాయకుడిగా ఉండటం మనందరి అదృష్టం. కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం అంశంపై ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ డ్రామాలు చేస్తోందని మల్లారెడ్డి విమర్శించారు.

# బీజింగ్‌లో కిమ్‌తో పుతిన్ ప్రత్యేక భేటీ

## ఉక్రెయిన్‌తో యుద్ధంలో సాయపడినందుకు కృతజ్ఞతలు

**బీజింగ్, సెప్టెంబర్ 3:** ఉక్రెయిన్ ఆక్రమించుకొన్న క్రస్క్ ప్రాంతాన్ని తిరిగి స్వాధీనం చేసుకొనేందుకు ఉత్తరకొరియా నేత కిమ్ జోంగ్ ఉన్ చేసిన సాయానికి రష్యా అధినేత పుతిన్ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ యుద్ధంలో మాస్కో సేనలకు అండగా.. ఉత్తరకొరియా నుంచి కూడా ప్రత్యేక దళాలు రంగంలోకి దిగిన విషయం తెలిసిందే. రెండో ప్రపంచ యుద్ధంలో జపాన్‌పై విజయం సాధించి 80 ఏళ్లు పూ-ర్తయిన సందర్భంగా చైనా బీజింగ్‌లో ప్రత్యేక పరేడ్ ఏర్పాటు-చేసింది. దీనికి పుతిన్ , కిమ్ హాజరయ్యారు. ఈసందర్భంగా వీరిద్దరి మధ్య ప్రత్యేక భేటీ- జరిగింది. దీనిలో కిమ్ సాయాన్ని రష్యా అధినేత అభినందించారు. ఇరువురు నేతలు కలిసి ఒకే కారులో ప్రయాణించారు. ఈసందర్భంగా పలు అంశాలపై చర్చించారు. రష్యాలోని దాదాపు 2 లక్షల జనాభా ఉన్న క్రస్క్ ప్రాంతాన్ని గతేడాది ఉక్రెయిన్ (÷ఖసశ|) దళాలు ఆక్రమించాయి. దీంతో అక్కడి ప్రజలు నగరాన్ని వీడారు. కొన్ని నెలల తరువాత ఉత్తర కొరియా దళాల సాయంతో రష్యా ఈ ప్రాంతంలో చాలా భాగాన్ని తిరిగి స్వాధీనం చేసుకొంది. కిమ్ దాదాపు 11,000 మంది సైనికులను ఇక్కడికి పంపారు. ఈ ఏడాది జనవరిలో ఇద్దరు సైనికులను ఉక్రెయిన్ దళాలు బంధించాయి.

# సంబరాల్లో విషాదంపై విరాట్ కోహ్లీ ఎమోషనల్ పోస్ట్




క్రికెట్ ఆటకు భారతదేశంలో ఉన్న ఫ్యాన్ ఫాలోయింగ్ మరెక్కడా లేదని చెప్పవచ్చు! ముఖ్యంగా యువతరం ఎంతో ఇష్టపడే క్రికెట్, జీవితంలో ఒక ఏమోషన్?గా మారిపోయింది. %ఖ్రూా%తో అభిమానం మరింత పెరిగింది. ముఖ్యంగా ఎన్నో ఏళ్ల ఎదురుచూపుల తర్వాత ఒక ఫ్రాంచైజీ ట్రోఫీ గెలిస్తే అది మరింత ప్రత్యేకంగా ఉంటుంది. అలాంటి సందర్భం రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టుకు 2024లో వచ్చింది. కానీ ఆ విజయ సంబరాలు విషాదంలో ముగిసాయి. కోట్ల మంది ఫ్యాన్స్ ఆనందంలో మునిగిపోతుంటే, చరిత్రలో నిలిచిపోయేలా ఒక దుర్ఘటన చోటుచేసుకుంది. ఇక ఆ ఘటనపై విరాట్ కోహ్లీ తాజాగా ఒక వివరణ ఇవ్వడం వైరల్ అవుతోంది. 2024 జూన్ 4న బెంగళూరులోని ఎం.చిన్నస్వామి స్టేడియంలో ఆర్సీబీ తొలి ఐపీఎల్ ట్రోఫీ విజయోత్సవం జరిగింది. దాదాపు 2.5 లక్షల మంది అభిమానులు ఒకేచోట గుమికూడారు. ఆనందం, కేరింతలు, పాటలు అన్నీ నడుస్తున్న వేళ ఒక్కసారిగా నియంత్రణ తప్పింది. జనసంద్రంలో గందరగోళం ఏర్పడి తొక్కిసలాట జరిగింది. ఆ క్షణాల్లోనే 11 మంది ప్రాణాలు కోల్పోయారు. వందలాది మంది గాయపడ్డారు. ఒక టీమ్ సెలబ్రేషన్స్?తో పండుగ కావాల్సిన సందర్భం విషాద వాతావరణం సృష్టించింది. ఆ రోజు జరిగిన దుర్ఘటనపై విచారణకు ఆదేశాలు జారీ అయ్యాయి. నివేదికల ప్రకారం, సరైన అనుమతులు లేకుండా భారీగా ప్రజలను ఆహ్వానించడం, తగిన సెక్యూరిటీ లేకపోవడం ప్రధాన కారణాలుగా తేలింది. సోషల్ మీడియా ద్వారా ఆర్సీబీ విస్తృతంగా ఫ్యాన్స్‌కి ఆహ్వానం పంపినందు వల్లనే జనాలు అధికంగా వచ్చారని అధికారులు చెప్పారు. పోలీసులు కూడా తక్కువ సంఖ్యలో ఉండటం వల్ల గుమికూడిన జనాన్ని కంట్రోల్ చేయలేకపోయారని అంగీకరించారు. ఫలితంగా ఫ్రాంచైజీనే బాధ్యత వహించాలని విమర్శలు వచ్చాయి. ఆర్సీబీలో ప్రధాన ఆటగాడిగా ఉన్న విరాట్ కోహ్లీ, ఆ ఉత్సవాల్లో ముఖ్య పాత్ర పోషించాడు. కానీ ఈ ఘటన తర్వాత ఆయన మనసు బరువెక్కింది. "మన ఫ్రాంచైజీ చరిత్రలో అత్యంత సంతోషకరమైన రోజు విషాదంగా మారింది. ఆ రోజు జీవితంలో మరచిపోలేని బాధ" అని అన్నారు. "ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాల కోసం నేను ప్రార్థిస్తున్నాను. వారి నష్టం ఇప్పుడు మన జట్టు కథలో భాగం. ఇక నుంచి జాగ్రత్త, గౌరవం, బాధ్యతతో ముందుకు వెళ్తాం" అని కోహ్లీ అన్న మాటలు అభిమానుల హృదయాలను కదిలించాయి. ఈ విషాదం తర్వాత ఆర్సీబీ ఫ్రాంచైజీ వెంటనే చర్యలు తీసుకుంది. మరణించిన వారి కుటుంబాలకు 25 లక్షల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం ప్రకటించింది. "ఆర్సీబీ కేర్స్" పేరుతో ఒక ఫౌండేషన్‌ను కూడా ప్రారంభించింది. దీని ద్వారా భవిష్యత్‌లో ఇలాంటి సంఘటనలు జరగకుండా చూసే చర్యలు తీసుకోవాలని హామీ ఇచ్చింది. స్టేడియం అధికారులు, లీగ్ నిర్వాహకులు, పోలీసులు కలిసి భద్రతా మార్గదర్శకాలు కఠినంగా పాటించేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామని స్పష్టం చేసింది. ఆ రోజు జరిగిన విషాదం ఇంకా అభిమానుల మనసుల్లో చెరగని ముద్ర వేసింది. ఒకవైపు తమ జట్టు విజయంపై గర్వం, మరోవైపు నిరపరాధుల ప్రాణనష్టం పై బాధ. ఇక విరాట్ కోహ్లీ స్పందన, ఆర్సీబీ చర్యలు అభిమానులకు కొంత ఊరటనిచ్చాయి. కానీ ఆ రోజు సంబరాల్లో కలిసిన కన్నీటి జ్ఞాపకం మాత్రం ఎప్పటికీ మరవలేనిది. ఇకనైనా ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా చాలా జాగ్రత్తలు తీసుకోవాలి అని ఫ్యాన్స్ రిక్వెస్ట్ చేస్తున్నారు.

# బిగ్‌బాష్ లీగ్‌లోకి అశ్విన్ ఎంట్రీ




భారత క్రికెట్‌లో ఇప్పటివరకు ఎంతోమంది లెజెండరీ ప్లేయర్స్ వేర్వేరు ఫార్మాట్లలో తమ ముద్ర వేశారు. కానీ ఐపీఎల్?కి గుడ్‌బై చెప్పిన కొద్ది రోజుల్లోనే మరో అంతర్జాతీయ లీగ్?లో అడుగుపెట్టే అవకాశాలు వస్తే ఎలా ఉంటుంది? ఇదే ఇప్పుడు క్రికెట్ అభిమానుల్లో హాట్ టాపిక్ అయింది. రవిచంద్రన్ అశ్విన్ లాంటి లెజెండరీ బౌలర్ ఐపీఎల్? తర్వాత, భారీ క్రేజ్?తో కొనసాగుతున్న ఒక విదేశీ లీగ్?లో ఆడవచ్చని సమాచారం బయటకు రావడంతో ఆసక్తి మరింత పెరిగింది. ఒకవేళ ఇది నిజమైతే ఇండియన్ క్రికెట్ చరిత్రలో కొత్త కొత్త ట్రెండ్ ప్రారంభం అయినట్లే! ఇది అభిమానుల్లో ఆసక్తి, ఆత్రుతను పెంచుతోంది. అశ్విన్ పేరు వినగానే అందరికీ గుర్తొచ్చేది అతని మ్యాజికల్ ఆఫ్ స్పిన్. టెస్ట్ క్రికెట్?తోపాటు, ఐపీఎల్?లోనూ తన ప్రతిభను నిరూపించుకున్న ఈ ఆటగాడు ఎప్పుడూ సరికొత్త ట్రిక్స్?తో ప్రత్యర్థులను కంగారు పెడతాడు. అశ్విన్ 2011 వరల్డ్ కప్ టీమ్?లో కూడా ఉన్నాడు. తరువాతి దశల్లో భారత క్రికెట్?లో కీలక ఆటగాడిగా ఎదిగాడు. ఐపీఎల్‌లో చెన్నై సూపర్ కింగ్స్, రాజస్థాన్ రాయల్స్ తరఫున తన ప్రాతినిధ్యం వహించాడు. ఇందులో తన అద్భుత ప్రదర్శనతో ఆయా జట్ల విజయాల్లో కీలక పాత్ర పోషించాడు. 38 ఏళ్ల వయసులో కూడా క్రికెట్ పట్ల చూపుతున్న ప్యాషన్ నిజంగా ప్రేరణాత్మకం. క్రికెట్ వరల్డ్?లో ఐపీఎల్ తర్వాత అత్యంత ఆదరణ ఉన్న టోర్నీ 'బిగ్‌బాష్ లీగ్'. క్రికెట్ ఆస్ట్రేలియా ఈ లీగ్?ను ప్రతీ ఏడాది డిసెంబర్- జనవరిలో నిర్వహిస్తుంది. సాధారణంగా భారత ఆటగాళ్లు విదేశీ లీగుల్లో ఆడటానికి అనుమతి లేదు. అలా ఆడాలి అనుకుంటే పూర్తిస్థాయిలో ఇండియన్ క్రికెట్‌కు దూరం కావ్సల్సిందే. బీసీసీఐ కి సంబంధించిన ఎలాంటి లీగ్స్, టోర్నీలలో ఆడటానికి వీలుండదు. అయితే అశ్విన్ ఇటీవల ఐపీఎల్ కు రిటైర్మెంట్ ఇచ్చాడు. దీంతో అతనికి ఫారిన్ లీగుల్లో ఆడేందుకు అవకాశం ఉంది. ఈ క్రమంలోనే ఫారిన్ లీగ్? ఫ్రాంచైజీల నుంచి అశ్విన్‌కు ఆఫర్లు వస్తున్నట్లు తెలుస్తోంది. రీసెంట్‌గా ఆస్ట్రేలియా క్రికెట్ బోర్డు సీఈఓ టాడ్ గ్రీన్‌బర్గ్ ఇప్పటికే అశ్విన్‌తో సంప్రదింపులు జరిపారని వార్తలు వచ్చాయి. ఆయన మాట్లాడుతూ "అశ్విన్ లాంటి ఛాంపియన్ ఆటగాడు మా బిగ్‌బాష్ లీగ్ కి వస్తే ఆస్ట్రేలియా క్రికెట్?కు లాభం" అని అన్నారు. అతడి అనుభవం, ప్రఖ్యాతి బీబీఎల్ స్థాయి పెంచుతుందని నమ్ముతున్నారు. కానీ సమస్య ఏమిటంటే, ఇప్పటికే ఎక్కువ జట్లు తమ బడ్జెట్?ను పూర్తిస్థాయిలో వినియోగించాయి. అందువల్ల ప్రత్యేక కాంట్రాక్టులు, స్పాన్సర్ ఆధారిత డీల్స్ ద్వారా అశ్విన్‌ను తీసుకోవాలని బోర్డు ప్రయత్నిస్తోంది. ఆటగాడిగా మాత్రమే కాకుండా కోచ్‌గా, క్రికెట్ అనాలిస్ట్‌గా కూడా అశ్విన్ తన భవిష్యత్‌ను నిర్మించుకోవాలని అనుకుంటున్నాడు. ఇప్పటికే తన పాడ్‌కాస్ట్‌ల ద్వారా అభిమానులతో నేరుగా కనెక్ట్ అవుతూ ఉన్నాడు. బీబీఎల్ లాంటి లీగ్‌లో ఆడటం ద్వారా కోచింగ్?లోనూ కొత్త విషయాలు నేర్చుకోవచ్చని, మీడియా రోల్స్ లో కూడా అవకాశాలు వెతుక్కోవచ్చని భావిస్తున్నాడు. ఇది కేవలం ఒక లీగ్?లో ఆడటమే కాకుండా, భవిష్యత్తులో క్రికెట్?లోనే ఓ రోల్ సంపాదించుకోవచ్చు! ఇప్పుడు అభిమానుల మదిలో ఉన్న ప్రధాన ప్రశ్న, అశ్విన్ బీబీఎల్‌లో ఏ జట్టు తరఫున ఆడతాడు మెల్బోర్న్ స్టార్స్ లేదా రెనిగేడ్స్ జట్లు అశ్విన్?ను తీసుకోవచ్చని చెబుతున్నారు. ఇది జరిగితే బీబీఎల్?కు దక్షిణాసియా మార్కెట్?లో మంచి రెస్పాన్స్ ఉంటుంది. అతని అడుగులు ఇతర భారత ఆటగాళ్లకు కూడా మార్గం చూపే అవకాశం ఉంది. ఐపీఎల్ తర్వాత కెరీర్ కొనసాగించాలనుకునే వారికి ఇది ప్రేరణగా నిలుస్తుంది. మొత్తంగా చూస్తే, అశ్విన్ బీబీఎల్?లో అడుగు పెడతాడా లేదా అనేది ఇంకా క్లారిటీ రాలేదు. కానీ ఆయన పేరు వినిపించడం కూడా లీగ్‌కు కొత్త ఊపు తీసుకువచ్చింది. ఇది ఒక ఆటగాడి వ్యక్తిగత ప్రయాణం మాత్రమే కాదు, భారత క్రికెట్ భవిష్యత్తులో ఒక కొత్త ట్రెండ్ కూడా కావచ్చు. అశ్విన్ అడుగులు ఇతర ఇండియన్ స్టార్లకు దారి చూపవచ్చు. మరి అతని నిర్ణయం ఎలా ఉంటుందో చూడాలి.

# నేరుగా సెమీఫైనల్‌కు అరియానా సబలెంకా



యూఎస్ ఓపెన్ క్వార్టర్ ఫైనల్ మ్యాచ్ నుంచి మార్కెటా వొండ్రోసోవా మోకాలి గాయం కారణంగా తప్పుకోవడంతో డిఫెండింగ్ ఛాంపియన్ అరియానా సబలెంకా నేరుగా సెమీఫైనల్‌కు చేరుకుంది. సెమీఫైనల్‌లో ఆమె జెస్సికా పెగులాతో తలపడనుంది. ప్రపంచ నంబర్-1, డిఫెండింగ్ ఛాంపియన్ అరియానా సబలెంకా ఒక్క పాయింట్ కూడా సాధించకుండానే యూఎస్ ఓపెన్ సెమీఫైనల్‌కు చేరుకుంది. క్వార్టర్ ఫైనల్స్‌లో సబలెంకా ప్రత్యర్థి మార్కెటా వొండ్రోసోవా మోకాలి గాయం కారణంగా మ్యాచ్ నుంచి వైదొలిగింది. సబలెంకా తన యూఎస్ ఓపెన్ టైటిల్‌ను నిలుపుకోవడానికి కొన్ని అడుగుల దూరంలో ఉంది. సెమీఫైనల్లో ఆమె జెస్సికా పెగులాతో తలపడనుంది. గత ఏడాది ఫైనల్‌లో సబలెంకా.. పెగులాను స్ట్రెయిట్ సెట్లలో ఓడించింది. గాయం కారణంగా మ్యాచ్ నుంచి తప్పుకోవడంపై మార్కెటా వొండ్రోసోవా చాలా బాధపడింది. "మోకాలి గాయం కారణంగా క్వార్టర్ ఫైనల్ మ్యాచ్ నుండి తప్పుకుంటున్నానని ప్రకటించడానికి బాధపడుతున్నాను. నేను కోర్టులోకి వెళ్లడానికి చాలా ప్రయత్నించాను, కానీ వార్మప్‌లో నా మోకాలిలో మళ్లీ నొప్పి వచ్చింది." అని ఆమె తన బాధను వ్యక్తం చేసింది. "వైద్యుడిని సంప్రదించిన తర్వాత గాయాన్ని మరింత పెంచుకునే రిస్క్ తీసుకోకూడదని నేను నిర్ణయించుకున్నాను. ఈ టోర్నమెంట్‌లో నాకు లభించిన మద్దతుకు నేను కృతజ్ఞురాలిని. ఈ మ్యాచ్ కోసం ఎదురుచూస్తున్న అభిమానులకు నేను క్షమాపణలు చెబుతున్నాను. నేను న్యూయార్క్‌లో చాలా మంచి సమయం గడిపాను. వచ్చే ఏడాది తిరిగి రావడానికి ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను." అని మార్కెటా వొండ్రోసోవా తెలిపింది. అరియానా సబలెంకా తన ప్రత్యర్థి గురించి ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో ఒక సందేశాన్ని పోస్ట్ చేసింది. "నాకు మార్కెటా పట్ల చాలా బాధగా ఉంది. ఆమె చాలా బాధలను అనుభవించింది. ఆమె అద్భుతమైన టెన్నిస్ ఆడుతోంది. దీనివల్ల ఆమె ఎంత బాధపడి ఉంటుందో నాకు తెలుసు. మార్కెటా, జాగ్రత్తగా ఉండు. నువ్వు త్వరగా కోలుకోవాలని ఆశిస్తున్నాను" అని ఆమె రాసింది. జెస్సికా పెగులా క్వార్టర్ ఫైనల్లో బార్బోరా క్రెజిసికోవాను 6-3, 6-3 తేడాతో ఓడించి సెమీఫైనల్‌కు చేరుకుంది. ఈ మ్యాచ్ 1 గంట 26 నిమిషాలు సాగింది. గత ఏడాది రన్నరప్‌గా నిలిచిన జెస్సికా పెగులా ప్రస్తుతం నాలుగో సీడ్‌లో ఉంది. 31 ఏళ్ల జెస్సికా పెగులా, ఓపెన్ ఎరాలో 30 ఏళ్ల తర్వాత తన మొదటి రెండు గ్రాండ్ స్లామ్ సెమీఫైనల్స్‌కు చేరుకున్న రెండో క్రీడాకారిణిగా నిలిచింది. అంతకుముందు 2013లో ఫ్లావియా పెనెట్టా 31 ఏళ్ల వయస్సులో ఈ ఘనత సాధించింది.




# అమాంతం బరువు తగ్గిన రోహిత్‌శర్మ

భారత క్రికెట్ జట్టుకు అద్భుతమైన కెప్టెన్‌లలో రోహిత్ శర్మ ఒకరు. అంతర్జాతీయ స్థాయిలో భారత్‌కు చిరస్మరణీయ విజయాలు అందించి సక్సెస్‌ఫుల్ కెప్టెన్‌గా రోహిత్ శర్మ గుర్తింపు పొందాడు. టీ20, టెస్ట్ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన హిట్‌మ్యాన్ 2027 ప్రపంచకప్ వరకు వన్డే క్రికెట్‌లో కొనసాగాలని భావిస్తున్నాడు. అనంతరం క్రికెట్ నుంచి వైదొలగాలననే ప్రణాళికలో రోహిత్ ఉన్నాడు. అతడి క్రికెట్ పక్కనపెడితే రోహిత్ శర్మ బరువు తగ్గాడనే వార్త వైరల్‌గా మారింది. ఏకంగా 20 కిలోల బరువు తగ్గాడని.. స్లిమ్ అయ్యాడని చర్చ జరుగుతోంది. కొంతకాలంగా రోహిత్ శర్మ ఫిట్‌నెస్‌పై చర్చ జరుగుతోంది. రోహిత్ ఫిట్‌గా లేడని.. ప్రదర్శన పేలవంగా ఉందని తీవ్ర విమర్శలు వస్తున్నాయి. ఈ క్రమంలోనే అక్టోబర్‌లో ఆస్ట్రేలియాతో జరిగే వన్డే సిరీస్ తర్వాత విరాట్, రోహిత్‌లను వన్డే జట్టు నుంచి తప్పించేందుకు బీసీసీఐ యోచిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. 2027 ప్రపంచకప్ టోర్నీకి శుభ్‌మన్ గిల్ సారథ్యంలో జట్టు వెళ్తుందనే వార్తలు కలకలం రేపుతున్నాయి. ఫిట్‌నెస్ లేని రోహిత్ శర్మతో ఐసీసీ వన్డే ట్రోఫీ కష్టమనే అభిప్రాయం నేపథ్యంలో హిట్‌మ్యాన్ తన ఫిట్‌నెస్‌పై దృష్టి సారించారని క్రికెట్ వర్గాలు చెబుతున్నాయి. 2024 శ్రీలంక వన్డే సిరీస్ పూర్తి చేయడానికి ముందు రోహిత్ శర్మ తన ఫిట్‌నెస్‌పై ప్రత్యేక శ్రద్ధ వహించాడు. రోహిత్ శర్మ తన శరీరాన్ని తిరిగి ఫిట్‌గా మార్చుకోవడానికి తీవ్రంగా కృషి చేస్తున్నాడని తెలుస్తోంది. ఇటీవల మాజీ కోచ్ అభిషేక్ శర్మతో కలిసి బెంగళూరులోని ఎన్‌సీఏలో జరిగిన ఫిట్‌నెస్ పరీక్షలో రోహిత్ శర్మ పాల్గొని ఉత్తీర్ణుడయ్యాడు. ఇప్పుడు అతను పూర్తి ఫిట్‌నెస్‌ను తిరిగి పొందాడనే వార్త అతడి అభిమానులను సంతోషపరుస్తోంది. ఈ క్రమంలో రోహిత్ శర్మ దాదాపు 20 కిలోల బరువు తగ్గాడని తెలుస్తోంది. 95 కిలోల నుంచి 75 కిలోలకు చేరాడని సమాచారం. ఇటీవల రోహిత్ శర్మ బయట కనిపించిన వీడియో వైరల్ గా మారింది.

# సీఎస్‌కే ఛైర్మెన్‌గా ఎన్ శ్రీనివాసన్

ఐపీఎల్ 2026 సీజన్‌కు ముందు చెన్నై సూపర్ కింగ్స్‌కు గుడ్ న్యూస్. మాజీ బీసీసీఐ, ఐసీసీ ప్రెసిడెంట్ ఎన్ శ్రీనివాసన్ తిరిగిన సీఎస్‌కే ఛైర్మెన్‌గా నియమితులయ్యారు. ఐపీఎల్ 2025 సీజన్‌లో పేలవ ప్రదర్శన కనబర్చిన సీఎస్‌కే.. శ్రీనివాసన్ నియామకం బూస్ట్ ఇవ్వనుంది. క్రికెట్ పరిపాలన అధ్యక్షుడిగా శ్రీనివాసన్‌కు అపారమైన అనుభవం ఉంది. అతని అనుభవం జట్టు తిరిగి పుంజుకునేలా చేయనుంది. గతేడాది డిసెంబర్‌లో సీఎస్‌కే వ్యవస్థాపక కంపెనీ అయిన ఇండియా సిమెంట్స్ తమ వ్యాపారాన్ని అల్ట్రాటెక్‌కు విక్రయించింది. దాంతో శ్రీనివాసన్‌తో పాటు అతని కుటుంబ సభ్యులు జట్టు డైరెక్టర్ల బోర్డు నుంచి తాత్కలికంగా వైదొలిగారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో శ్రీనివాసన్‌తో పాటు ఆయన కుమార్తె రూపా గురునాథ్ తిరిగి డైరెక్టర్లుగా నియామకమయ్యారు. తాజాగా 80 ఏళ్ల శ్రీనివాసన్ తిరిగిన సీఎస్‌కే ఛైర్మన్‌గా నియమితుడయ్యాడని జట్టు వర్గాలు పేర్కొన్నాయి. సీఎస్‌కే జట్టు ఏర్పాటులో శ్రీనివాసన్ కీలక పాత్ర పోషించాడు. ఐపీఎల్ చరిత్రలోనే అత్యంత విజయవంతమైన జట్టుగా సీఎస్‌కే నిలవడం వెనుక శ్రీనివాసన్ ఉన్నారు. ఇండియా సిమెంట్స్ ఛైర్మెన్‌గా ఉన్నప్పుడు.. జట్టును ప్రత్యక్షంగా నిర్వహించకపోయినా.. పరోక్షంగా మార్గనిర్దేశం చేయడంలో కీలక పాత్ర పోషించాడు. 2011లో బీసీసీఐ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన ఆయన.. ప్రపంచ క్రికెట్‌లోనే అత్యంత ప్రభావవంతమైన వ్యక్తుల్లో ఒకరిగా నిలిచాడు. కానీ 2013లో ఐపీఎల్ స్పాట్ ఫిక్సింగ్ ఉదంతం కారణంగా ఆయన పదవిని కోల్పోవాల్సి వచ్చింది. ఫలితంగా సీఎస్‌కే రెండేళ్ల పాటు నిషేధం ఎదుర్కొంది. శ్రీనివాసన్ ఛైర్మెన్‌గా బాధ్యతలు చేపట్టారని సీఎస్‌కే విశ్వనాథన్ మీడియాకు తెలిపారు. 'శ్రీనివాసన్ తిరిగి జట్టులోకి రావడం సీఎస్‌కేకు గొప్ప వరం లాంటిది. ఆయన అత్యుత్తమమైన నిర్వాహకుడు. శ్రీనివాసన్ పునరాగమనం పట్ల చాలా సంతోషంగా ఉన్నాను. ఆయన జట్టుతో ప్రయాణించకున్నా.. సలహాదారు పాత్రలో సేవలు అందిస్తారు. మేము ఆయనతో నిరంతరం సంప్రదింపులు జరుపుతాం. ప్రస్తుతం మేం ఇద్దరం చెన్నైలోనే ఉన్నాం. కాబట్టి రోజువారి వ్యవహారాల్లో ఆయన మాతో సంప్రదింపులు జరుపుతూనే ఉంటారు.' అని విశ్వనాథన్ చెప్పుకొచ్చారు. సీఎస్‌కేసీఎల్ బోర్డు ఛైర్మన్‌గా ఐపీఎల్ 2026తో పాటు సౌతాఫ్రికా 20 లీగ్ వరకు ఫ్రాంచైజీకి చెందిన జట్లను పర్యవేక్షించనున్నారు. ఆయన టీమ్ డైరెక్టర్ గురునాథ్, సీఈఓ విశ్వనాథన్‌తో కలిసి పని చేస్తారు. ఈ బోర్డులో అనుభవజ్ఞులైన సభ్యులు సంజయ్ పటేల్, ఆర్ శ్రీనివాసన్, రాకేష్ సింగ్, పీఎల్ సుబ్రమణియన్, మణికం, జయశ్రీ ఉన్నారు. శ్రీనివాసన్ రీఎంట్రీతో ధోనీ కొనసాగుతాడనే విషయం స్పష్టమవుతోంది.



# మళ్లీ నటించాలనే ఉంది

## గోవా బ్యూటీ ఇలియానా



గోవా బ్యూటీ- ఇలియానా గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. దేవదాసు సినిమాతో తెలుగు తెరకు పరిచయమైన ఈ నటి ఆ తర్వాత రాఖీ, పోకిరి, జల్సా వంటి సూపర్‌హిట్‌లను అందుకోవడమే కాకుండా స్టార్ నటిగా గుర్తింపు తెచ్చుకుంది. ఒకప్పుడు స్టార్ నటిగా రూల్ చేసిన ఈ భామ ప్రస్తుతం సినిమాలు మానేసి ఫ్యామిలీతో సమయం గడుపుతున్న విషయం తెలిసిందే. 2023లో మైఖేల్ డోలన్ అనే వ్యక్తిని వివాహం చేసుకున్న ఇలియానా ఇద్దరు బిడ్డలకు జన్మనిచ్చింది. అయితే గత కొన్ని రోజులుగా ఫ్యామిలీతోనే గడుపుతున్న ఈ భామ.. తాజాగా మళ్లీ సినిమాలు చేయబోతున్నట్లు ప్రకటించింది. ప్రస్తుతం తాను తన ఇద్దరు కొడుకుల సంరక్షణలో బిజీగా ఉన్నానని, అందుకే సినిమాలకు విరామం తీసుకున్నానని ఇలియానా చెప్పింది. అలాగే అభిమానులు నన్ను ఎంతగా మిస్ అవుతున్నారో నాకు తెలుసు. నటన అంటే నాకెంతో ఇష్టం. తెరపై కనిపించడం, విభిన్నమైన పాత్రలు పోషించడం, సెట్‌లో ఉండే సందడి... ఇవన్నీ నాకు చాలా ఇష్టం. నా కెరీర్‌లో ఎంతోమంది గొప్ప వారితో కలిసి పనిచేసే అవకాశం రావడం నా అదృష్టం అని ఇలియానా అన్నారు. అయితే పిల్లల బాధ్యతకు తాను మొదటి ప్రాధాన్యం ఇస్తున్నానని, అందుకే కొద్ది రోజులు ఆగి మళ్లీ వస్తానని ఆమె తెలిపారు. తిరిగి వచ్చే ముందు మానసికంగా, శారీరకంగా సిద్ధం కావడానికి కొంత సమయం పడుతుంది. ఏ పని చేసినా దానికి పూర్తిగా న్యాయం చేయాలనుకుంటాను అని ఆమె ఇలియానా తెలిపారు.

# అనుకున్న సన్నివేశాలు మిస్ అయ్యాం

## హరిహరవీరమల్లుపై దర్శకుడు క్రిష్



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ పాన్-ఇండియా సినిమాగా వచ్చిన హరి హర వీర మల్లు బాక్సాఫీస్ వద్ద అనుకున్నంతగా కలెక్షన్లను రాబట్టలేక పోయింది. కేవలం కలెక్షన్స్ పరంగా మాత్రమే కాకుండా కంటెంట్ కూడా ప్రేక్షకుల అంచనాలకు ఏమాత్రం రీచ్ కాలేదని టాక్. ఈ సినిమాకు మొదట దర్శకుడిగా ఉన్న క్రిష్ జాగర్లమూడి సినిమా మధ్యలో తప్పుకోవడంతో, తర్వాత సినిమా దర్శక బాధ్యతలు జ్యోతి కృష్ణకి చేపట్టిన సంగతి తెలిసిందే. అయితే, తాజాగా ఘాటి సినిమా ప్రమోషన్స్ సందర్భంగా దర్శకుడు క్రిష్ హరి హర వీర మల్లులోని కొన్ని కీలక విషయాలను బయటపెట్టాడు. ఆయన చెప్పినదాని ప్రకారం.. తాను తెరకెక్కించిన ఎక్కువ సన్నివేశాలు ఢిల్లీ దర్బార్ నేపథ్యంలోనే జరుగుతాయి. అందుకోసం అన్నపూర్ణ స్టూడియోస్‌లో ప్రత్యేకంగా ఒక అద్భుతమైన సెట్ వేసి వాటిని తీశాం. ముఖ్యంగా పవన్ కళ్యాణ్ ఒక ఛాండెలియర్‌పై జరిగే ఫైట్ సీక్వెన్స్ లో అద్భుతంగా యాక్ట్ చేశారు. కానీ, ఈ ఎపిసోడ్ కథ ఢిల్లీకి వెళ్లిన తర్వాత వస్తుంది. ఇందుకు సంబంధించి దాదాపు 40 నిమిషాల ఫుటేజ్ సెకండ్ పార్ట్ కోసం ఉంచామని తెలిపారు. అలాగే పవన్ కళ్యాణ్ స్వయంగా ఫైట్స్‌లో పాల్గొని అద్భుతంగా పని చేశారన్నారు. ఆయన ఔరంగజేబ్ దర్బార్‌కి వెళ్లి సూటిగా సవాల్ చేస్తారని, మొఘల్ చక్రవర్తి కోసం ప్రత్యేకంగా చేసిన సింహాసనంపై కూర్చొని, అక్కడి నుండి కోహినూర్ వజ్రం దొంగిలించే సన్నివేశం ఉందంటూ సినిమా విశేషాలను రివీల్ చేశారు. ఇలాంటి ఎన్నో మంచి సన్నివేశాల ఫుటేజ్ ఇంకా ప్రేక్షకుల ముందుకు రావాల్సి ఉందని ఆయన అన్నారు. నేను పవన్ కళ్యాణ్ పై నా ప్రేమను ఈ సినిమాతో చూపించాను అని క్రిష్ వెల్లడించారు.



# మెస్మరైజ్ చేస్తున్న బాలయ్య బ్యూటీ!

ప్రస్తుతం సినీ సెలబ్రిటీలు ఎక్కువగా సోషల్ మీడియాను ఫాలో అవుతున్నారు. అందులో భాగంగానే అకేషన్ ఏదైనా సరే అందుకు సంబంధించిన ఫోటోలను అభిమానులతో పంచుకుంటున్నారు. ఇంకొంతమంది ఫాలోవర్స్ ను పెంచుకోవడానికి గ్లామర్ ఫోటోలను షేర్ చేయడమే కాకుండా.. చిత్రవిచిత్రమైన దుస్తులు ధరిస్తూ అలరిస్తున్నారు. ఇంకొంతమంది అందాలు ఆరబోసేలా ఫోటోలు షేర్ చేస్తే.. మరికొంతమంది సాంప్రదాయంగా కనిపించి అబ్బురపరుస్తున్నారు. ఇప్పుడు ఆ జాబితాలోకి బాలయ్య బ్యూటీ ప్రగ్య జైశ్వాల్ కూడా వచ్చి చేరింది. ఇన్‌స్టాగ్రామ్ వేదికగా కొన్ని ఫోటోలను ఈ ముద్దుగుమ్మ షేర్ చేసుకుంది. అందులో తన అవుట్ ఫిట్ తో అందరినీ ఆకట్టుకుంది అని చెప్పవచ్చు.అసలు విషయంలోకి వెళ్తే.. ప్రముఖ నటి, మోడల్ అంజనా బోహ్రా ప్రత్యేకంగా డిజైన్ చేసిన పింక్ కలర్ లెహంగా సెట్ ను ప్రగ్యా జైశ్వాల్ ధరించింది. ముఖ్యంగా పెళ్లికి , పండుగలకు ప్రత్యేకంగా దుస్తులు డిజైన్ చేయడంలో ప్రసిద్ధి చెందిన అంజనా తాజాగా ప్రగ్యా జైశ్వాల్ కోసం.. పింక్ కలర్ పట్టు వస్త్రంపై క్లిష్టమైన ఎంబ్రాయిడరీ, మిర్రర్ వర్క్ తో డిజైన్ చేసిన లెహంగాను రూపొందించింది. ఇది ధరించిన ప్రగ్యా జైశ్వాల్ తన అందాన్ని దుస్తులతో మరింత రెట్టింపు చేసుకుందని చెప్పవచ్చు. పింక్ కలర్ లెహంగా ఈమె మేనిఛాయను మరింత మెరిసేలా చేస్తూ.. చూపరులను కూడా ఆకట్టుకుంది. ప్రస్తుతం ప్రగ్యా జైశ్వాల్ ధరించిన ఈ అవుట్ ఫిట్ అభిమానులను మరింత అలరిస్తోంది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి.




# ఆమె అలా అనడం వల్లే దెయ్యంగా నటించా!

అనుపమ పరమేశ్వరన్. అ..ఆ సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన అమ్మడు తక్కువ టైమ్ లోనే తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. కార్తికేయ2 తర్వాత మంచి మంచి సినిమాలను ఎంచుకుంటూ సక్సెస్ ను అందుకుంటున్న అనుపమ టిల్లూ స్క్వేర్ తో సూపర్ హిట్ ను ఖాతాలో వేసుకున్నారు. ఇంకా చెప్పాలంటే టిల్లూ స్క్వేర్ తర్వాత అనుపమ క్రేజ్ మరింత పెరిగింది. రీసెంట్ గా పరదా అనే లేడీ ఓరియెంటెడ్ సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చిన అనుపమ ఆ సినిమాపై ఎన్నో ఆశలు పెట్టుకుంటే అవన్నీ నిరాశనే మిగిలాయి. పరదా తర్వాత అనుపమ ఇప్పుడు మరో సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానుంది. అదే కిష్కింధపురి. బెల్లంకొండ సాయి శ్రీనివాస్ హీరోగా అనుపమ పరమేశ్వరన్ ఫీమేల్ లీడ్ గా వస్తోన్న సినిమా కిష్కింధపురి. కౌశిక్ పెగిళ్లపాటి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ ఇంట్రెస్టింగ్ థ్రిల్లర్ కిష్కింధపురి సెప్టెంబర్ 12న ప్రేక్షకుల ముందుకు రానుంది. రిలీజ్ డేట్ దగ్గరపడుతుండటంతో చిత్ర యూనిట్ ప్రమోషన్స్ లో భాగంగా ట్రైలర్ ను రిలీజ్ చేస్తూ ఓ ఈవెంట్ ను ఏర్పాటు చేయగా ఆ ఈవెంట్ కు చిత్ర యూనిట్ మొత్తం హాజరయ్యారు. రీసెంట్ గా రిలీజైన ట్రైలర్ కు ఆడియన్స్ నుంచి మంచి రెస్పాన్స్ వస్తుంది. ఈ సినిమాలో అనుపమ దెయ్యంగా కనిపించనుందని ట్రైలర్ చూశాక క్లారిటీ వచ్చింది. అయితే తాను దెయ్యం పాత్రలో నటించడానికి ఎందుకు ఒప్పుకుందో ట్రైలర్ లాంచ్ ఈవెంట్ లో అనుపమ చెప్పారు. అనుపమను తన తల్లి రోజూ నిద్ర లేవగానే దెయ్యంలా ఉన్నావంటుందట, అందుకే ఘోస్ట్ కథ చెప్పగానే ఓకే చెప్పేశానని సరదాగా చెప్పారు అనుపమ. కౌశిక్ కథ చెప్తున్నప్పుడే కథపై తనకు చాలా ఇంట్రెస్ట్ కలిగిందని, హెల్త్ బాలేకపోయినా మన సినిమా కదా అని కిష్కింధపురిని ప్రమోట్ చేయడానికి ఓపిక చేసుకుని మరీ ట్రైలర్ లాంచ్ ఈవెంట్ కు వచ్చినట్టు ఆమె తెలిపారు.

# ప్రపంచానికి కెన్యా ప్రకృతి దృశ్యాలు

## రాజమౌళి సినిమాపై ఆ దేశ మంత్రి వ్యాఖ్య

మహేశ్‌బాబు హీరోగా రాజమౌళి తెరకెక్కిస్తున్న చిత్రం 'ఎస్‌ఎస్‌ఎంబి29' (వర్కింగ్ -టైటిల్). భారీ బడ్జెట్‌తో ఈ సినిమా రూపొందుతున్న సంగతి తెలిసిందే. అదే స్థాయిలో విడుదల చేసేందుకు రాజమౌళి ప్లాన్ చేశారు. కెన్యాలో షూటింగ్ చేస్తున్న సందర్భంగా.. ఆ దేశ మంత్రి ముసాలియా ముదావాదిని మూవీ టీమ్ మర్యాదపూర్వకంగా కలిసింది. భేటీ అనంతరం ముఖ్యాంశాలను సోషల్ మీడియాలో అక్కడి మంత్రి పోస్టు చేశారు. రెండు దశాబ్దాలుగా రాజమౌళి సినీ ఇండస్ట్రీలో కొనసాగుతున్నారు. చాలా శక్తిమంతమైన కథనాలను, విజువల్స్‌ను, లోతైన సాంస్కృతిని ప్రపంచానికి చాటిచెప్పడంలో ఆయన ఎంతో ప్రసిద్ధి చెందారు. తూర్పు ఆఫ్రికా అంతటా పర్యటించిన అనంతరం 120 మందితో కూడిన రాజమౌళి టీమ్ కెన్యాను ఎంచుకుంది. మసాయి మరా మైదానాల నుంచి మొదలు సుందరమైన నైవాషా, ఐకానిక్ అంబోసెలి వంటి ప్రాంతాలు ఆసియాలోనే అతిపెద్ద చలనచిత్రంగా తెరకెక్కుతున్న మూవీలో భాగం కాబోతున్నాయి. 120 దేశాల్లో ఈ మూవీని విడుదల చేసేందుకు చిత్రబృందం ప్లాన్ చేస్తోంది. ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా 100 కోట్ల మందికిపైనే చేరువయ్యే అవకాశం ఉంది. కెన్యాలో షూటింగ్ చేయడం ఒకమైలురాయిగా నిలిచిపోతుంది. ప్రపంచ వేదికపై మా దేశ అందాలను, ఆతిథ్యాన్ని, సుందర దృశ్యాలను చూపడంలో ఈ సినిమా శక్తిమంతంగా పనిచేయనుంది. ఎస్‌ఎస్‌ఎంబీ 29 చిత్రంతో కెన్యా తన చరిత్రను ప్రపంచంతో పంచుకోవడానికి సిద్ధంగా ఉంది. ఈ విషయంలో గర్వంగా ఉంది అని ముసాలియా ముదావాది పేర్కొన్నారు. అమెజాన్ అడవుల నేపథ్యంలో సాగే ఈ కథలో పలువురు విదేశీ నటులు కనిపించనున్నారు. భారతీయ భాషలతో పాటు-, విదేశీ భాషల్లోనూ దీనిని అనువదించనున్నట్లు- ఇప్పటికే వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. భారతీయ చిత్ర పరిశ్రమలో ఇప్పటివరకూ చూడని సరికొత్త ప్రపంచాన్ని రాజమౌళి ఈ చిత్రంతో ఆవిష్కరించనున్నారని రచయిత విజయేంద్రప్రసాద్ గతంలో ఓ ఇంటర్వ్యూలో తెలిపారు.



Printed, Published and Owned by **SHAIK FAREED,** and Printed at Sunday Printing Press, 3-4297, SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006. and Published from 6-1-303, SIDDIPET, TELANGANA - 505528, Telangana State. Editor: **SHAIK FAREED.** RNI NO : **TGTEL/25/A1737** Email: netisakshinews@gmail.com. Phone No: 9119949944, 966605221

# తొగుట మండలంలో జిల్లా కలెక్టర్ హైమావతి పర్యటనలు



**నేటి సాక్షి తొగుట సెప్టెంబర్03 :** తొగుట మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ఓ పి రిజిస్టర్, అటెండెన్స్ రిజిస్టర్ వెరిఫై చేశారు. ఈరోజు 30 కి పైగా ఓపి ఉన్నారని రోజు ఆసుపత్రికి పేషంట్ లు తాకిడి బాగా ఉంటుందని మెడికల్ ఆఫీసర్ రాధా కృష్ణ కలెక్టర్ కి తెలిపారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాలని సీజనల్ వ్యాధులకు సంబంధించి చికిత్స తో పాటు ఇంటిలో దోమలు ఉండకుండా జాగ్రత్త చర్యలు తెలపాలని సూచించారు. ల్యాబ్ కి వెళ్ళి ఎన్ని రకాల పరీక్షలు నిర్వహిస్తున్నారు, టీ హబ్ కి పంపిన శాంపిల్స్ రిజల్ట్ గూర్చి ఆరా తీశారు. ఫీవర్ తగ్గని వారికి డెంగ్యూ ఇతరత్రా పరీక్షల కోసం టి హబ్ కి పంపిస్తున్నామని పంపిన మరుసటి రోజే రిజల్ట్స్ వస్తాయని ల్యాబ్ టెక్నీషియన్ కలెక్టర్ కి తెలిపారు. ఆయుష్ వైద్యాన్ని మె-రుగుపరచాలని ఆయుష్ డాక్టర్ నీ ఆదేశించారు. ఆసుపత్రి చుట్టూ శుభ్రం జిల్లా మొత్తం ఉద్యోగులతో మెగా ప్లాంటేషన్ డ్రైవ్ రోజు మొక్కలు నాటాలని అధికారులకు తెలిపారు. అనంతరం తొగుట మండలంలోనీ తుక్కపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మొదటి విడతలో పైలెట్ ప్రాజెక్ట్ కింద ఎంపికైన గ్రామ పంచాయతీ కావున ఇంటి నిర్మాణాలు దాదాపు స్లాబ్ లెవెల్ కి వచ్చాయని అధికారులు కలెక్టర్ కి తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లు లబ్ధిదారు మహమ్మద్ బుజీ ఇంటి నిర్మాణాన్ని పరిశీలిస్తూ పలు సూచనలు చేశారు. మరుగుదొడ్డి ఇంటి లోపల కాకుండా బయట నిర్మించుకోవాలని సూచించారు. 600 స్క్వేర్ ఫీట్ మాత్రం మించకుండా నిర్మించుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. మండలం లో కూడా 100% గ్రౌండింగ్ అయిన ఇండ్లు పూర్తి చేయించాలని అధికారులను ఆదేశించారు.కలెక్టర్ వెంట తహసీల్దార్ శ్రీకాంత్, ఏం పి ఓ శ్యామల తదితరులు ఉన్నారు.

# దేవాలయంలో గ్రిల్స్ ఏర్పాటుకు చర్యలు

- **నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలో సరస్వతీదేవి దేవాలయంలో గ్రిల్స్ ఏర్పాటుకు లక్ష రూపాయల చెక్కు అందజేత**
- **రాజ్ కుమార్ రెడ్డిని ఘనంగా సన్మానించిన నిర్వాహకులు.**



**నేటి సాక్షి,నారాయణపేట సెప్టెంబర్ 3 :** నారాయణపేట జిల్లా మరికల్ మండల కేంద్రంలోని శ్రీ సరస్వతీదేవి దేవాలయం చుట్టూ గ్రిల్స్ ఏర్పాటుకు భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి ఒక లక్ష రూపాయల చెక్కును బుధవారం దేవాలయ నిర్వాహకులకు అందజేశారు. ఈ సందర్భంగా దేవాలయ నిర్వాహకులు మాట్లాడుతూసరస్వతిదేవి దేవాలయాన్ని నిర్మాణం చేసుకున్నా, చుట్టూ గ్రిల్స్ లేకపోవడం వల్ల తరచూ దేవాలయంలోకి దుండగులు చొరబడి దొంతనాలకు పాల్పడ్డారని తెలిపారు. ఈ విషయాన్ని రాజ్ కుమార్ రెడ్డికి వివరించిన వెంటనే గ్రిల్స్ ఏర్పాటుకు లక్ష రూపాయలను అందజేయడం జరిగిందని వివరించారు. దీంతో పాటు దేవాలయంలో రాజ్ కుమార్ రెడ్డి సీసీ కెమెరాను ఏర్పాటు చేయించారని పేర్కొన్నారు. అంతకుముందు దేవాలయ నిర్వాహకులు శాలువతో రాజ్ కుమార్ రెడ్డిని ఘనంగా సన్మానించారు.గణపయ్యకు పూజలు చేసిన రాజ్ కుమార్ రెడ్డి వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మరికల్ మండల కేంద్రంలోని మరికల్ వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నెలకొల్పిన గణనాథుని మండపాన్ని భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కే రాజ్ కుమార్ రెడ్డి సందర్శించి స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మండప నిర్వాహకులు రాజ్ కుమార్ రెడ్డిని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ నిర్వాహకులు జైపాల్ , కృష్ణయ్య, హరీష్, సురేష్, మల్లేష్, రాములు, రఘు, శ్రీను, సత్యరెడ్డి, వినాయక మండప నిర్వాహకులు, ఫౌండేషన్ సభ్యులు రాఘవేందర్ గౌడ్, రామస్వామి, వెంకటరాం రెడ్డి, గొల్ల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే ప్రతిపాదనలు పరిశీలించండి

- **ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో రైల్వే సమస్యలపై సౌత్ సెంట్రల్ రైల్వే అధికారులకు ఎంపీ డీకే అరుణ కీలక సూచన**
- **సికింద్రాబాద్ రైల్ నిలయంలో తెలుగు రాష్ట్రాల ఎంపీలతో హైలెవల్ మీటింగ్**



**నేటి సాక్షి, దేవరకద్ర సెప్టెంబర్ 3 :** సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ ఆధ్వర్యంలో జోనల్ రైల్వే యూజర్స్ కన్సల్టెటివ్ కమిటీ (జెడ్ ఆర్ యు సి సి) సమావేశాన్ని బుధవారం సికింద్రాబాద్ రైల్ నిలయంలో తెలుగు రాష్ట్రాల ఎంపీలతో హై లెవెల్ సమావేశాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణమ్మ, మల్కాజ్ గిరి ఎంపీ ఈటెల రాజేందర్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా పరిధిలో, పార్లమెంట్ పరిధిలో ఉన్న ప్రధాన సమస్యలను సమావేశంలో ప్రస్తావించి అధికారుల దృష్టికి ఎంపీ డీకే అరుణమ్మ తీసుకెళ్లారు. వాటిలో ప్రధానంగా ఎంపీ. అరుణమ్మ ఇచ్చిన ప్రతిపాదనలపై సానుకూలంగా.బోర్డు పరిశీలన తర్వాత అమలు చేస్తామని వివరణ ఇచ్చారు. అలాగే పలు అంశాలను వారి దృష్టికి తీసుకెళ్లారు. కృష్ణా - వికారాబాద్ రైల్వే లైన్ పనుల్లో పురోగతి పై ఆరా తీశారు.త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే హైదరాబాద్ - కర్నూల్ వెళ్ళే హంద్రీ ఎక్స్ ప్రెస్ మలక్ పేటలో లో ఆపాలన్నారు.ప్రయాణికుల అభ్యర్థనను పరిగణలోకి తీసుకొని కాచిగూడ - రాయచూర్ వెళ్లే రైలు సమయాన్ని మరింత ముందు వచ్చేలా చూడాలని సూచించారు. దేవరకద్రలో ఆర్ యు బి కోసం ఇప్పటికే ప్రతిపాదనలు పంపించాము కాబట్టి దాని పురోగతి ఏంటి అని ప్రశ్నించారు. దానిని త్వరగా పూర్తి చేయాలన్నారు. అయినాపూర్ - చేగుంట వెళ్లే రూట్లో ఆర్ యు బి, మహబూబ్ నగర్ మోతి నగర్ తో పాటు చాలా చోట్ల ఆర్ యు బి లలో నీళ్లు నిండుతున్నాయి కాబట్టి వాటి సమస్యను త్వరగా పరిష్కరించాలన్నారు. చటాన్ పల్లి ఫ్లై ఓవర్ ఎందుకు ఆలస్యం అవుతుందన్నారు. నిర్మాణం పనులలో పురోగతి ఏంటి అని అడిగి తెలుసుకున్నారు.దేవరకద్ర, కౌకుంట్ల, మహబూబ్ నగర్ లోని మోతినగర్, రైల్వే గేట్, జడ్చర్ల, మక్తల్ పరిధిలో వద్ద ఆర్ యు బి, ఆర్ఓబి ల నిర్మాణాలు, పురోగతిల పై ఆరా తీశారు. త్వరితగతిన వాటిని పూర్తి చేయాలని సూచించారు.మక్తల్ నియోజకవర్గం కృష్ణ రైల్వే స్టేషన్ లో (చెన్నై - ముంబై (ఎస్ పి ఎఫ్) ట్రైన్ ఆపాలని ప్రతి పాదాలను అధికారులు పరిశీలిస్తు న్నామన్నారు. కురునర్తి స్టేషన్ లో ప్లాట్ ఫామ్స్ పెంచాలని ఎంపీ సూచించారు.తాండూర్ - మహబూబ్ నగర్ కనెక్టివిటీలో భాగంగా కొత్త రైల్వే లైన్ కోసం సర్వే చేయాలన్నారు. అలాగే గద్వాల - డోర్నకల్ రైల్వే ఫైనల్ లొకేషన్ సర్వే ప్రోగతి ఏంటి అడిగి తెలుసుకున్నారు. (డి పీ ఆర్ బోర్డు పరిశీలనలో ఉన్నట్లు అధికారులు తెలిపారు.) ఎం ఎం టి ఎస్ ట్రైన్ లను ఉందానగర్ నుంచి షాద్ నగర్ వరకు పెంచాలన్నారు. సభర్బన్ పరిధిలోకి షాద్ నగర్ రానందున ఎక్స్టెండ్ చేయలేకపోతున్నట్లు అధికారులు వివరణ ఇచ్చారు. మహబూబ్ నగర్ నుంచి కర్నూల్ వెళ్ళడానికి మధ్యాహ్నం తర్వాత కొత్త రైలు వేయాలి (డబ్లింగ్ పనులు అవుతున్నందున సాధ్యపడటం లేదని అధికారులు వివరణ ఇచ్చారు.వనపర్తి రోడ్ రైల్వే స్టేషన్ లో కాచి గూడా చెంగల్ పట్టు %ఆ% కాచిగూడ - పుదుచ్చేరితో పాటు మరికొన్ని సూపర్ ఫాస్ట్ రైళ్లు ఆపాలి ( ఈ ప్రతి పాదనలు బోర్డు పరిశీలనలో ఉన్నట్లు అధికారులు వివరణ ఇచ్చారు.గద్వాల పరిధిలోకి సంబంధించి గద్వాలలో వందేభారత్ ట్రైన్ ఆపాలన్నారు. దీనికి సంబంధిత అధికారులు సానుకూలంగా స్పందించారు.ఈ విషయంలో త్వరలో చర్యలు తీసుకుంటామని అధికారులు ఎంపీకి వివరణ ఇచ్చారు. జైపూర్ - మైసూర్ ట్రైన్ ను గద్వాల స్టేషన్ లో ఆపాలని ఎంపీ సూచించారు. గద్వాల రైల్వే స్టేషన్ పరిధిలో ఉన్న 112 ఎకరాల స్థలం ఖాళీగా ఉంటోంది,దానిని వినియోగంలోకి తీసుకొస్తూ.. రైల్వే కొత్త క్వార్టర్స్, ఇతర నిర్మాణాలు చేపట్టాలన్నారు. అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద గద్వాల రైల్వే స్టేషన్ లో విఐపి లాంజ్ ఏర్పాటు చేయాలని ఎంపీ సూచించారు. గద్వాల రాయచూర్ ట్రైన్ సమయాన్ని పెంచాలని రైల్వే అధికారులకు ఎంపీ డీకే అరుణమ్మ సూచించారు.

# భవిత సెంటర్ కు శంకుస్థాపన

**మరికల్ మండల ఎంఈఓ కరీముల్లా**



**నేటి సాక్షి నారాయణపేట, సెప్టెంబర్ 03:** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో ప్రభుత్వ భవిత సెంటర్ ను మహమ్మద్ కరిముల్లా ఆధ్వర్యంలో శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం స్థానిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భవిత సెంటర్ కు రూ, ఎనిమిది లక్షలు మంజూరు అయ్యాయని ఆయన వివరించారు. ఇట్టి భవిత సెంటర్ భవన నిర్మాణ పనులను మూడు నెలల్లో పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. ఇట్టి కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాంరెడ్డి, పంచాయతీరాజ్ శాఖ అధికారి ఏఈ రఘునందన్, ఉపాధ్యాయుడు హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# మహర్షి మిశ్వామిత్ర ఆధ్వర్యంలో అన్నదానం

**పూజలకు హాజరైన రాజ్ కుమార్ రెడ్డి**



**నేటి సాక్షి,నారాయణపేట, సెప్టెంబర్ 3 :** నారాయణపేట జిల్లా కేంద్రంలోని బాపునగర్ చౌరస్తాలో మహర్షి విశ్వామిత్ర ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో బుధవారం భీష్మరాజ్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జరిగిన అన్నదానంలో రాజ్ కుమార్ రెడ్డి పాల్గొని భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో మహర్షి మిశ్వామిత్ర సభ్యులు, ఫౌండేషన్ సభ్యులు గడ్డం తిప్పన్న, హన్మంతు ముదిరాజ్, రాఘవేందర్ గౌడ్, నర్సింహ, ఎం.సంతోష్, అశోక్, వై.సంతోష్, నందుకుమార్, రాజప్ప గౌడ్, నాగురావు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# యాదవ నగర్ లో సిసి రోడ్లు డ్రైనేజీ ల నిర్మాణం చేపట్టాలి



**నేటి సాక్షి,నారాయణపేట, సెప్టెంబర్ 3 :** పేట జిల్లాలోని దామరగిద్ద మండల కేంద్రంలోని 5వ వార్డు యాదవ (గొల్ల)గేరిలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గోపాల్,జిల్లా కమిటీ సభ్యులు జోషి ఆద్వర్యంలో సిపియం బృందం స్థానిక సమస్యలపై సర్వే చేసారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల కేంద్రంలో యాదవ వార్డు5 లో ని వీధి రోడ్లు ,మురికి కాల్వల సమస్యలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.ఎన్నికల సందర్భంగా నాయకులు మేం అధికారంలోకి రాగానే వార్డులో రోడ్డు,మురికి కాల్వల నిర్మాణం తప్పకుండా చేపడుతామని అమాయక ప్రజలను నమ్మించి ఓట్లేసుకొని మోసం చేస్తున్నారని అన్నారు. వర్షాకాలం మురికి నీటి వల్ల దోమలు, ఈగల నుండి మలేరియా,టైఫాయిడ్ జ్వరాల బారిన పడి ప్రజలు రోగాల బారిన పడుతున్న అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శించారు.వార్డులో ఇరుకు రోడ్ల వల్ల ఎద్దుల బండ్లు, ట్రాక్టర్ లు రాలేక మెయిన్ రోడ్డునుండి పంట గింజలు ,ఇంటి నిర్మాణం కోసం ఇసుక,కంకర మోసుకోవాల్సి వస్తుందని అన్నారు. వార్డులో అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేసారు.కార్యక్రమంలో సిపియం గ్రామ కార్యదర్శి కనకప్ప, మహేష్,ఉసేనప్ప, చంద్రశేకర్, దేవందర్,శ్రీనివాస్, గోవింద్, శ్రీను, చౌడప్ప, తదితరులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



# యువత ఆదునిక సాంకేతికతను సద్వినియోగం చేసుకోవాలి

## రాష్ట్ర కార్మిక, ఉపాధి శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి.



**నేటి సాక్షి వికారాబాద్ :** వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం హకీంపేట పరిసరాల్లో నూతనంగా నిర్మించే అధునాతన సాంకేతిక కేంద్రానికి మంత్రి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... దేశంలో ఎక్కడలేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం యువతకు ఉపాధి కల్పించాలన్న సదుద్దేశంతో ఏటీసీలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 4000 కోట్ల రూపాయలతో ఏటీసీ, ఐటిఐ లను బలోపేతం చేయడానికి ప్రభుత్వం ఒక మంచి నిర్ణయం తీసుకుందని ఆయన అన్నారు. 7 కోట్ల 20 లక్షల వ్యయంతో హాకీంపేటలో చేపట్టే ఆధునాతన సాంకేతిక కేంద్రం ద్వారా యువత భవిష్యత్తును మార్చే విధంగా ఉంటుందని ఆయన అన్నారు. భవన నిర్మాణమే కాకుండా అధునాతన యంత్రాల కొనుగోలు కోసం 36 కోట్ల రూపాయలను వెచ్చించడం జరుగుతుందని మంత్రి తెలిపారు. ముఖ్యంగా గ్రామీణ యువతకు అందుబాటులో ఉండే విధ గా ఏటీసీలను ఏర్పాటు చేయడం జరుగుతుందని మంత్రి అన్నారు. యువత సాంకేతిక రంగాల్లో తమ నైపుణ్యాన్ని పెంచుకుంటూ ఉపాధి పొందాలని మంత్రి పిలుపునిచ్చారు. యువత సాంఘిక రంగాన్ని మంది పుచ్చుకున్నట్లయితే ఉద్యోగాలు పొందడం చాలా సులభం అని మంత్రి అన్నారు. అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని యువతను ప్రోత్సహిస్తూ ఏటిసిల్లో చేరే విధంగా చూడాలని మంత్రి సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో నిరుద్యోగ య-ువత ప్రభుత్వం తీసుకొచ్చిన ఇటువంటి మంచి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంచి తెలిపారు. భూమి పూజ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి, అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, తాండూర్ సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, కడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ రాజేశ్వర్ రెడ్డి, ఇండస్ట్రీస్ జోనల్ మేనేజర్ కవిత, ఏటిసి ప్రిన్సిపల్ కన్వీనర్ నరేంద్రబాబు, ఏటీసీ ప్రిన్సిపల్ శ్యాంసుందర్ , తహసిల్దార్ కిషన్ లతో పాటు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చేగు వేరా యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



**నేటి సాక్షి మహబూబాబా ద్ నర్సింహులపేట( బి. ఆర్. నాయక్ )సెప్టెంబర్ 3 :** మహబూబాబా ద్ జిల్లా నరసింహుల పేట లో పెద్ద నాగారం స్టేజి యూత్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు అనంతరం పెద్ద నాగారం స్టేజి యూత్ సభ్యులు కొమ్ము రఫీ మాట్లాడుతూ అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న ఈ కార్యక్రమంలో కొమ్ము మహేందర్ ఉపేందర్ ఉమేష్ శ్రీనివాస్ మహేష్ సాయి కుమార్ ప్రకాష్ రాజు పాల్గొని అన్నదాన కార్యక్రమం విజయవంతం చేశారు

వెంకటముని భౌతికాయానికి నివాళులర్పించిన తెలుగు తమ్ముళ్లు

# వెంకటముని దహనసంస్కరణలకు గాను 5,116/- , విరాళం



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** గంగాధర నెల్లూరు నియోజకవర్గంలో వెదురుకుప్పం మండలం తిరుమలయ్య పల్లి పంచాయతీ రెడ్డెపల్లి దళితవాడ గ్రామంలో మాజీ సర్పంచ్ మొగిలయ్య తండ్రి వెంకట ముని భౌతికాయానికి నివాళి అర్పించిన వారిలో నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు గురుసాల కిషన్ చంద్ నియోజకవర్గ వాణిజ్య విభాగ అధ్యక్షులు బర్దే చాణుక్య ప్రతాప్ నియోజకవర్గం బిసి సెల్ అధ్యక్షులు శివరాం యాదవ్ మల్లికార్జున యాదవ్ గ్రామ కమిటీ అధ్యక్షులు లోకనాథ్ రెడ్డి, సీనియర్ నాయకులు మురుగయ్య , బోయ జయచంద్ర, యువనాయకులు తాతిరెడ్డి గుణశేఖర్ రెడ్డి , సుధాకర్. ఈ సందర్భంగా తాతిరెడ్డి గుణశేఖర్ రెడ్డి, వెంకటముని దహన సంస్కరణలకు ₹5,116/- , విరాళంగా ఇచ్చారు.

# నారాయణపేట లో విద్యుత్ అంతరాయం

**ఉదయం 9 నుండి సాయంత్రం 4 గంటల వరకు.**

**పేట విద్యుత్ శాఖ ఏఈ మహేష్ గౌడ్....**



**నేటి సాక్షి, నారాయణపేట, సెప్టెంబర్ 03 :** నారాయణపేట జిల్లా కేంద్రంలో గురువారం ఉదయం తొమ్మిది గంటల నుండి యంత్రం నాలుగు గంటల వరకు జిల్లా కేంద్రంలో ట్రీ కటింగ్ మరియు గణేష్ నిమజ్జనం సందర్భంగా మున్సిపల్ శాఖ తరఫున ప్రతి విద్యుత్తు స్తంభానికి విద్యుత్ ప్లగ్ లు అమర్చుతున్నందున విద్యుత్ అంతరాయం ఉంటుందని పట్టణ విద్యుత్ శాఖ ఏఈ మహేష్ గౌడ్ ఓ ప్రకటనలో తెలిపారు. 33/11 కె.వి. ఉప కేంద్రంలో ఉన్న సివిల్ లైన్, చిల్డ్రన్ హాస్పిటల్, వీ.ఐ.పి. ఫీడర్, యాదగిరి రోడ్డు , సత్యసాయి ఫీడర్ లలో తీగల వెంబడి ఉన్న ట్రీ కటింగ్ చేయనున్నందున పట్టణంలో విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ తెలిపారు. కావున ప్రజలు, వ్యాపారస్తులు ఈ అంతరాయానికి సహకరించాలని ఏఈ కోరారు.

# ఉత్తమ జిల్లా ప్రధానోపాధ్యాయుడు గా రామయ్య



**నేటి సాక్షి,గన్నేరువరం, (బుర్ర అంజయ్య గౌడ్) :** గన్నేరువరం మండల కేంద్రములో జిల్లా పరిషత్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు గా పనిచేస్తున్న ఎం ఈ ఓ కె రామయ్య బుధవారం ఉత్తమ ప్రధానోపాధ్యాయుడు గా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. మండలం లోని ప్రధానోపాధ్యాయులు, ఉపాద్యాయులు, విద్యార్థులు, తదితరులు అభినందనలు తెలిపారు.

# ఉత్తమ్ కు మల్లన్న సాగర్ జలాలు కనిపించడం లేవా !



- కాళేశ్వరం ప్రాజెక్టు విజయానికి మల్లన్నసాగర్ ప్రాజెక్టు సజీవ సాక్ష్యం
- కాళేశ్వరం పై కాంగ్రెస్ కుట్రలను ప్రజా కోర్టులోనే తేల్చుకుంటాం
- అపర భగీరతుడు కెసిఆర్ కు గోదావరి జాలలతో జలాభిషేకం
- మల్లన్న సాగర్ లో మర్మోగిన జై హెూ కెసిఆర్ నినాదాలు
- దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి



**నేటి సాక్షి తొగుట సెప్టెంబర్ 3 :** తొగుట తెలంగాణ ప్రజల కరువును తీర్చే కాళేశ్వరం పై కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని కుట్రలు చేసినా భయపడేది లేదని ప్రజా కోర్టులోనే తేల్చుకుంటామని దుబ్బాక ఎమ్మెల్యే, సిద్దిపేట జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొత్త ప్రభాకర్ రెడ్డి స్పష్టం చేశారు. కాళేశ్వరం పై కాంగ్రెస్ కుట్రలను నిరసిస్తూ కేసీఆర్ కి మద్దతుగా సిద్దిపేట జిల్లా తొగట మండలంలోని మల్లన్న సాగర్ లో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అధ్యక్షతన, మండల పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి ఆధ్వర్యంలో గులాబీ శ్రేణులతో కలిసి కెసిఆర్ తీసుకొచ్చిన గోదావరి జలాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆ నీటితోనే తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు ల చిత్రపటానికి జలాభిషేకం కార్యక్రమం నిర్వహించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టు అంటే కేవలం మేడిగడ్డ మాత్రమే కాదని ఎన్నో ప్రాజెక్టులు బ్యారేజీలు పంపు హౌస్ లు, కాలువలు, సబ్ స్టేషన్ లు, భూ సేకరణ ఆర్ అండ్ ఆర్ తదితర కార్యక్రమములు ఉంటాయన్నారు..94 వేల కోట్లతో కాళేశ్వరం ప్రాజెక్టు పూ-ర్తయితే మేడిగడ్డ ప్రాజెక్టు కేవలం నాలుగు వేల కోట్లతో పూర్తి చేయడం జరిగిందన్నారు మీరు గడ్డకు సంబంధించి రెండు పిల్లలకు కృంగితే మొత్తం లక్ష కోట్ల అవినీతి జరిగిందని చెప్పడం సిగ్గుచేటన్నారు. గత నాలుగైదు ఏళ్లుగా మల్లన్న సాగర్ నుంచి గోదావరి జలాలు ఉమ్మడి మెదక్ జిల్లా నల్గొండ, సిరిసిల్లా జిల్లాలకు వెళ్తుండగా ఒక ఎకరానికి నీళ్లు రాలేవని మాట్లాడిన ఉత్తమ్ కుమార్ రెడ్డి ఉత్తమంత్రిగా మిగిలిపోయాడన్నారు భారీ నీటిపారుదల శాఖ మంత్రిగా ఉండి ఒక్కసారైనా సిద్ధిపేటకు వచ్చావా, జిల్లాకు సంబంధించిన నీటిపారుదల వ్యవస్థల మీద సమీక్ష నిర్వహించావా అని ఆయన ప్రశ్నించారు.. ఎల్లంపల్లి నుండి నంది మేడారం గాయత్రి అన్నపూర్ణ రంగనాయక సాగర్ మల్లన్న సాగర్ కొండపోచమ్మ సాగర్ లకు గోదావరి జిల్లాలు పొంగిపొర్లుతుంటే కాంగ్రెస్ నాయకులకు కళ్ళు కనిపిస్తలేవా అని ఆయన ప్రశ్నించారు.. కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి అంటున్న కాంగ్రెస్ మంత్రి కాళేశ్వరం ప్రాజెక్టులో నాడు, నేడు ఎలా పనులు నిర్వహిస్తున్నాడని ఆయన ప్రశ్నించారు..మేడిగడ్డ పిల్లర్లకు కు మరమ్మత్తులు చేయాలని ఎన్డీఎస్ ఏ రిపోర్టు ఇవ్వగా రేవంత్ సర్కార్ బుట్ట దాఖలు చేయడం జరిగిందన్నారు.. గతంలో కాంగ్రెస్ సర్కార్ హయాంలో నిర్మించిన సింగూరు, కడెం, ఎల్లంపల్లి, పోలవరం, పులిచింతల, దేవాదుల ఎత్తిపోతల ప్రాజెక్టు లలో కట్టలు, గేట్లు కొట్టుకపోవడం,, పైపులు పటాకుల్లా ఫేలి పోవడం జరగలేదా, మరి వాటిపై ఎందుకు కమీషన్ లు, విచారణ లు చేయలేదని ఆయన ప్రశ్నించారు.. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా కేసీఆర్ కు ఎక్కడ పేరు వస్తుందోనని రేవంత్ సర్కార్ కుట్రలు పన్నుతున్నట్లు తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారన్నారు.. కాళేశ్వరం ప్రాజెక్టు విజయవంతం అయిందన్న దానికి మల్లన్న సాగరే సాక్షిగా నిలుస్తుందన్నారు. మల్లన్న సాగర్ ద్వారా దుబ్బాక నియోజకవర్గం లోని కూడ వెల్లి తోపాటు చెరువుకుంటలకు ఎంతో మేలు జరిగిందని ఆయన తెలిపారు కాలేశ్వరంపై వేసిన గోష్ కమిషన్ కాదని కాంగ్రెస్ కమిషన్ అన్నారు..మీరు ఎన్ని కుట్రలు చేసినా ఎన్ని సీబీఐ విచారణ లు చేసినా కేసీఆర్ ను ఏమీ చేయలేరని కడిగిన ముత్యంలా బయటకు వస్తాడన్నారు.. నీళ్లిచ్చిన కెసిఆర్ ను తెలంగాణ ప్రజలు దేవునిగా కొలుస్తారని, ఎన్ని కష్టాలు వచ్చినా గుండెల్లో పెట్టుకొని కాపాడుకుంటారన్నారు.. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తుక్కు తుక్కు కావడం ఖాయమని, 2028లో సీఎం కేసీఆర్ కావడం ఖాయమన్నారు. కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు చెరుకు లక్ష్మారెడ్డి సొసైటీ చైర్మన్ కే హరికృష్ణారెడ్డి,సీనియర్ నాయకులు భోంపల్లి మనోహర రావు, రాజమౌళి పంతులు, వెంకటనర్సింహా రెడ్డి, రవీందర్ రెడ్డి, రాజిరెడ్డి, బాసిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, చిలువేరు మల్లారెడ్డి, దోమల కొమురయ్య, వేల్పుల స్వామి, శ్రీనివాస్ గౌడ్, కృష్ణా రెడ్డి, వంశీ కృష్ణా గౌడ్, నారాయణ రెడ్డి, వెంకటేశ్వరశర్మ, రహీం, తోట అంజిరెడ్డి, జీడిపల్లి రవి, బాణాల శ్రీనివాస్, లింగం, శేఖర్ గౌడ్, యాదగిరి, బోధనం కనకయ్య, ,, కంది రాంరెడ్డి, కొమ్ము శరత్, అరుణ్ కుమార్ ల తో పాటు నియోజకవర్గం లోని ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు

# వికలాంగుల సభను విజయవంతం చేద్దాం

- ఈనెల 8న కందుకూరు మండల కేంద్రంలో బహిరంగ సభ మహేశ్వరం మండల అధ్యక్షుడు ఎర్ర గణేష్ మాదిగ



**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 03:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం గంగారం గ్రామంలో.. మహేశ్వరం మండల అధ్యక్షులు ఎర్ర గణేష్ మాదిగ మాట్లాడుతూ.. ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో వృద్దులు వితంతువులు వికలాంగుల సమావేశం నిర్వహించడం జరిగింది దీనికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ మహేశ్వర మండల ఇన్చార్జి బక్కని రవి మాదిగ మాట్లాడుతూ సెప్టెంబర్ 8 తేదీ కందుకూరు మండలానికి పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ రావడం జరుగుతుంది వికలాంగుల పెన్షన్ 4000 నుండి 6000 పెంచాలని డిమాండ్ వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళల. గీత కార్మికులు .బీడీ కార్మికులు. చేనేత పెన్షన్లన్నీ 2000 రూపాయల నుండి 4000 రూపాయలు పెంచాలని డిమాండ్ మహేశ్వర నియోజకవర్గ సదస్సును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు మండలంలో ఉన్న అన్ని గ్రామాల నుంచి వికలాంగులను వృద్ధులను వితంతులను అందర్నీ పెద్ద ఎత్తున తరలించి విధవంతం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు గ్రామ శాఖ అధ్యక్షులు రాయికుంట గణేష్ మాదిగ ఉపాధ్యక్షులు ఆదిరాల భారత్ మాదిగ యాదమ్మ, వెంకటమ్మ, నరసమ్మ, సుశీల, పద్మ, తదితరులు పాల్గొన్నారు


# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..

గురువారం
4 సెప్టెంబర్ 2025




# వైద్యులు లేక ఇబ్బందులు పడుతున్న పేద ప్రజలు






- పట్టించుకోని అధికారులు...
- ప్రజలకు ఆశ కలిగించి తిరిగి నిరాశ చూపడం ఎందుకు?
- నాదర్గుల్ ప్రభుత్వ హోమియో వైద్యశాల దుస్థితి %-% వైద్యులు లేని ఆసుపత్రి, ఇబ్బందులు పడుతున్న ప్రజలు

**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 03 :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం, బాలాపూర్ మండలం, బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నాదర్గుల్ ప్రభుత్వ హోమియో వైద్యశాల గత మూడు నెలలుగా వైద్యులే లేని శూన్యావస్థలో ఉంది. ప్రతిరోజూ 80%-%100 మంది వరకు రోగులు ఈ ఆసుపత్రికి చేరుకుంటున్నా, వారికి చికిత్స అందించే హోమియోపతి వైద్యులు అందుబాటులో లేరు. అదనంగా, మందులు ఇవ్వాల్సిన మెడిసినిస్ట్ సిబ్బంది కూడా తరచూ గైర్హాజరు అవ్వడం వల్ల, ప్రభుత్వ వైద్యసేవల కోసం ఆశపడి వచ్చే ప్రజలు తిరిగి నిరాశతో వెళ్ళిపోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రజలు ఆగ్రహంతో ప్రశ్నిస్తున్నారు "డాక్టర్లు లేని ఆసుపత్రి ప్రజలకు ఏమి ఉపయోగం? ప్రజలకు ఆశ కలిగించి, తిరిగి నిరాశపరచడం ఎందుకు?" డిమాండ్లు ఖాళీగా ఉన్న వైద్యుల పదవులను తక్షణమే భర్తీ చేయాలి. మెడిసినిస్ట్ సిబ్బంది క్రమబద్ధంగా హాజరు అవ్వేలా చర్యలు తీసుకోవాలి. ఆసుపత్రిని పూర్తిస్థాయిలో సిబ్బందితో నింపి, ప్రజలకు సరైన వైద్యసేవలు అందేలా చూడాలి. ఇంత దారుణమైన నిర్లక్ష్యం కొనసాగితే, ప్రజలు ఆందోళనకు దిగక తప్పదు. అధికారులు కళ్ళు తెరచి వెంటనే చర్యలు తీసుకోవాలని మేము గట్టిగా డిమాండ్ చేస్తున్నాము.

# శాంతియుతంగా గణేష్ ఉత్సవాలు నిర్వహించుకోవాలి

## పేట డీఎస్పీ నల్లపు లింగయ్య.

**నేటి సాక్షి నారాయణపేట సెప్టెంబర్ 3 :** నారాయణపేట జిల్లా కేంద్రంలోని లైన్ వాడ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మహా గణనాథుడునీ డీఎస్పీ నల్లపు లింగయ్య దర్శించుకున్నారు. అనంతరం ఆర్గనైజర్స్ కి భద్రతాపరమైన సూచనలు చేశారు. ఈ సందర్భంగా డిఎస్పి గారు మాట్లాడుతూ... గణేష్ మండపాల వద్ద తప్పకుండా ఆర్గనైజర్స్ అప్రమత్తంగా ఉండాలనీ, పోలీస్ లు పాయింట్ బుక్స్ తనిఖీ వచ్చినప్పుడు వారికి సహకరించాలని, అలాగే మండపాల దగ్గర దొంగతనాలు జరగకుండా చూసుకోవాలని, సాయంత్రం వేళ గణేష్ లను వీక్షించడానికి వచ్చే సమయంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని, మండపాల దగ్గర వచ్చే మహిళ ల పట్ల గౌరవంతో ఉండాలని తెలిపారు. గణేష్ విగ్రహాల వద్ద శోభయాత్ర వద్ద డిజెలను నిషేధించడం జరిగిందని ఎవరు పెట్టరాదని సూచించారు. రాత్రి 10 గంటల తర్వాత సౌండ్ బాక్స్ లు బంద్ చేయాలని, చుట్టుపక్కల కాలనీ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండాలని మంటప నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. గణేష్ ఉత్సవాలను ప్రజలంతా సంతోషంగా, శాంతియుతంగా నిర్వహించుకోవాలని తెలిపారు.



# మహేశ్వరం గడ్డ సబితమ్మ అడ్డ

## మహేశ్వరంలో బిజెపి పార్టీకి షాక్ ఇచ్చిన కార్యకర్తలు



- బిజెపి పార్టీకి షాక్ ఇచ్చి బిఆర్ఎస్ పార్టీలో చేరిన పెద్దపులినాగారం గ్రామ బిజెపి నాయకులు,కార్యకర్తలు..
- బిజెపి నాయకులు,కార్యకర్తలను బిఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన సబితా ఇంద్రారెడ్డి

**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 03:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల పరిధిలోని పెద్దపులినాగారం గ్రామానికి చెందిన బీజేపీ పార్టీ యువనాయకులు, కార్యకర్తలు 44 మంది పిఎసిఎస్ చైర్మన్ మంచే పాండు యాదవ్, మాజీ సర్పంచ్ బండారు లావణ్య లింగం యూత్ అధ్యక్షుడు మంచే పవన్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన జాయినింగ్ కార్యక్రమంలో మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి బిఆర్ఎస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# గణపయ్య సేవలో కొండా విశ్వేశ్వర్ రెడ్డి,సివి ఆనంద్,శ్రీరాములు

**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 03:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని బాలాపూర్ గ్రామంలో ప్రపంచ ప్రసిద్ధిగాంచిన మహా గణనాథుడిని చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు,బిజెపి పార్లమెంట్ విప్ కొండా విశ్వేశ్వర్ రెడ్డి,హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సివి ఆనంద్,రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్,మహేశ్వరం నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములుతో కలిసి దర్శించుకుని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షులు కళ్లెం నిరంజన్ రెడ్డి ఉత్సవ కమిటీ సభ్యులందరితో కలిసి ఘనంగా సత్కరించి మహా ప్రసాదాన్ని అందించారు. అనంతరం కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఆ మహా గణనాథుడి ఆశీస్సులు తెలంగాణ ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి రావినూతల శశిధర్,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొలన్ శంకర్ రెడ్డి,రాష్ట్ర నాయకులు,జిల్లా నాయకులు,బిజెపి బడంగ్ పేట్ మరియు మీర్ పేట్ కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు,భాగ్యనగర్ గణేశ ఉత్సవ సమితి సభ్యులు, మాజీ కార్పొరేటర్లు మరియు సంగ్ పరివార్ నాయకులు పాల్గొన్నారు.



# మార్కండేయ ఆలయం లో ఘనంగా కుంకుమ పూజలు



**నేటిసాక్షి (కె గంగాధర్)పెగడపల్లి :** వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా బతికేపల్లి గ్రామంలోని భక్త మార్కండేయ ఆలయంలో పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో భక్తి శ్రద్ధలతో మహిళలచే కుంకుమ పూజలు జరిపించారు. ఆలయ అర్చకులు నాగరాజు మహేంద్ర చార్య అధ్వర్యంలో విఘ్నేశ్వరుడికి ఘనంగా పూజలు నిర్వహించి పండితులచే వేద మంత్రాల మధ్య కుంకుమార్చన చేశారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సేవా సంఘం అధ్యక్షుడు ఎలగొండ వెంకట రమణ,కార్యవర్గ సభ్యులు జుంజురు గంగ రాజేశం,తుమ్మ సత్తన్న, నల్ల మహేష్,పెంట శేఖర్, కోమాకుల రమేష్, కుల పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

# గణపతి నవరాత్రి ఉత్సవాలు

## మేకల వెంకట్రాంరెడ్డి రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ



**నేటి సాక్షి ఉప్పల్ సెప్టెంబర్ 3 :** గణేష్ నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా ఉప్పల్ భగాయత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉప్పల్ భగాయత్ హెచ్ఎండిఏ లేఔట్ కమ్యూనిటీ హాల్ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన వినాయకుని మండపం వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ప్రత్యేక పూజ కార్యక్రమం లో ఉప్పల్ నియోజకవర్గ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి ఉప్పల్ ట్రాఫిక్ సిఐ నాగరాజు సిఐ నాయక్ వాటర్ వర్క్స్ జిఎం సంతోష్ డీజీఎం రజనీకాంత్ రెడ్డి మేనేజర్ సత్యనారాయణ బిఆర్ఎస్ పార్టీనాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు గణేష్ మండపం సందర్శించి స్వామి వారిని దర్శించుకున్నారు అనంతరం మేకల వెంకట్రామిరెడ్డి (రాజ్యలక్ష్మి థియేటర్) వారి ఆధ్వర్యంలో నిర్వహించిన మహా అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఉప్పల్ భగాయత్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, బాగాయత్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, కాలనీవాసులు, మహిళలు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# కుంకుమ పూజ, దీపాలంకరణ



**నేటిసాక్షి ప్రతినిధి చందుర్తి (సతీష్) :** వినాయక ఉత్సవ సమితి ఆధ్వర్యంలో చందుర్తి మండలం లింగంపేట గ్రామంలో బుధవారం పెద్ద ఎత్తున మహిళలు కుంకుమ పూజ మరియు దీపాలంకరణ చేసి స్వామి వారి ఆశీస్సులు తీసుకున్నారు. వినాయక మండపం వద్ద కమటం లక్ష్మీరాజం, శ్రీనివాస్ – గౌతమి ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వినాయక ఉత్సవ సమితి సభ్యులు భక్తులు పాల్గొన్నారు .

# విద్యుత్ షాక్‌తో రైతు మృతి

**నేటి సాక్షి - ఎండపల్లి :** జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం మారేడుపల్లి గ్రామ శివారులో దుర్ఘటన చోటుచేసుకుంది. పొలంలో పని చేస్తూ రైతు లింగయ్య (55) విద్యుత్ షాక్‌కు గురై మృతిచెందాడు. స్థానిక సమాచారం మేరకు.. లింగయ్య తన వ్యవసాయ క్షేత్రంలో పంటకు నీరు వదులుతున్న సమయంలో ఈ ప్రమాదం జరిగింది. ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు వెతికారు. అనంతరం పొలంలో ఆయన మృతదేహాన్ని కనుగొన్నారు. రైతు మృతిచెందిన వార్త గ్రామంలో విషాదాన్ని నింపింది. కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమయ్యారు. సంఘటనా స్థలానికి వెళ్లిన పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
10
గురువారం
4 సెప్టెంబర్2025

# గ్రామపంచాయతి కార్యదర్శుల పద్దోన్నతులకు ఆమోదం




**నేటి సాక్షి - జగిత్యాల ( రాధారపు నర్సయ్య ) :** తెలంగాణ గ్రామీణ పరిపాలనలో కీలకంగా ఉన్న పంచాయతీ కార్యదర్శుల పద్దోన్నతుల కోసం ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. గ్రామీణ అభివృద్ధికి బలమైన పునాది వేయాలన్న సంకల్పంతో క్యాడర్ స్ట్రెంగ్త్‌ను గ్రేడింగ్ చేసి, అనేక సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న సెక్రటరీలకు న్యాయం చేస్తూ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.

### పదోన్నతుల వల్ల గ్రామీణ పాలనలో స్థిరత్వం

ఈ పద్దోన్నతుల వల్ల గ్రామీణ పాలనలో స్థిరత్వం రావడంతో పాటు, కార్యదర్శుల్లో పని ఉత్సాహం పెరిగే అవకాశం ఉందని భావిస్తున్నారు. ఇంతకాలం పదోన్నతుల కోసం ఎదురుచూస్తూ నిరాశ చెందిన సెక్రటరీలు ఇప్పుడు కొత్త ఉత్సాహంతో గ్రామాల అభివృద్ధి పనుల్లో నిమగ్నమవుతారని నాయకులు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీ కార్యదర్శుల సమస్యల పరిష్కారం కోసం సుదీర్ఘంగా పోరాడిన తెలంగాణ పంచాయతీ సెక్రటరీల అసోసియేషన్ (టిపిఎస్ఎ) నేతలు ప్రభుత్వ నిర్ణయంపై హర్షం వ్యక్తం చేశారు. ఈ పోరాటంలో అనేక చర్చలు, ప్రతిపాదనలు, సమావేశాలు జరిగినప్పటికీ చివరికి ప్రభుత్వం చూపిన చొరవతో ఫలితం లభించిందని తెలిపారు. 'పంచాయతీ సెక్రటరీల పద్దోన్నతులపై ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం చారిత్రాత్మకమైంది. ఇది మా సేవలకు సరైన గుర్తింపు'ని టీఎస్‌పీఎస్ఏ రాష్ట్ర అధ్యక్షుడు పి.మధుసూదన్ ఆనందం వ్యక్తం చేశారు.

# భవన నిర్మాణ కార్మికుల మహాసభలు విజయవంతం చేయండి



**నేటి సాక్షి, కరీంనగర్:** కరీంనగర్ టవర్ సర్కిల్ లేబర్ అడ్డా వద్ద బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నగర కమిటీ ఆధ్వర్యంలో మహాసభ పోస్టర్స్, కరపత్రాలు పంపిణీ చేశారు. యూనియన్ జిల్లా కోశాధికారి వట్టి జగదీష్ మాట్లాడుతూ సెప్టెంబర్ 6న శంకరపట్నం మండల కేంద్రంలో తెలంగాణ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా 6వ మహాసభలు జరుగుతున్నాయన్నారు. మహాసభల విజయవంతం కోసం నగర కమిటీ ప్రతి భవన నిర్మాణ కార్మికులను కలసి మహాసభల విజయవంతం కోసం ఆర్థిక,హారిక సహాయం అందించాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. మహాసభలో రోజు మహర్యాలి నిర్వహించడం జరుగుతుందని, గత మూడు సంవత్సరాల కాలంలో యూనియన్ పోరాటాలు, బలం, బలహీనతలు, నూతన కమిటీ ఏర్పాటు, భవన నిర్మాణ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం, భవన నిర్మాణ కార్మికుల కేంద్ర ప్రభుత్వ సంక్షేమ చట్టం, సెస్ యాక్ట్, అంతర్రాష్ట్ర వలస కార్మికుల కార్మికుల చట్టం రక్షణ కోసం ఈ మహాసభలో తీర్మానాలు చేయటం జరుగుతుందన్నారు. మహాసభల విజయవంతం కోసం విస్తృతంగా ప్రచారం చేస్తూ విరాళాలు సేకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు పాతూరి లింగారెడ్డి, అనుముల మల్లారెడ్డి, రవి, శంకర్, లత, భద్రాచారి తదితరులు పాల్గొన్నారు.

# విఘ్నేశ్వరుని పూజలో పాల్గొన బన్నాల ప్రవీణ్ ముదిరాజ్

**చిల్కానగర్ గణేష్ నవరాత్రి ఉత్సవాలలో బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్**



**నేటి సాక్షి ఉప్పల్ సెప్టెంబర్ 3 :** గణేష్ నవ రాత్రుల సందర్భంగా ఉప్పల్ మున్సిపల్ కార్యాలయంలో చిల్కానగర్ ఉప్పల్ డివిజన్లలో ఏర్పాటు చేసినా గణనాధుని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విఘ్నాలను తొలగించే విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో ఉప్పల్ నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని, ప్రజలు ఆయుర్ ఆరోగ్యాలతో సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని కోరుకున్నట్లు తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ రాజు,ఈ ఈ హరిలాల్, డీ ఈ వెన్నెల గౌడ్ ఏఈలు జిహెచ్ఎంసి సిబ్బంది,కాంట్రాక్టర్లు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎదుల కొండల్ రెడ్డి, కోకొండ జగన్, బుద్ధం శ్రీనివాస్ ,యాదవ్, శ్యామ్ ,బాలు, బంటి వినాయక మండప నిర్వాహకులు అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# 2026-27 నుంచి తెలంగాణలో కొత్త విద్యా విధానం అమలు

- **ఉన్నత స్థాయి కమిటీ ఏర్పాటుతో రేవంత్ సర్కార్ కీలక నిర్ణయం**
- **ఏడుగురు సభ్యులతో కమిటీ నియామకం**


**నేటి సాక్షి - జగిత్యాల ( రాధారపు నర్సయ్య ) :** తెలంగాణలో సొంత విద్యా విధానం ( తెలంగాణ ఎడ్యుకేషన్ పాలసీ 'టీఈపీ' ) రూపకల్పనకు ప్రభుత్వం ముందడుగు వేసింది. ప్రభుత్వ సలహాదారు కే. కేశవరావును కమిటీ చైర్మన్గా నియమిస్తూ, ఏడుగురు సభ్యులతో కూడిన ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి, తెలంగాణ ఎడ్యుకేషన్ కమిషన్ అధ్యక్షుడు ఆకునూరి మురళి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఉన్నత విద్యా మండలి అధ్యక్షుడు ఆచార్య బాలకిష్టారెడ్డి సభ్యులుగా ఉన్నారు. విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా సభ్య కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించారు. అవసరమైతే అదనపు సభ్యుని నియమించుకునే అధికారం కూడా కమిటీ చైర్మన్‌కు ఇచ్చారు.

### నివేదికకు గడువు - అక్టోబర్ 30

ఈ కమిటీ అక్టోబర్ 30, 2025లోపు తమ నివేదికను ప్రభుత్వానికి సమర్పించాల్సి ఉంటుంది. నివేదిక ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం 2026-27 విద్యా సంవత్సరంనుంచి కొత్త విద్యా విధానాన్ని అమలు చేయనుంది. ఈ విధానం 'తెలంగాణ రైజింగ్-2047' లక్ష్యానికి అనుగుణంగా రూపొందించబడుతుందని అధికార వర్గాలు స్పష్టం చేశాయి.

### కొత్త విధాన దిశ -డిజిటల్, నైపుణ్యం, పరిశోధన

కొత్త విద్యా విధానం కేవలం సాంప్రదాయ బోధనపై


Government hereby constitute a Committee for Formulation of Telangana Education Policy (TEP) as a guiding document under "Telangana Rising 2047", keeping in view the National Education Policy, 2020 of the Government of India, and the specific educational needs and aspirations of the State with the following members:

| | | |
|---|---|---|
| 1. | Dr. Keshava Rao, Adviser to Government | : Chairperson |
| 2. | Dr. Kadiyam Srihari, MLA | : Member |
| 3. | Sri Akunuri Murali, IAS (Rtd.), Chairman, TGEC | : Member |
| 4. | Sri K. Ramakrishna Rao, IAS, Chief Secretary to Government | : Member |
| 5. | Dr. Yogita Rana, IAS, Secretary, Education Department | : Member Convener |
| 6. | Prof. Bala Kista Reddy, Chairman, TGHEC | : Member |
| 7. | Any other person as desired by the chairperson | |

2. Terms of References (ToR) :

1. To study the provisions of the National Education Policy, 2020 and adapt them to Telangana's context.
2. To align educational frameworks with emerging job markets, skills, and global opportunities, with special focus on digital transformation, innovation, and entrepreneurship.
3. To recommend measures to strengthen research, and collaboration between academia and industry.
4. To suggest reforms across school, higher, technical, vocational, Skilling and professional education, ensuring accessibility, equity, and quality.
5. Any other terms of reference.

3. The committee is requested to submit its report by 30th October, 2025.

Dr. YOGITA RANA
SECRETARY TO GOVERNMENT

To

మాత్రమే కాకుండా డిజిటల్ ఎడ్యుకేషన్, నైపుణ్యాభివృద్ధి, ఆవిష్కరణలు, పరిశోధనలు, అంతర్జాతీయ అవకాశాలు వంటి అంశాలపై దృష్టి సారించనుంది. అలాగే పరిశ్రమలతో విద్యాసంస్థల సంబంధాలను బలోపేతం చేయడం కూడా ప్రధాన లక్ష్యంగా ఉంది. దీని ద్వారా విద్యార్థులు ప్రపంచస్థాయి అవకాశాలను అందిపుచ్చుకునేలా సన్నద్ధం అవుతారని నిపుణులు భావిస్తున్నారు. మునుపటి ప్రయత్నాలు %-% ఫలితం లేకపోవడంతో కొత్త కమిటీ ఇప్పటికే 2024లోనే రాష్ట్ర ప్రభుత్వం విద్యా సంస్కరణల కోసం మంత్రి శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో ఉపసంఘాన్ని ఏర్పాటు చేసింది. ఆ కమిటీకి కూడా 'జాతీయ విద్యా విధానం' ( ఎన్ఈపీ-2020 ) లో రాష్ట్రానికి అనువైన అంశాలను ఎంచుకుని నివేదిక ఇవ్వాలని ఆదేశించినా, అది పూర్తికాలేదు. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వం తాజా కమిటీని నియమించి ప్రక్రియను వేగవంతం చేసింది.

### ఎన్ఈపీ-2020పై తెలంగాణ వైఖరి

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎన్ఈపీ-2020ను పలు రాష్ట్రాలు 'కాషాయీకరణ' అంటూ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. కర్ణాటక, తమిళనాడు, కేరళ ఇప్పటికే తమ సొంత విధానాలను రూపొందించుకున్నాయి. ఇప్పటి వరకు తటస్థంగా ఉన్న తెలంగాణ కూడా ఇప్పుడు అదే దారిలో నడుస్తోంది. వివాదాస్పద అంశాలను పక్కనబెట్టి, రాష్ట్ర అవసరాలకు తగ్గ ముఖ్యమైన అంశాలను స్వీకరించే దిశగా తెలంగాణ కదులుతోందని తెలుస్తోంది.

### భాషా విధానం -తెలుగుకి ప్రాధాన్యం

తెలుగు భాషకు ప్రాధాన్యం ఇవ్వడం కూడా కొత్త విధానంలో ఒక ముఖ్యాంశం. ఇప్పటికే ప్రభుత్వం 'వెన్నెల' అనే సులభ తెలుగు పాఠ్యాన్ని 9, 10 తరగతుల ( సిబిఎస్ఈ, ఐసిఎస్ఈ, ఐబి ) విద్యార్థులకు తప్పనిసరి చేసింది. 2025-26లో 9వ తరగతి, 2026-27లో 10వ తరగతి విద్యార్థులకు ఇది అమలులోకి రానుంది. దీని ద్వారా రాష్ట్రంలో చదివే ప్రతి విద్యార్థి తెలుగులో ప్రావీణ్యం సాధించేలా చర్యలు చేపడుతున్నారు.

### విద్యా రంగంలో కొత్త దిశ

ఈ నూతన విద్యా విధానం ద్వారా పాఠశాల నుంచి ఉన్నత విద్య వరకు సమగ్ర సంస్కరణలు అమలు కానున్నాయి. నాణ్యత, సమానత్వం, అందుబాటు అనే మూడు మూల సూత్రాలను దృష్టిలో ఉంచుకుని విధానం రూపుదిద్దుకోనుంది. విద్యారంగంలో మార్పులు తెచ్చి తెలంగాణను జాతీయ స్థాయిలో ముందంజలో నిలపడం రేవంత్ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది

# అపోలో విద్యార్థులతో యుకే ప్రొఫెసర్ల ముఖాముఖి

- **గ్లోబల్ లెర్నింగ్‌కు అపోలో - లిసెస్టర్ వర్శిటీలు వేదికగా నిలిచాయని వెల్లడి**



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) చిత్తూరు, సెప్టెంబర్ 4:** ది అపోలో యూనివర్శిటీ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో యూనివర్శిటీ ఆఫ్ లిసెస్టర్ (యుకే) ప్రొఫెసర్లు విద్యార్థులతో వర్చువల్‌గా ఇంటరాక్షన్ అయ్యారు. 2o1 బి.ఇంగ్ కంప్యూటర్ సైన్స్ పాత్‌వే ప్రోగ్రామ్‌లో భాగంగా జరిగిన ఈ ఇంటరాక్షన్‌లో తొలి బ్యాచ్ విద్యార్థులకు భవిష్యత్ చదువుల ప్రణాళిక, పరిశోధనావకాశాలు, గ్లోబల్ కెరీర్ అవకాశాలను యుకే ప్రొఫెసర్లు వివరించారు. ఈ కార్యక్రమంలో యూనివర్శిటీ ఆఫ్ లీసెస్టర్ ప్రొ-వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ హెన్రియెట్టా ఓ'కానర్, స్కూల్ ఆఫ్ కంప్యూటింగ్ %డ% మ్యాథమెటికల్ సైన్సెస్ హెడ్ ప్రొఫెసర్ లీనా సోధా, అసోసియేట్ ప్రొఫెసర్ రాయ్ ఎల్. క్రోల్ వర్చువల్‌గా పాల్గొన్నారు. ప్రపంచస్థాయి విద్యా ప్రమాణాలను అనుభవిస్తూ రెండు దేశాల్లో చదువుకునే ఈ ప్రత్యేక కోర్సు, విద్యార్థులకు గ్లోబల్ లెర్నింగ్‌కి కొత్త మార్గం చూపుతుంది అని వారు అన్నారు. యుకేలో రెండవ అతిపెద్ద యూనివర్శిటీ అయిన లిసెస్టర్‌లో ప్రస్తుతం 20 వేల మందికిపైగా విద్యార్థులు, నాలుగు వేల మంది అధ్యాపకులు ఉన్నారని వివరించారు. కంప్యూటర్ సైన్స్‌లో యుకే బీసీఎస్ విధానాన్ని అనుసరిస్తూ అత్యున్నత విద్యా ప్రమాణాలు పాటిస్తున్నామని ప్రొఫెసర్లు తెలిపారు. ది అపోలో యూనివర్శిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం.పోతరాజు యూనివర్శిటీ ఆఫ్ లిసెస్టర్ ప్రొఫెసర్లను స్వాగతిస్తూ, "యుకే ప్రొఫెసర్ల భాగస్వామ్యం అపోలో %-% లిసెస్టర్ విద్యా సహకారానికి ఒక మార్గదర్శకంగా నిలిచిందని అన్నారు ఈ ప్రత్యేక ఇంటరాక్షన్ ద్వారా విద్యార్థులు గ్లోబల్ లెర్నింగ్‌పై అవగాహన పొందే అవకాశం లభించింది. యుకే ప్రొఫెసర్లు తమ అంతర్జాతీయ బోధనా పద్ధతులు, పరిశోధనలో ఉన్న ఆధునిక దిశలు, టెక్నాలజీ వినియోగం వంటి అంశాలను విద్యార్థులకు వివరించారు. అలాగే అంతర్జాతీయ పరిశోధ నావకాశాలు, విదేశీ విశ్వ విద్యాలయాలతో కలసి చేయగలిగే జాయింట్ ప్రాజెక్టులు, స్టూడెంట్ ఎక్స్చేంజ్ ప్రోగ్రాములు వంటి విషయాలపై స్పష్టత ఇచ్చారు.

# విద్యార్థులకు సైబర్ జాగ్రత్తలు

**ప్రతి నెల మొదటి బుధవారం 'సైబర్ జాగ్రత్త దివాస్' నిర్వహణ**




### ప్రత్యేక అవగాహన కార్యక్రమం

**నేటి సాక్షి - జగిత్యాల ( రాధారపు నర్సయ్య ) :** సైబర్ నేరాలు ప్రస్తుత పరిస్థితుల్లో విద్యార్థులు, యువత, సామాన్య ప్రజలలో సైబర్ భద్రతపై అవగాహన కల్పించడం ముఖ్యమని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ సూచించారు. వీరి ఆదేశాల మేరకు, ప్రతి నెల మొదటి బుధవారం రోజున 'సైబర్ జాగ్రత్త దివాస్' అనే ప్రత్యేక అవగాహన కార్యక్రమం జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలోని పాఠశాలలు, కళాశాలల్లో నిర్వహించబడుతోంది. ఈ నేపథ్యంలో, స్థానిక ఎస్.కె.ఎన్.ఆర్ డిగ్రీ మరియు పీజీ కళాశాలలో సైబర్ నేరాల డిప్యూటీ సూపరింటెండెంట్ వెంకటరమణ ఆధ్వర్యంలో విద్యార్థులకు సైబర్ నేరాల నివారణపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించబడింది.

### డిజిటల్ యుగంలో జాగ్రత్తలు

డీఎస్పీ వెంకటరమణ మాట్లాడుతూ, సోషల్ మీడియా, ఆన్‌లైన్ ఆటలు, బ్యాంకింగ్ యాప్స్‌ను ఎక్కువగా ఉపయోగిస్తున్న యువతను నేరస్తులు మోసాలకు గురిచేస్తున్నారని వివరించారు. వాట్స్అప్, ఫేస్‌బుక్, ఇన్స్టాగ్రామ్ వంటి వేదికలను సురక్షితంగా ఉపయోగించేందుకు తీసుకోవలసిన జాగ్రత్తలను విద్యార్థులకు తెలియజేశారు. ఉపాధ్యాయులు కూడా సైబర్ నేరాల నివారణలో కీలక పాత్ర పోషించాల్సిన బాధ్యత ఉందని అన్నారు.

### విద్యార్థులకు ముఖ్య సూచనలు


ఆర్.టి.ఏ. ఈ-చలాన్ మోసం: నకిలీ ఎస్ఎంఎస్-వాట్సాప్ లింకులు ద్వారా వాహనంపై పెండింగ్ చలాన్ ఉందని చెప్పి బ్యాంక్ వివరాలను మోసగాళ్లకు పంపించవచ్చు. అధికారిక రహదారి రవాణా విభాగ వెబ్‌సైట్ లేదా యాప్ ద్వారా మాత్రమే చెక్ చేయాలి.

### నకిలీ కస్టమర్ సర్వీస్‌లు

నకిలీ కస్టమర్ కేర్ నంబర్ల ద్వారా డబ్బు వసూలు చేసే కేసులు పెరుగుతున్నాయి. ఎల్లప్పుడూ అధికారిక వెబ్‌సైట్ లేదా యాప్ ద్వారా మాత్రమే బుకింగ్ చేయాలి. సైబర్ నేరానికి గురైతే వెంటనే 1930 సహాయం నంబర్ లేదా www.cybercrime.gov.in వెబ్‌సైట్ ద్వారా ఫిర్యాదు చేయాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ విద్యార్థులు డీఎస్పీ సూచనలను పాటిస్తూ జాగ్రత్తలు తీసుకోవాలని విద్యార్థులను చైతన్య పరిచారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ రఘు చందర్, పట్టణ ఇన్స్పెక్టర్ కరుణాకర్, సైబర్ నేరాల సబ్-ఇన్స్పెక్టర్లు కృష్ణ, దినేష్, సైబర్ నేరాల సిబ్బంది, కళాశాల అధ్యాపకులు, 300 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రాణహిత- చేవెళ్లకు మళ్లీ కాంగ్రెస్ తో జీవం

- **రంగారెడ్డి జిల్లాకు బిఆర్ఎస్ ప్రభుత్వంలో అన్యాయం: కిచ్చెన్న**
- **కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిని సిబిఐ తేల్చుతుంది**
- **కల్వకుంట్ల ఫ్యామిలీ డ్రామాను ప్రజలు పట్టించుకోరు: లక్ష్మారెడ్డి.**



**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 03 :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం లో.. మాజీ ఎమ్మెల్యే కేఎల్ఆర్ మాట్లాడుతూ....ప్రాణహిత- చేవెళ్లతో రంగారెడ్డి జిల్లా సస్యశ్యామలంగా మారుతుందని నాడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి తలపెట్టిన ప్రాజెక్టును మాజీ సీఎం కేసీఆర్ నిర్వీర్యం చేశారని కాంగ్రెస్ నేత, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి విమర్శించారు దాన్ని పూర్తి చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇవ్వటం ఈ జిల్లా ప్రజలకు శుభవార్త అన్నారు. కూలిపోయే కాళేశ్వరం ప్రాజెక్టు కట్టి రూ.లక్ష కోట్లు దోచుకున్న కల్వకుంట్ల ఫ్యామిలీపై సీబీఐ ఎంక్వైరీకి రాష్ట్రప్రభుత్వం అనుమతిస్తే బిఆర్ఎస్ శ్రేణులకు వెన్నులో వణుకు పుడుతుందని కేఎల్ఆర్ ఎద్దేవా చేశారు. రంగారెడ్డి జిల్లాకు తాగు, సాగునీటి కోసం పోరాటం చేయాల్సిన మాజీమంత్రి, చేవెళ్ల చెల్లెమ్మ... ఈ జిల్లాకు అన్యాయం జరుగుతున్నా రాజకీయ ధర్నాలు చేస్తూ.. పబ్బం గడుపుతున్నారని లక్ష్మారెడ్డి ఆరోపించారు. నాడు రంగారెడ్డి జిల్లా సాగునీటి కోసం అల్లాడినప్పుడు సొంత నిధులతో తాండూరు, వికారాబాద్ ప్రాంతాల్లో బోర్లు వేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు కూలినట్లే కల్వకుంట్ల ఫ్యామిలీ కుప్పకూలిపోయిందన్నారు కిచ్చెన్న. చిత్తశుద్ధితో సీబీఐ ఎంక్వైరీని ఎదుర్కోవాలని కేఎల్ఆర్ సూచించారు. రాష్ట్రంలో యూరియా కొరతకు కేంద్రప్రభుత్వమే కారణమన్నారు. రాష్ట్ర బీజేపీ కేంద్ర మంత్రులు ఇకనైనా మేల్కొని రైతులకు మేలు చేయాలని కిచ్చెన్నగారు కోరారు.

# అమాయక గిరిజనల మధ్య చిచ్చు పెట్టొద్దు

- ఎస్టీ జాబితా నుంచి తొలిగించే కుట్ర మానుకోవాలి..
- రాజకీయాలు చేయడానికి ఇది తప్ప వేరే మార్గమేలేదా..
- తెలంగాణ రాష్ట్ర లంబాడా హక్కుల ఐక్యవేదిక స్టేట్ జాయింట్ సెక్రెటరీ డా. పీటర్ నాయక్ లకావత్



**నేటి సాక్షి పాలేరు ,సెప్టెంబర్ 3:** అన్నదమ్ములుగా ప్రశాంతంగా జీవిస్తున్న గిరిజన తెగల మధ్య చిచ్చు పెట్టీ లంబాడాలను ఎస్టీ జాబితా నుంచి తొలిగించే కుట్ర చేస్తుంది ఎవరిని తెలంగాణ రాష్ట్ర లంబాడా హక్కుల ఐక్యవేదిక లైవ్ స్టేట్ జాయింట్ సెక్రెటరీ డా. పీటర్ నాయక్ లకావత్ ఒక ప్రకటనలో ప్రశ్నించారు. ఈ సందర్భంగా పీటర్ నాయక్ లకావత్ మాట్లాడుతూ.. సున్నితమైన ఈ అంశంపై కేంద్ర బీజేపీ, రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరి స్పష్టం చేయాలి వెంటనే అటువంటి చర్యలు మానుకోవాలని లైవ్ స్టేట్ జాయింట్ సెక్రెటరీ డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, అదిలాబాద్ మాజీ ఎంపీ సోయం బాబురావు తదితరులు ఎస్టీ జాబితా నుంచి లంబాడీలను తొలగించాలని సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేయడాన్ని తెలంగాణ గిరిజన సంఘం లైవ్ లంబాడా ఐక్యవేదిక తీవ్రంగా ఖండిస్తుందని, ఇది రాజ్యాంగ ఉల్లంఘనేనని వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి పీటర్ నాయక్ లకావత్ తెలిపారు. ఆదిలాబాద్ లో జరిగిన ఒక సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెగల మధ్య వైరుధ్యంపై కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు తమ పార్టీ, ప్రభుత్వాల వైఖరి స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రాంతంలో ఆనాడు నిజాం సర్కార్ పాలనలో నలిగిపోయిన లంబాడీలు గిరిజన జాబితాలో చేర్చాలని, 20 సంవత్సరాల పాటు సుదీర్ఘ పోరాటంతో పాటు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. ఆనాడు రాజ్యాంగబద్ధంగా 1976లో పార్లమెంట్ ఆమోదంతో రాష్ట్రపతి గెజిట్తో గిరిజన తెగలో లంబాడీలు, బంజారాలు, సుగాలీలు గిరిజనులుగా గుర్తించారని ఆయన గుర్తు చేశారు. రాజ్యాంగ బద్ధంగా గుర్తించబడ్డ లంబాడీలను కావాలని, కొన్ని రాజకీయ పార్టీలు కొన్ని శక్తులు తెగల మధ్య వైరుధ్యం సృష్టించి రాజకీయాల లబ్ది పొందాలని, గత అనేక సంవత్సరాలు నుండి కుట్రలు కొనసాగిస్తున్నారు. రాష్ట్రంలోని అధికార పార్టీ ఎమ్మెల్యే, మాజీ ఎంపీ, ఇంకొందరు లంబాడీలను తొలగించాలని పిటిషన్ వేయటం సరైన పద్ధతి కాదని, ఇప్పటికైనా వారు వేసిన పిటిషన్ వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం గిరిజన వ్యతిరేక చర్యలకు పాల్పడుతూ ఏజెన్సీ హక్కులను కాలరాస్తూ కార్పొరేట్ సంస్థలకు ఏజెన్సీ గిరిజన ప్రాంతాల్లో అవకాశం కల్పిస్తుందని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ప్రజలకు, గిరిజనులకు అనేక హామీలు ఇచ్చిందని వాటిని అమలు చేయకుండా నేడు ఇలాంటి ప్రయత్నాలు చేసి, తెగల మధ్య వైరుధ్యం కల్పించి కాలయాపన చేయాలని ఏమైనా కుట్ర చేస్తుందా అనే అనుమానం కలిగించే విధంగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. గిరిజన తెగల ముందు ఉన్న కర్తవ్యం నాడు బి.ఆర్. అంబేద్కర్ కల్పించిన రాజ్యాంగాన్ని రక్షించుకోవడం, ఉన్న హక్కులను ఐక్యంగా కాపాడు కోవడం కోసం ముందుకు సాగాలని, గిరిజన తండాలు, గుడాలల్లో నిరుద్యోగ సమస్య, పోడు భూముల సమస్య, ఐటీడీఏ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి రావాల్సిన గిరిజన సబ్ ప్లాన్ నిధులు సాధించడం కోసం ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. అన్ని తెగలు సమన్వయంతో వ్యవహరించాలని ఆయన కోరారు.

# పాలమూరు జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా







## మూసాపేట్ మండలం వేముల సమీపంలో ఎస్ జి డి ఫార్మా రెండో యూనిట్ ను ప్రారంభించిన ముఖ్యమంత్రి

**నేటి సాక్షి, దేవరకద్ర సెప్టెంబర్ 3 :** పాలమూరు జిల్లాను అన్ని రంగాలు అభివృద్ధి చేస్తానని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం పరిధిలోని మూసాపేట్ మండలం వేముల గ్రామ సమీపంలో ఎస్ జి డి ఫార్మా రెండో యూనిట్ ను బుధవారం నియోజకవర్గ ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డితో పాటు జిల్లా మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి మరియు జిల్లా ఎమ్మెల్యేలతో కలిసి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగించారు. ఒకప్పుడు పాలమూరు వలసల జిల్లాగా ఉండేదని, ఎక్కడ తట్ట పని, పార పని ఉన్నా పాలమూరు జిల్లా వారే ఉండేవారని, అందుకు ప్రధాన కారణం మనం చదువులో వెనకబడి ఉండటమే అని అన్నారు. స్వరాష్ట్రం వస్తే అభివృద్ధి జరుగుతుందని భావించామని... కానీ తెలంగాణ వచ్చాక కూడా అభివృద్ధి జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. చదువుకుంటేనే తలరాత మారుతుందని, మీరు చదువుకోవాలంటే కావలసిన వసతుల కల్పన బాధ్యత తాను తీసుకుంటానని ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు. గ్రీన్ ఛానల్ ద్వారా జిల్లా ప్రాజెక్టులకు పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేస్తున్నామని తెలిపారు. కుర్చీలో కూర్చున్న ప్రతి నాయకుడు ఆయనను నమ్ముకున్న ప్రజలకు మొదటి ముద్దను పెట్టాలని అనుకుంటారని, తనకు ఏ అవకాశం వచ్చినా మొదటి ముద్ద పాలమూరు జిల్లా ప్రజలకు పెడతానని ముఖ్యమంత్రి అన్నారు. ఒకప్పుడు రాష్ట్రంలో ఏ పార్టీ ఉండకూడదని చూసిన వారు.. ఇపుడు వాళ్లకు వాళ్లే కడుపులో కత్తులు పెట్టుకుని కౌగిలించుకుంటున్నారని కీలక వ్యాఖ్యలు చేశారు. తాను హరీష్ రావు, సంతోష్ రావు వెనకాల ఉన్నానని ఒకరు, కవిత వెంట ఉన్నానని మరొకరు అంటున్నారని.. ఎవరి వెనకాల తాను ఎందుకు ఉంటా.. అని ప్రశ్నించారు. తాను ప్రజల అభివృద్ధి కోసం ముందు ఉంటానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు,జిల్లా ఎస్పీ, కలెక్టర్ లతో పాటు ఉన్నత అధికారులు, పాలమూరు జిల్లాలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రతినిధులు, కార్యకర్తలు, ఆయా గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### -ముఖ్యమంత్రికి ఘన స్వాగతం

పాలమూరు జిల్లాకు బుధవారం వచ్చిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు, ఉన్నత అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. హైదరాబాద్ నుండి నేరుగా హెలికాప్టర్ లో దేవరకద్ర నియోజకవర్గం పరిధిలోని మూసాపేట మండలం వేములకు ముఖ్యమంత్రి చేరుకున్నారు. ఈ సందర్భంగా హెలీ ప్యాడ్ వద్ద ఆయనకి వారు స్వాగతం పలికారు. దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి తో పాటు రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, జిల్లా ఎస్పీ, కలెక్టర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు స్వాగతం పలికిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కి వారు ఘనంగా సన్మానించారు.

# 'పునరుద్ధరణ సూక్ష్మ అర్థశాస్త్రం'

## డాక్టర్ మీనయ్య సేవలు ప్రశంసనీయం




**నేటి సాక్షి - కోరుట్ల ( రాధారపు నర్సయ్య ) :** నల్గొండ ఎకనామిక్స్ ఫోరం అధ్యక్షుడు డాక్టర్ అక్కెనపల్లి మీనయ్య రూపొందించిన 'పునరుద్ధరణ సూక్ష్మ అర్థశాస్త్రం' అనే పుస్తకం విద్యార్థులకు మార్గదర్శకంగా నిలిచింది బీఏ కోర్సులో 2025-26 విద్యా సంవత్సర ప్రథమ సెమిస్టర్ విద్యార్థుల సంక్షేమం కోసం 'పునరుద్ధరణ సూక్ష్మ అర్థశాస్త్రం' (రివైజ్డ్ మైక్రో ఎకనామిక్స్) పుస్తకాన్ని తెలుగు, ఇంగ్లీష్ మీడియంలలో సిద్ధం చేసిన నల్గొండ ఎకనామిక్స్ ఫోరం అధ్యక్షులు, రిటైర్డ్ ఎకనామిక్స్ ఉపన్యాసకులు డాక్టర్ అక్కెనపల్లి మీనయ్య సేవలు అమోఘమని మెట్‌పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే. వేంకయ్య ప్రత్యేకంగా ప్రశంసించారు.బుధవారం, కళాశాల ప్రిన్సిపాల్ ఛాంబర్‌లో సిబ్బంది, స్థానిక కళాశాలల అర్థశాస్త్రం ఉపన్యాసకులతో సంయుక్తంగా పునరుద్ధరణ సిలబస్ ప్రకారం రూపొందించిన ఇంగ్లీష్ మీడియం మెటీరియల్ బుక్ ఆవిష్కరించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ వేంకయ్య మాట్లాడుతూ, 'డాక్టర్ మీనయ్య చేసిన సేవలు అద్భుతం. భవిష్యత్తులో విద్యార్థులకు మరింత సులభంగా అర్థమయ్యే విధంగా అర్థశాస్త్ర మెటీరియల్ రూపొందించాలి'న్నారు. అధిక శ్రద్ధతో అర్థశాస్త్రం బోధనలో మీనయ్య ఆదర్శంగా నిలిచారని, తెలంగాణ రాష్ట్రంలోని దాదాపు అన్ని జిల్లాలకు చెందిన అర్థశాస్త్రం ఆచార్యులు, ఉపన్యాసకులను నల్గొండ ఎకనామిక్స్ ఫోరంలో సభ్యులుగా చేర్చిన కృషి ప్రశంసనీయమని ప్రిన్సిపాల్ అన్నారు. పునరుద్ధరణ సూక్ష్మ అర్థశాస్త్రానికి సబ్ ఎడిటర్లుగా టి. భాస్కర్ రెడ్డి, షేక్ సుల్తానాలు, అలాగే డాక్టర్ పద్మ, డాక్టర్ ఇందిరా నైనాదేవి, డాక్టర్ అక్కెనపల్లి దీపిక, డాక్టర్ దుబ్బ రంజిత్, టీ. సవితలు బుక్‌ను తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషించారు. నల్గొండ ఎకనామిక్స్ ఫోరం సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ తొంటి దేవన్న మాట్లాడుతూ, డాక్టర్ మీనయ్య సేవలు విద్యార్థులకు అత్యంత అవసరమని, ఆయన అడుగుజాడల్లో నడవాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో కళాశాల కామర్స్ హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ ఏ. మనోజ్ కుమార్, ముఖ్య అతిథులుగా జ్ఞానోదయ, సాహితీ డిగ్రీ కళాశాలల అర్థశాస్త్ర ఉపన్యాసకులు రాజ్ కుమార్, సత్యం, బోధనా సిబ్బంది అంజయ్య, శ్రీకాంత్, దశరథం, బోధనేతర సిబ్బంది శ్రీనివాస్, బాబు, లింగం తదితరులు పాల్గొన్నారు.

# ఇదే ఇందిరమ్మ రాజ్యం ప్రజా పాలన?

## యూరియా కోసం రైతుల సాహసాలు..

## పీఏసీఎస్ గేట్ దూకిన మహిళా రైతులు...!!!



**నేటి సాక్షి మహబూబాబా ద్ నరసింహుల పేట( బి. ఆర్. నాయక్) సెప్టెంబర్ 3 :** ప్రజా పాలనలో యూరియా దొరకక రైతన్న అవస్థలు కెసిఆర్ ముందే చెప్పారు మోసపోతే గోసపడతామని.. పోలీసులు ప్రవర్తన చాలా దారుణంగా ఉన్నది ఏవో కాళ్ళు మొక్కిన మహిళ కనికరించని అధికారి.మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలో యూరియా స్టాక్ వచ్చిందనే సమాచారంతో ఒక్కసారిగా ఎగబడిన రైతులు తెలంగాణ మొత్తం ఇదే సమస్య నరసింహుల పేట మండల కేంద్రంలో ఏవో వినయ్ కుమార్ కాళ్లు మొక్కిన మహిళ రైతు కనికరించని అధికారి యూరియా సమస్యపై సమీక్ష చేయని అసమర్థత కాంగ్రెస్ ప్రభుత్వం రోజుకో కొత్త పంచాయతీ తప్పుడు ప్రచారాలు డైవర్షన్ పాలిటిక్స్ చేసుకుంటూ కాలం నిలదీస్తున్నారు అభివృద్ధి సంక్షేమ పథకాలు గాలికి వదిలేస్తున

# డిప్యూటీ చీఫ్ ఇంజనీర్ గా నాగేశ్వర్ రావ్



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** నియోజవర్గ పరిధిలోని దామరచర్ల మండలం కేతావత్ తండాకు చెందిన కేతావత్ నాగేశ్వర్ రావ్ కరీంనగర్ జిల్లా రామగుండం కాళేశ్వరం నీటిపారుదల శాఖ కార్యాలయంలో డిప్యూటీ చీఫ్ ఇంజనీర్ గా పదోన్నతిపై వచ్చారు. ఈ మేరకు బుధవారం డిప్యూటీ సీఈ గా భాద్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పలువురు డిఈ, ఏఈలు నాగేశ్వర్ రావు ను శాలువా, పులమాలలతో ఘనంగా సన్మానించి, స్వాగతం పలికారు.

# వేములవాడ ఆలయ ఈఓ ను కలిసిన కాంగ్రెస్ లీగల్ టీం



**నేటి సాక్షి ప్రతినిధి, వేములవాడ: ( కోక్కుల వంశీ ) :** ఇటీవల వేములవాడ దేవస్థానం ఈఓ గా బాధ్యతలు చేపట్టిన రమాదేవిని మర్యాద పూర్వకంగా కలిసిన రాజన్న సిరిసిల్ల కాంగ్రెస్ న్యాయవాద బృందం. ఈ సందర్భంగా వారికి మొక్కను బహుకరించారు. ఈఓ దేవస్థానం అభివృద్ధి పారదర్శకంగా చేయడానికి కృషి చేస్తానని, న్యాయవాదుల సహకారం కావాలని కోరారు ఈ కార్యక్రమంలో టీపీసీసీ లీగల్ సెల్ కన్వీనర్ బుర్ర రవితేజ గౌడ్, డీసీసీ లీగల్ సెల్ రాజన్న జిల్లా చైర్మన్ ఇరుకుల అశ్విన్, వెంకట్ రెడ్డి, భగవాన్, వివేక్,జెట్టి శేఖర్, వేణు, మహేష్, ప్రణీత్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన రేషన్ దుకాణంను ప్రారంభించిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** నియోజకవర్గ పరిధిలోని దామరచర్ల మండలం కొండ్రపోల్ గ్రామంలో ప్రభుత్వం మంజూరు చేసిన నూతన రేషన్ దుకాణం ను ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు స్కైలాబ్ నాయక్ లతో కలసి స్థానిక శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ప్రారంభించారు. అనంతరం లబ్దిదారులకు సన్నబియ్యం పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ, ప్రజా ప్రభుత్వం ఏర్పాటైన కొద్దీ కాలంలోనే పేద ప్రజల కోసం 200 యూనిట్ల ఉచిత కరెంట్, ఇందిరమ్మ ఇళ్ళు, నూతన రేషన్ కార్డులు, సన్నబియ్యం లాంటి ఎన్నో సంక్షేమ పథకాలు అందించి ప్రజా ప్రభుత్వంగా పేద ప్రజల మన్ననలు పొందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి ధీరావత్ నందిని రవితేజ, మండల కాంగ్రెస్ నాయకులు మరియు బిఎల్ఆర్ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.

# మేడారం మహా జాతరపై మాస్టర్ ప్లాన్ -సమీక్ష సమావేశం




**నేటి సాక్షి - జగిత్యాల ( రాధారపు నర్సయ్య ) :** డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో మేడారం మహా జాతర నిర్వహణ ఏర్పాట్లపై ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం జరిగింది. దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్‌లతో పాటు దేవాలయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజ రామయ్యర్, ములుగు జిల్లా కలెక్టర్ దివాకర్, వివిధ విభాగాల ఉన్నతాధికారులు, ఇంజనీర్లు పాల్గొన్నారు.

**భక్తులకు శాశ్వత సౌకర్యాలు :** భక్తుల రాకపోకలకు అంతరాయం లేకుండా, సదుపాయాలు మెరుగుపరచే దిశగా ప్రభుత్వం ప్రత్యేక మాస్టర్ ప్లాన్ సిద్ధం చేస్తోందని అధికారులు తెలిపారు. శాశ్వత అభివృద్ధి పనుల ద్వారా భక్తులకు మరింత సౌకర్యవంతమైన వసతులు కల్పించేందుకు చర్యలు చేపడతామని వెల్లడించారు.

**చరిత్రలోనే వైభవంగా జాతర :** ఇప్పటి వరకు ఎప్పుడూ లేనంత భారీగా, చరిత్రలో వైభవంగా ఈసారి మేడారం జాతర నిర్వహించేందుకు ప్రభుత్వం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నట్టు మంత్రులు తెలిపారు. భక్తుల భద్రత, సౌకర్యాలు, రవాణా, తాగునీరు, పారిశుధ్యం తదితర అంశాలపై విభాగాల వారీగా సమన్వయం చేసుకోవాలని సూచించారు.

# అరుణాచల మందిర రూపంలో వినాయక మండపం ఆకర్షణ



**నేటి సాక్షి - జగిత్యాల ( రాధారపు నర్సయ్య ) :** జగిత్యాల జిల్లా కేంద్రంలోని అరవింద్ నగరంలో శ్రీ సాయి గణేష్ భక్త మండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం భక్తులను విశేషంగా ఆకర్షిస్తోంది.

**అరుణాచల మందిర సెటప్ ప్రత్యేకత :** ఈ వినాయక మండపాన్ని అరుణాచల మందిరం ఆకారంలో తీర్చిదిద్దడం విశేషం. మండపంలో వినాయకుడిని ప్రతిష్ఠించడంతో పాటు ఎనిమిది జ్యోతిర్లింగాలను కూడా ప్రతిష్ఠించారు. దీంతో భక్తులు ఒకే వేదికపై అరుణాచలేశ్వర దర్శనం చేసినట్లుగా భావిస్తున్నారు.

**పెద్దసంఖ్యలో భక్తుల సందడి :** అరుణాచల మందిరాన్ని తలపించే విధంగా చేసిన ఈ వినాయక మండపాన్ని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వస్తున్నారు. అరుదైన ఆధ్యాత్మిక అనుభూతిని కలిగించినందుకు గణేష్ భక్త మండలి సభ్యులకు భక్తులు కృతజ్ఞతలు తెలిపారు.

# ముఖ్యమంత్రి సభకు తరలి వెళ్లిన కాంగ్రెస్ శ్రేణులు



**నేటి సాక్షి, దేవరకద్ర సెప్టెంబర్ 3 :** మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం పరిధిలోని మూసాపేట్ మండలం వేముల సమీపంలో బుధవారం జరిగిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశానికి దేవరకద్ర మండలంలోని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు. దేవరకద్ర మండలంలోని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూనేటి అంజిల్ రెడ్డి ఆధ్వర్యంలో ఆయా గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో పాటు గుడిబండ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గౌని అమరేశ్వర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డిలు కూడా తరలి వెళ్లారు.

# వినాయకుడికి భస్మాలంకరణ



**నేటి సాక్షి, దేవరకద్ర సెప్టెంబర్ 3 :** మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో బుధవారం వినాయక నవరాత్రి వేడుకలు పురస్కరించుకొని వినాయకుడికి భస్మాలంకరణ పూజా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. వినాయక నవరాత్రి వేడుకలు సందర్భంగా అర్చకుడు కరిమల హరిశంకర శర్మ ఆధ్వర్యంలో దేవాలయంలో ప్రతిరోజు పలు పూజా కార్యక్రమాలను సాంప్రదాయ రీతిలో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహిస్తున్నారు. అందులో భాగంగానే ఈ పూజా కార్యక్రమాన్ని కనుల పండుగ నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారిని సర్వాంగ సుందరంగా అలంకరించి పలు పూజా కార్యక్రమాలను సాంప్రదాయం రీతిలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఆర్యవైశ్యుల తో పాటు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఏఎంసి చైర్మన్ లకు నిధులు విధులు వెంటనే ఇవ్వాలి

## ఏఎంసీ చైర్మన్ చేలుకల తిరుపతి



**నేటి సాక్షి ప్రతినిధి, రుద్రంగి : ( కోక్కుల వంశీ ) :** హైద్రాబాద్ మేడ్చల్ లో శుభమస్తు ఏసి ఫంక్షన్ హాల్లో బుధవారం జరిగిన రాష్ట్ర స్థాయి మార్కెట్ కమిటీ చైర్మన్ ల సమావేశానికి ఉమ్మడి కరీంనగర్ జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ లు హాజరైనారు. ఈ సమావేశంలో తెలంగాణ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ల సంగం రాష్ట్రస్థాయి చైర్మన్, వైస్ చైర్మన్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు రుద్రంగి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చేలుకల తిరుపతి ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర చైర్మన్ ల సంఘం అధ్యక్షునిగా ముప్ప గంగారెడ్డి, వైస్ చైర్మన్ గా మధుసూదన్ రెడ్డి ని రాష్ట్రంలో ఉన్న పలు వ్యవసాయ చైర్మన్ లు వీరిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా రుద్రంగి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చేలుకల తిరుపతి మాట్లాడుతూ... ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వ్యవసాయ మార్కెట్ కమిటీలకు చైర్మన్ లను నియమించినది రాష్ట్ర ప్రభుత్వం కానీ నిధులు, విధులు లేకుండా కేవలం అలంకారప్రాయంగా ఆఫీసులో కూర్చి, జేబులో పచ్చ పెన్ను తప్ప ఇంతవరకు మార్కెట్ కమిటీలకు నిధులు విధులు ఇవ్వలేదని తక్షణమే మార్కెట్ కమిటీలకు నిధులు విధులు ఇచ్చి ప్రజా ప్రభుత్వం చైర్మన్ లను ఆదుకోవాలన్నారు. నూతనంగా ఎన్నికైన రాష్ట్ర ఏఎంసీ చైర్మన్ ల సంఘం అధ్యక్షుడు మాట్లాడుతూ... రాష్ట్రంలోని ఏఎంసీ చైర్మన్ ల సమస్యల పరిష్కారానికి వెంటనే నిధులు ఏఎంసీలకు వచ్చే విధంగా ప్రభుత్వంతో మాట్లాడతానని ఏఎంసీ చైర్మన్ ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానన్నారని రుద్రంగి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఏఎంసీ చైర్మన్ ల తో పాటు వేములవాడ ప్రాంత వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లు రొండి రాజు,కచ్చకాయల ఏళ్లన్న,కూన గోవర్ధన్,జీ.వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రాన్ని  చేప పిల్లల ఉత్పత్తి భాండాగారంగా మార్చాలి



## డాక్టర్ ఎం శ్యామ్ ప్రసాద్, సీనియర్ శాస్త్రవేత్త


**నేటి సాక్షి పాలేరు , సెప్టెంబర్ 3 :** కూసుమంచి మండలం పాలేరులోని మత్స్య పరిశోధన స్థానం ,పి.వి నరసింహారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయము , జాతీయ మత్స్య అభివృద్ధి మండలి హైదరాబాద్ వారి ఆర్థిక సహకారంతో, తెలంగాణ మత్స్య కారులకు జరుగుతున్న "తెల్ల చేప పిల్లల ఉత్పత్తి హేచరీ యాజమాన్యం" అను అంశంపై 3 రోజుల నైపుణ్య అభివృద్ధి శిక్షణా కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఈ శిక్షణ కార్యక్రమంలో ఖమ్మం, సూర్యాపేట, కొత్తగూడెం, ములుగు, నల్లగొండ, సిరిసిల్ల వరంగల్ జిల్లాల నుంచి 23 మంది మత్స్యకారులు పాల్గొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రొఫెసర్ డి. రవీంద్ర కుమార్ రెడ్డి మాట్లాడుతూ.... ప్రపంచవ్యాప్తంగా చేపలకు మంచి డిమాండ్ ఉందని చేపలు తినడం వలన మంచి ఆరోగ్యం లభిస్తుందని తెలుపుతూ మత్స్య పరిశోధన స్థానం వారు కల్పిస్తున్న ఈ శిక్షణ కార్యక్రమాన్ని తెలంగాణ రైతులందరూ సద్వినియోగపరుచుకుని భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్రాన్ని చేప పిల్లల ఉత్పత్తి భాండాగారంగా మార్చాలని ఆకాంక్షించారు. డాక్టర్ ఎన్ ప్రభంజన్ కుమార్ రెడ్డి, సీనియర్ సైంటిస్ట్ అండ్ హెడ్, ఫిషరీస్ రీసెర్చ్ ఫార్మ్ బలబద్రపురం, వెస్ట్ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ మాట్లాడుతూ.... వివిధ రకాల చేప పిల్లల ఉత్పత్తి పద్ధతులను గురించి , చేప పిల్లల పెంపకంలో పాటించవలసిన మేలైన యాజమాన్య పద్ధతుల గురించి తెలంగాణ మత్స్యకారులకు క్లుప్తంగా వివరించారు. పాలేరు మత్స్య పరిశోధన అధిపతి సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ ఎం శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ.... గత కొన్ని దశాబ్దాలుగా తెలంగాణలోని దాదాపు 3700 మందికి పైగా మత్స్య రైతులకు మా పరిశోధన స్థానం ద్వారా శిక్షణ ఇచ్చాము ఇప్పుడు జరుగుతున్న తెల్ల చేప పిల్లల ఉత్పత్తి, హేచరీ యాజమాన్యం అను అంశాన్ని తెలంగాణ రైతులందరూ సద్వినియోగపరుచుకుని తెలంగాణ రాష్ట్రంలో చేప పిల్లల ఉత్పత్తిని మరింత పెంచగలరని ఆశాభావం వ్యక్తం చేశారు. జి శ్రీనివాస్ గౌడ్ బ్లాక్ టెక్నాలజీ మేనేజర్ ఆత్మ అశ్వరావుపేట డివిజన్ భద్రాద్రి కొత్తగూడెం గారు మాట్లాడుతూ చేప పిల్లలను రవాణా చేసేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి క్లుప్తంగా వివరించారు బి. రవీందర్ మత్స్య శాస్త్రవేత్త, పాలేరు మాట్లాడుతూ.... నర్సరీ చేప పిల్లల పెంపకంలో నీటి యాజమాన్య పద్ధతుల గురించి, ప్లవకాల తయారీ గురించి, చేపల చెరువులలో వాటర్ టెస్టింగ్ గురించి వివరిస్తూ వారి స్వహస్తాలమీదుగా క్షేత్రస్థాయిలో వివిధ చెరువులలోని వాటర్ శాంపిల్స్ ను తీసుకువచ్చి కిట్స్ ద్వారా వాటర్ టెస్టింగ్ చేయించారు. పి. శాంతన్న పిహెచ్డి స్కాలర్, కాలేజ్ ఆఫ్ ఫిషరీస్ సైన్స్, నెల్లూరు మాట్లాడుతూ... నర్సరీ చేప పిల్లల చెరువులలో పాటించవలసిన ఫీడింగ్ పద్ధతుల గురించి మత్స్య రైతులకు వివరించి క్షేత్రస్థాయిలో వారి చేత నర్సరీ చేప పిల్లల చెరువులలో మేత తయారు చేయించి వేయించారు. చివరిగా ప్రశంస పత్రాలను మత్స్య రైతులకు అందజేశారు.

# పదోన్నతి పొందిన ఉపాధ్యాయుడికి ఘన సన్మానం



**నేటి సాక్షి, దేవరకద్ర, సెప్టెంబర్ 3 :** మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల మండలం గొల్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం పదోన్నతి పై వెళ్లిన ఉపాధ్యాయుడు విజయ కృష్ణకు పాఠశాల తరఫున ఘనంగా సన్మానించారు. పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ (బయో సైన్స్) గా పనిచేసే విజయ కృష్ణ మరికల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలకు ఇటీవల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడిగా పదోన్నతిపై వెళ్లారు. దీంతో ఆయనకు గొల్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా సన్మానించారు. పాఠశాల గేటు నుండి సభా స్థలం వరకు ఆయనపై పూలుచల్లుతూ విద్యార్థులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాఠశాలలో విద్యాభివృద్ధి కోసం విజయ కృష్ణ చేసిన కృషిని ఉపాధ్యాయులు, విద్యార్థులు కొనియాడారు. పదోన్నతి పై వెళ్లిన విజయకృష్ణకు ఉపాధ్యాయులు శాలువా కప్పి, పూలమాలలు వేసి వే-ుమేంటోలతో సత్కరించారు. పాఠశాలలోని ఆయా తరగతుల విద్యార్థులు కూడా విజయకృష్ణ కు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలకు పదోన్నతి పై వచ్చిన విష్ణువర్ధన్ రెడ్డి ని కూడా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సరళజాయ్ విద్యార్థులకు పరిచయం చేశారు. ఈ సందర్భంగా ఆయనకు కూడా స్వాగతం పలుకుతూ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సరళాజాయ్ తో పాటు ఉపాధ్యాయులు గమలమ్మ, శ్రీశైలం, పురుషోత్తం, బలరాం,శ్రీనివాస్ ఆర్య, విజయలక్ష్మి, విష్ణువర్ధన్ రెడ్డి, పిఈటి సాదియా ఫర్హాత్, జయమ్మ, ఆయా తరగతుల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 5న జీపీఓలకు నియామకపత్రాలు జారీ



- మంత్రులు, ప్రభుత్వ సలహాదారులు, ఎమ్మెల్యేలకు సమాచారం ఇవ్వాలి
- అభ్యర్థుల తరలింపునకు తగిన ఏర్పాట్లు చేయాలి
- సీసీఎల్ఏ లోకేష్ కుమార్

**నేటి సాక్షి - జగిత్యాల ( రాధారపు నర్సయ్య ) :** జీపీఓ పరీక్ష రాసి ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు ఈ నెల 5 వ తేదీన సీఎం రేవంత్ రెడ్డి, ఇతర మంత్రుల చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేయనున్నట్లు సీసీఎల్ఏ లోకేష్ కుమార్ వెల్లడించారు. జీపీఓ అభ్యర్థులకు నియామక పత్రాలు హైదరాబాద్ లో అందజేయనున్న సందర్భంగా చేయాల్సిన ఏర్పాట్లపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించగా, జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్, అదనపు కలెక్టర్ బి. ఎస్. లత హాజరయ్యారు. ఈ సందర్భంగా సీసీఎల్ఏ లోకేష్ కుమార్ మాట్లాడుతూ 'భూ భారతి' చట్టం అమలులో భాగంగా జీపీఓల నియామకానికి రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల పరీక్ష నిర్వహించిందని తెలిపారు. ఇందులో భాగంగా ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు ఈ నెల 5 వ తేదీన సీఎం రేవంత్ రెడ్డి, ఇతర మంత్రుల చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేసేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడించారు. అన్ని జిల్లాల్లో పరీక్ష రాసి ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు సమాచారం అందించాలని సూచించారు. వారిని హైదరాబాద్ తరలించేందుకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని ఆదేశించారు. ఆయా జిల్లాల నుంచి ప్రత్యేక బస్ లలో వారిని నిర్ణీత సమయానికి తరలించాలని సూచించారు. వారికి కావలసిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. నియామకాలకు సంబంధించిన సమాచారాన్ని ఆయా జిల్లాల్లోని మంత్రులు, ప్రభుత్వ సలహాదారులు, ఎమ్మెల్యేలకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

## 146 మంది ఉత్తీర్ణత

అనంతరం జగిత్యాల జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జగిత్యాల జిల్లా నుంచి జీపీఓ పరీక్ష రాసి 146 మంది ఉత్తీర్ణత సాధించారని కలెక్టర్ బి. సత్య ప్రసాద్ తెలిపారు. అభ్యర్థులను ఈ నెల 5 వ తేదీన జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి తరలించాలని అధికారులకు సూచించారు. హైదరాబాద్ తరలివెళ్లే అభ్యర్థులకు కావల్సిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

# 'త్రిశక్తి' వినాయకునికి 108 నైవేద్యాలు

- కోరుట్లలో గణేశ నవదుర్గా త్రిశక్తి మాత సేవా సమితి వైభవం

**నేటి సాక్షి - కోరుట్ల ( రాధారపు నర్సయ్య ) :** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని ఝాన్సీ రోడ్‌లో గల గణేశ నవదుర్గా త్రిశక్తి మాత సేవా సమితి ఆధ్వర్యంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు విశేషంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా బుధవారం రాత్రి వినాయకుడికి 108 నైవేద్యాలు సమర్పించడం విశేషంగా నిలిచింది.

### మహిళల ప్రత్యేక భక్తి

ఉత్సవాల్లో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని వినాయకుని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించి, నైవేద్యాలను సమర్పించారు. తమ కోరికలు తీర్చమని గణపతిని ప్రార్థించారు. ఈ సందర్భంగా సమితి అధ్యక్షులు కటుకం గణేష్, ప్రధాన కార్యదర్శి వడ్లకొండ శ్రీనివాస్ మాట్లాడుతూ..'ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈసారి కూడా వినాయక నవరాత్రులను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నామ'ని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఎలిగేటి సుమన్, సహాయ కార్యదర్శి మామిడిపల్లి రమేష్, కోశాధికారి అడువాల ప్రభాకర్, గజ్జల శంకర్, గాజుల రమేష్, చింతకింది సత్యనారాయణ, కరెంటు విజయ్, ముల్క గంగాధర్, కార్తీక్, అర్చకులు శివతో పాటు మహిళా భక్తులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# బహరైన్‌లో ఘనంగా వినాయక చవితి వేడుకలు



**నేటి సాక్షి - కోరుట్ల ( రాధారపు నర్సయ్య ) :** బహరైన్‌లో నివసిస్తున్న పద్మశాలీయులు వినాయక చవితి వేడుకలని అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. పద్మశాలి సమాజ్ బహరైన్ ఆధ్వర్యంలో మహారాష్ట్ర కల్చరల్ హాల్‌లో జరిగిన వేడుకల్లో సభ్యులు, వారి కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున హాజరై భక్తి శ్రద్ధలతో గణపతి వ్రతాన్ని నిర్వహించారు.

### పద్మశాలి సమాజ్‌కు పది ఏళ్లు

ఈ వేడుకలతో పాటు పద్మశాలి సమాజ్ బహరైన్ 10 వసంతాలు పూర్తి చేసుకున్న ఆనందాన్ని సభ్యులు పంచుకున్నారు. ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలుపుకుంటూ సమాజ్ ఐక్యతను చాటుకున్నారు. ఈ వేడుకలకు గౌరవ అధ్యక్షుడు అల్లే గంగాధర్ నేత, అధ్యక్షుడు దొంతల శంకర్ నేత, ఉపాధ్యక్షుడు బాలే శ్రీధర్ నేత, ప్రధాన కార్యదర్శి అవధూత నరేశ్ నేత, కోశాధికారి మేరుగు శ్రీనివాస్ నేత, జాయింట్ సెక్రటరీలు కాచర్ల వంశి నేత, జోగనాగరాజు నేత, సభ్యత్వ కార్యదర్శి దీకొండ శ్యాంప్రసాద్ నేత, మీడియా సెక్రటరీ సాంబారి కార్తీక్ నేత, సాంస్కృతిక కార్యదర్శి జక్కుల కిరణ్ నేత, సంక్షేమ కార్యదర్శి మిట్టపల్లి రాజేందర్ నేతలు పాల్గొన్నారు.

### సలహా కమిటీ సభ్యుల సమక్షంలో..

సలహా కమిటీ సభ్యులు వేముల కృష్ణ నేత, యేముల సుధాకర్ నేత, గంగుల సుదర్శన్ నేత, భోగ సత్యనారాయణ నేత, నాయిని మధు నేత, దూలం రాజశేఖర్ నేత, బాలే పరమేశ్వర్ నేత, బొల్లావత్రి చిన్న భూమేశ్వర్ నేతలతో పాటు మరికొందరు సభ్యులు కుటుంబ సమేతంగా హాజరై వినాయక నవరాత్రి వేడుకలను మరింత వైభవంగా నిర్వహించారు.

# తీరని యూరియా కొరత-రైతుల ఆందోళన

- లారీని అడ్డుకుని మాదాపూం
- కోరుట్ల పోలీసుల బందోబస్తు

**నేటి సాక్షి - కోరుట్ల ( రాధారపు నర్సయ్య ) :** రోజురోజుకూ ఎరువుల కొరతతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. యూరియా కోసం గంటల తరబడి క్యూల్లో నిలబడి కూడా దొరకక రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో బుధవారం కోరుట్ల మండలంలోని మాదాపూర్ కి యూరియా తో వచ్చిన లారీని అడ్డుకుని ఆందోళన చేపట్టారు.

### మండలానికి 17 వేల ఎకరాల్లో వరి సాగు

ఈ పంట సీజన్‌లో కోరుట్ల మండలంలో 17 వేల ఎకరాల్లో వరి సాగు సాగుతోంది. దీనికి 2400 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉన్నప్పటికీ ఇప్పటి వరకు కేవలం 1800%-%1900 మెట్రిక్ టన్నులే సరఫరా అయ్యాయి. మిగిలిన అవసరానికి సరిపడా యూరియా రాకపోవడంతో రైతులు ఇబ్బంది పడుతున్నారు. మాదాపూర్‌లో రైతులు లారీ అడ్డగింత మాదాపూర్ గ్రామానికి యూరియా లారీ రాగానే గ్రామస్థులు లారీని అడ్డుకుని, సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ఒక్కసారిగా వచ్చిన 220 బస్తాలు తగినన్ని కావని, గ్రామానికి కనీసం అవసరమైన మొత్తంలో సరఫరా జరగాలని రైతులు కోరారు.



### యూరియా కోసం రైతుల నిరసనలు

కొన్ని గ్రామాలకు యూరియా సరఫరా ఆలస్యం కావడంతో రైతులు రహదారులపై నిరసనలు వ్యక్తం చేశారు. కోరుట్ల ఎస్ఐ చిరంజీవి నేతృత్వంలో పోలీసులు ఆందోళనకారులను పరిస్థితి వివరించి..పరిస్థితులు చేయిదాటకుండా శాంతపరిచారు. వరిసాగుకు సరిపడేంత సరఫరా పెంచాలని రైతులు పట్టుబడుతున్నారు. యూరియా సమస్యపై ఎస్సీబీ అధికారులు, వ్యవసాయ అధికారులు సమన్వయం చేసుకుంటూ త్వరలోనే సరిపడా యూరియా అందిస్తామని హామీ ఇచ్చారు. అప్పటి వరకు ఎరువుల కొరత కారణంగా రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం



- డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని..
- ముఖ్య అతిథులుగా మన కొండూరు శాసనసభ్యులు శ్రీ కవ్వంపల్లి సత్యనారాయణ

**నేటి సాక్షి (కరీంనగర్) :** డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా కరీంనగర్ జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులకు కరీంనగర్ కలెక్టరేట్లో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మన కొండూరు శాసనసభ్యులు శ్రీ కవ్వంపల్లి సత్యనారాయణ కరీంనగర్ జిల్లా కలెక్టర్ శ్రీమతి పమేలా సత్పతి అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీ అశ్విని జిల్లా విద్యాధికారి జిల్లా శ్రీమతి చైతన్య జైనీ హాజరయ్యారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీమతి పమేల సత్పతి గారు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి అత్యంత పవిత్రమైనదని విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దే సువర్ణ అవకాశం ఉపాధ్యాయుల చేతుల్లో ఉందని అంకితభావంతో పనిచేసి నాణ్యమైన గుణాత్మక విద్యను అందించాలని ప్రభుత్వ పాఠశాలలను పరిరక్షించాలని ఆకాంక్షించారు. తమ పాఠశాలలో వినూత్న కార్యక్రమాల ద్వారా విద్యార్థుల సంఖ్యను పెంచిన బొమ్మకల్ ప్రధానోపాధ్యాయులు చిట్టి లక్ష్మారెడ్డి గారిని ఈ సందర్భంగా కలెక్టర్ అభినందించారు. ప్రభుత్వ పాఠశాలల నుండి 43 మంది, ప్రైవేట్ పాఠశాలల నుండి 17 మందిని ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేసి సన్మానించారు 100% ఉత్తీర్ణత సాధించిన 95 పాఠశాలల ప్రధానోపాధ్యాయులను కూడా ఈ సందర్భంగా సన్మానించారు కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ సిబ్బంది వివిధ సంఘాల నాయకులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## బజరంగ్దళ్ యూత్ ఆధ్వర్యంలో వినాయకుడి నిమజ్జనం



**నేటి సాక్షి తొగుట సెప్టెంబర్ 3 (పోతరాజు రవీందర్) :** మండలంలోని చందాపూర్ గ్రామంలో బజరంగ్దళ్ యూత్ ఆధ్వర్యంలో వినాయకుడి నిమజ్జనం బుధవారం వైభవంగా నిర్వ హించారు. ఎనిమిది రోజులపాటు పూజలందుకున్న విగ్రహాన్ని నిమజ్జ నానికి తరలించారు. ముందుగా గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. అనంతరం వీధుల్లో మేళ తాళాలు, డప్పుశబ్దాల మధ్య వినాయ కుడిని ఊరేగించారు. విగ్రహం ముందు చిన్నపిల్లలు, యువ కులు సంతోషాలతో డ్యాన్స్ చేస్తూ నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో బజరంగ్దళ్ యూత్ సభ్యులందరూ గ్రామస్తులు పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షుడికి ఘన స్వాగతం



**నేటి సాక్షి,గన్నేరువరం,( బుర్ర అంజయ్య గౌడ్):** బిజెపి రాష్ట్ర అధ్యక్షులుగా నియామకమై తొలిసారిగా కరీంనగర్ జిల్లాకు విచ్చేసిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావుకు మండలంలోని గుండ్లపల్లి రాజీవ్ రహదారి వద్ద బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, మండల బిజెపి అధ్యక్షుడు తిప్పర్తి నికేష్ ఆధ్వర్యంలో బిజెపి శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## సహకార సంఘం ఎరువుల విక్రయ కేంద్రం ప్రారంభం



**నేటి సాక్షి,గన్నేరువరం,(బుర్ర అంజయ్య గౌడ్):** మండలంలోని జంగపల్లి గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఎరువుల విక్రయ కేంద్రాన్ని మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు బుధవారం ప్రాథమిక సహకార సంఘం అధ్యక్షులు గుజ్జుల రవీందర్ రెడ్డి కేడీసీసీ బ్యాంకు డైరెక్టర్ ఆల్వాలకోటితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రైతుల ఇబ్బంది దృష్ట్యా జంగపల్లి గ్రామంలో మరో ఎరువుల విక్రయ కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని ఈ కేంద్రంతో గుండ్లపల్లి, గునుకుల కొండాపూర్ గ్రామాల రైతులకు సౌకర్యవంతంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కిరణ్ మయి, సహకార సంఘం పాలకవర్గ సభ్యులు అటికం రవి గౌడ్, గంప వెంకన్న, బోయిని అంజయ్య, బోయిని రజిత, తిరుపతి, పురం శెట్టి బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## కారు పై విరిగిపడ్డ చెట్టు



**నేటి సాక్షి - జగిత్యాల ( రాధారపు నర్సయ్య ) :** జగిత్యాల పట్టణంలోని బట్టివాడ ప్రాంతంలో రోడ్డు ప్రమాదం జరిగింది. ఎస్.కే.ఎన్ఆర్ మహిళా కళాశాల వెనుక నిలిపివున్న కారు పై పెద్ద చెట్టు విరిగి పడింది. ఈ ఘటనలో కారు తీవ్రంగా దెబ్బతినగా, అదృష్టవశాత్తూ ఎటువంటి ప్రాణనష్టం జరగలేదు. చెట్టు పడిన సమయానికి కారు లోపల ఎవరూ లేరు. చెట్టు పెద్ద శబ్దంతో విరగడంతో స్థానికులు అప్రమత్తమై బయటకు వచ్చారు. అక్కడికి చేరుకున్న ప్రజలు చెట్టును తొలగించేందుకు ప్రయత్నాలు ప్రారంభించారు. సమాచారం తెలుసుకున్న మున్సిపల్ సిబ్బంది, పోలీసులు అక్కడికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. ఈ ఘటనతో ఆ ప్రాంతంలో కొద్దిసేపు గందరగోళ వాతావరణం నెలకొంది.

# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..




# లంబాడీల ద్రోహి రేవంత్ రెడ్డి

## ఆటలు ఇక తెలంగాణలో సాగవు



**నేటి సాక్షి మహబూబాబాద్ నరసింహుల పేట (బి. ఆర్. నాయక్ )సెప్టెంబర్ 3 :** ఎల్ హెచ్ పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గుగులోతు భీమా నాయక్ అధ్వర్యంలో రాష్ట్ర ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించగా హాజరైన జాతీయ ప్రధాన కార్యదర్శి హరి నాయక్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాసు నాయక్. గోదావరి లోయ పరివాహక ప్రాంతంలో మెజార్టీ గెలిచిన నీకు ౦ అదే గోదావరిలోయ ప్రతిఘటన ఉద్యమాలతో కాంగ్రెస్ పార్టీని భూస్థాపితం చేస్తాం. లంబాడి ఓట్లతో గెలిచి లంబాడీల మీద కుట్ర పన్నుతున్న రేవంత్ రెడ్డిని స్థానిక సంస్థల ఎన్నికల్లో లంబాడీలు తిరగబడండి. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర స్థాయి సమావేశం జరిగింది ౦ డిసెంబర్ లో లంబాడీల తిరుగుబాటు భారీ బహిరంగ సభకు పిలుపు సిగ్గు లేకుండా మౌనంగా ఉంటున్న కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, ఎమ్మెల్యేలు, ఎంపీ, లు రాజీనామా చేయాలి తెలంగాణలో లంబాడీల ఓట్లతో గెలిచి లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని కుట్ర పన్నుతున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని భూ స్థాపితం చేస్తామని బుధవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఎల్ హెచ్ పీఎస్ రాష్ట్ర స్థాయి ఉమ్మడి సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు గుగులోతు భీమా నాయక్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో హాజరై జాతీయ ప్రధాన కార్యదర్శి హరి నాయక్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాసు నాయక్ లు ప్రసంగించారు.....ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో 18 కోట్లకు పైగా బంజారాలు కలిగి ఉన్నారని,వారు అంత గిరిజన జాతికి చెందిన వారని 1976 లో ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వమే గుర్తించి ఎస్టీ జాబితా లో కలిపారని గుర్తు చేశారు.... రాజ్యాంగబద్ధంగా చట్ట ప్రకారంగా సుగాలి లంబాడీలను ఎస్టీ ట్రైబ్స్ లో కలిపారని, ఇప్పుడు దానిని వ్యతిరేకించడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని తెలిపారు.... సుప్రీంకోర్టులో పిటిషన్ వేసిన సోయం బాబురావు, తెల్లం వెంకట్రావుల వెనుక రేవంత్ రెడ్డి హస్తం ఉందని, కేవలం రాజకీయ లబ్ధి కోసమే అన్నదమ్ములుగా కలిసిమెలిసి ఉంటున్న ఆదివాసి లంబాడీల మధ్య చిచ్చులు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి గెలిచిన తర్వాత, కేవలం లంబాడీల ఓట్లతో గెలిచానని అనేక సభల్లో చెప్పి ఇప్పుడు లంబాడీలను మోసం చేస్తున్నారని, ముమ్మాటికి రేవంత్ రెడ్డి లంబాడీల ద్రోహి అని ఎల్ హెచ్ పి ఎస్ నేతలు స్పష్టం చేశారు. రాష్ట్రంలో లంబాడీల ఓట్లు కీలకంగా ఉన్నాయని భావించి, లంబాడీలును విచ్ఛిన్నం చేసే ప్రయత్నం చేస్తున్నారని కొనియాడారు.. ఇప్పటికైనా లంబాడి జాతి ప్రజలారా మేల్కొని రానున్న స్థానిక సంస్థలు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని భూస్థాపితం చేయాలని పిలుపునిచ్చారు... కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్న లంబాడి ప్రజాప్రతినిధులు కనీసం సోయలేకుండా వ్యవహరిస్తున్నారని తెలియజేశారు.. మీకు లంబాడి ప్రజలు తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు. నవంబర్ లో మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో లంబాడీల భారీ బహిరంగ సభ నిర్వహించబోతున్నట్లు వారు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో గోర్ సిక్వాడీ జిల్లా అధ్యక్షులు బిచ్చ నాయక్ , ఎల్ హెచ్ పీఎస్ మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీ బాయి,రాష్ట్ర వికలాంగుల విభాగం అధ్యక్షుడు రామదాసు నాయక్,కార్మిక విభాగం మంగిలాల్ నాయక్,వాంకుడు హరికృష్ణ ,అజ్మీర కోటేష్, స్వర్ణలత, మాలోత్ లక్ష్మీబాయి గుగులోతు మంగలాల్, బానోత్ రాందాస్, బుక్యా శ్రీను, బానోత్ రాంజీ ,శ్రీను నాయక్, బానోత్ సీతారాం,కిరణ్,వెంకన్న, మోహన్, నాగేష్ నాయక్,వీరన్న నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# చాట్రాశి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేదలకు నిత్య సరుకులు పంపిణీ

## పంపిణీ చేసిన చాట్రాశి ఫౌండేషన్ చైర్మన్ రాజేష్



**నేటి సాక్షి, బాపట్ల జిల్లా ప్రతినిధి (చీరాల) :** పేదల కొరకు చాట్రాశి ఫౌండేషన్ ఎప్పుడు అందుబాటులో ఉంటుందని చాట్రాశి రాజేష్ అన్నారు. బాపట్ల జిల్లా చీరాల నియోజవర్గం ప్రాంతీయ ప్రజలను ఎప్పుడూ అందుబాటులో ఉంటూ పేద ప్రజలకు ఫౌండేషన్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. ఇందులో భాగంగా చీరాల స్వర్ణ రోడ్డు లోని రోశయ్య బ్రిడ్జి దగ్గర కాలువ కట్టపై నివాసం ఉంటున్న పూట కలవడానికి చాలా ఇబ్బందిగా ఉన్న పేద కుటుంబాలకు చాట్రాశి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ చైర్మన్ రాజేష్ చేతుల మీదుగా నిరుపేదలైన కుటుంబాలకు నిత్యవసర సరుకులు, చలికాలానికి తట్టుకునే విధంగా దుప్పట్లు, బట్టలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా చాట్రాశి ఫౌండేషన్ చైర్మన్ రాజేష్ మాట్లాడుతూ ప్రతి పేదలకు అండగా ఉండేందుకే ఫౌండేషన్ నిర్మించామని ఈ ఫౌండేషన్ ద్వారా పలు సేవా కార్యక్రమాలు చేశామన్నారు. ఇదేవిధంగా మరి ఎన్నో పేదలకు మరెన్నో సేవా కార్యక్రమాలు అందించేందుకు ఎప్పుడు ముందుంటుందని ఎవరికైనా నిరుపేదల ఉంటే తెలియజేయాల్సినదిగా ఆయన కోరారు. ఆ నిరుపేదలకు ఎంతో కొంత సాయం చేసి ఆ కుటుంబానికి అండగా నిలుస్తామని ఆయన సూచించారు. ఆయన వెంట ఫౌండేషన్ సభ్యులు ప్రజలు నిరుపేదలు తదితరులు ఉన్నారు.

# కోరుట్ల మున్సిపల్ లో అన్నప్రసాద వితరణ



**నేటి సాక్షి - కోరుట్ల ( రాధారపు నర్సయ్య ) :** కోరుట్ల మున్సిపల్ కార్యాలయంలో బుధవారం వినాయకుని సన్నిధిలో అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పారిశుద్ధ్య కార్మికులు, కార్యాలయ సిబ్బంది, మహిళా సంఘాల రిసోర్స్ పర్సన్స్ మరియు పట్టణ ప్రజలు పాల్గొని భక్తి భావంతో పాల్గొన్నారు.

# నూతన సింగిల్ విండో అధ్యక్షుల సమావేశం



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** ఉమ్మడి చిత్తూరు జిల్లా సహకార జిల్లా కేంద్ర బ్యాంక్ కార్యాలయంలో బుధవారం డిసిసిబి చైర్మన్ అమాస రాజశేఖరరెడ్డి అధ్యక్షతన నూతనంగా ఎన్నికైన ఉమ్మడి చిత్తూరు జిల్లా సహకార బ్యాంకు సింగిల్ విండో చైర్మన్ లు సమావేశం జరిగింది ఈ సమావేశంలో రైతులకు బ్యాంకు ద్వారా తక్కువ వడ్డీ తో సహాయ సహకారాలు అందించాలని సూచించారు బ్యాంక్ నందు లాకర్ లు అందుబాటులో ఉంచాలని ప్రతి రైతు బ్యాంకు పై నమ్మకం కలిగేలా అంకిత భావంతో పనిచేయాలని అధ్యక్షులను కోరారు అనంతరం చంద్రగిరి నియోజకవర్గ సింగిల్ విండో చైర్మన్ లు కో. ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ డిసిసిబి చైర్మన్ అమాస రాజశేఖర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందించి ఘనంగా సత్కరించారు చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని ఆదేశాలతో ఆరు మండలాల అధ్యక్షులు మర్యాదపూర్వకంగా కలిసినట్లుతెలిపారు ఈ కార్యక్రమంలో పాకాల సింగిల్ విండో చైర్మన్ సావిత్రి క్రిష్ణమనేని,నరసింగాపురం చైర్మన్ ఆర్ వినోద్ కుమార్ రెడ్డి,మల్లంగుంట చైర్మన్ సి మధు శేఖర్, రామచంద్రాపురం చైర్మన్ చేకూరి జనార్ధన్ చౌదరి, యర్రావారిపాళ్యం చైర్మన్ ఎస్ రఘు, చిన్నగోటిగల్లు చైర్మన్ యం ప్రభాకర్ లు ఉన్నారు

# గ్లోబల్,రెయిన్ బో స్కూల్స్ ప్రిన్సిపాళ్లకు గురుబ్రహ్మ అవార్డు

- అందజేసిన ఎస్ఆర్ఎఫ్ ఫౌండేషన్ .
- ముఖ్య అతిథిగా హాజరైన ఐఏఎస్ డాక్టర్ జయప్రకాశ్ నారాయణ్.



**నేటి సాక్షి పాలేరు , ఆగస్ట్ 3:** కూసుమంచి మండల కేంద్రంలోని గ్లోబల్,రెయిన్ బో స్కూళ్లకు అవార్డులు వరించాయి. ఉత్తమ బోధన, పాఠశాల నిర్వహణకు గాను శ్రీనివాస్ రామనుజన్ ఫౌండేషన్ స్థాపించి ఇరవై రెండు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా అదేవిధంగా ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకోని అవార్డులు అందజేశారు. అద్భుతమైన నాయకత్వ చతురత,విద్యా రంగంలో అత్యుత్తమ కృషికి గాను ఎస్ఆర్ఎఫ్ ఎక్సలెన్స్ అవార్డ్స్ 2025 ప్రతిభావంతులైన వ్యక్తిత్వ అవార్డులను అందించింది. బుధవారం హైదరాబాద్ లోని పొట్టిశ్రీరాములు తెలుగు యూనివర్సిటీ ఆడిటోరియంలో అట్టహాసంగా జరిగిన కార్యక్రమంలో లోక్ సత్తా పార్టీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే, ఐఏఎస్ జయప్రకాశ్ నారాయణ అవార్డులను గ్లోబల్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీరంగం జాహ్నవి, రెయిన్ బో స్కూల్ ప్రిన్సిపాల్ మహమ్మద్ ఇంతియాజ్ అహ్మద్ లకు అందజేశారు. విద్యాభివృద్ధికి చేస్తున్న కృషి అభినందించారు. ఈ సందర్భంగా జాహ్నవి,మహమ్మద్ ఇంతియాజ్ అహ్మద్ లను సూల్స్ కరస్పాండెంట్ మహ్మద్ ఎర్షాద్ అహ్మద్ , పాఠశాల బోధన, బోధనేతర సిబ్బంది అభినందనలు తెలిపారు..

# గాంధీ విలువల ఆచరణీయత పై విస్తృత ఉపన్యాసం



**నేటి సాక్షి ఉప్పల్ సెప్టెంబర్ 3 :** గాంధ్జీన్ ప్రతిష్టాన్, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ సౌజన్యంతో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆగష్టు 25 న డా.నాగసూరి వేణుగోపాల్ చే ప్రారంభించబడిన స్వల్పకాల సర్టిఫికెట్ కోర్సు విజయవంతంగా కొనసాగుతుంది. కళాశాల వివిధ విభాగాల ఆచార్యులు ఈ కోర్సులో స్వచ్ఛందంగా తమ విభాగాల అంశాలపై తరగతులు నిర్వహిస్తున్నారు. కోర్సు ప్రణాళికలో భాగంగా నేటి తరగతిని ప్రముఖ గాంధేయవాది రాజనీతి శాస్త్ర అధ్యాపకులు, చేనేత సంఘాల జాతీయ సంఘం మాజీ సభ్యులు సంఘమిత్ర పబ్లికేషన్స్ అధినేత తడక యాదగిరి నిర్వహించారు. ఆధునిక కాలంలో గాంధీ విలువల ఆచరణీయత అనే అంశం పై విస్తృత ఉపన్యాసం చేశారు సత్యశీలత సేవాపరాయణత, స్వయం ఉపాధి, శాంతికాముకత, సాదాసీదా జీవనం, సర్వభూత దయ వంటి ఎన్నో అంశాలు నేటికీ అనుసరించ తగినవని వారు పేర్కొన్నారు. ప్రసంగం అనంతరం వారిని కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.విజయ్ కుమార్, కోర్సు సమన్వయ కర్త ఎన్ఎస్ఎస్ పిఓ జల్దా విశ్వనాథ్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ డా.ఎ.రవిప్రసాద్, డా.సిహెచ్ సత్యనారాయణ, డా.ఎన్ రాజశ్రీ, డా.జి.తిరుపతయ్య, శ్రీచపి విజయ్ కుమార్ తదితరులు ఘనంగా సన్మానించారు. వారు రచించిన భూదానోద్యమం- గాంధేయవాదం పుస్తకాలను కోర్సులో భాగస్వాములైన వాలంటీర్లకి అందజేశారు.

# తెలియని నంబర్ల కాల్స్, మెసేజ్‌లకు స్పందించవద్దు

## మెట్ పల్లి సీఐ అనిల్ కుమార్

**నేటి సాక్షి - కోరుట్ల ( రాధారపు నర్సయ్య ) :** యువత, విద్యార్థులు సైబర్ క్రైమ్ బారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలని పోలీసులు సూచించారు. మెట్‌పల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో సీఐ వి. అనిల్ కుమార్, ఎస్ఐ పబ్బ కిరణ్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.

### బీ-అలర్ట్ : సిఐ అనిల్


సీఐ అనిల్ కుమార్ మాట్లాడుతూ.. 'తెలియని నంబర్ల నుండి వచ్చే కాల్స్, మెసేజ్‌లకు ఎట్టి పరిస్థితుల్లోనూ స్పందించవద్దు. అలాంటి విషయాలను మీ కుటుంబ సభ్యులకు, సన్నిహితులకు తప్పనిసరిగా తెలియజేయాలి. మాదకద్రవ్యాలు వాడిన వారు లేదా వాడుతున్నట్లు అనుమానం కలిగిన వారి సమాచారాన్ని వెంటనే పోలీసులకు చేరవేయాలి. అమ్మాయిలను ఎవరైనా వేధించినా, అసభ్యకరంగా ప్రవర్తించినా మాకు తెలియజేయాలి. పోలీసు శాఖ ఎల్లప్పుడూ మీకు సహాయం అందించడానికి సిద్ధంగా ఉంటుంద'ని అన్నారు.ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ సంగెం దేవారం అధ్యక్షత వహించారు. ఉపన్యాసకులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.



నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
గురువారం
4 సెప్టెంబర్2025
15

# వినాయక నిమజ్జనం ప్రశాంతంగా జారగాలి

- నిమజ్జనం ప్రదేశాలలో ప్రత్యేక ఏర్పాటు
- ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా డ్రోన్లు తో నిఘా
- తీరం వద్ద గజ ఈత ఈతగాళ్లతో భద్రత ఏర్పాటు
- జిల్లా ఎస్పీ తుషార్ డూడి



**నేటి సాక్షి, బాపట్ల జిల్లా ప్రతినిధి :** బాపట్ల జిల్లా వ్యాప్తంగా గణేశుని ఉత్సవ వేడుకలు ఘనంగా జరుగుతున్న నేపథ్యంలో జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ ఆదేశాల మేరకు వినాయక విగ్రహాల ఊరేగింపులు మరియు నిమజ్జన కార్యక్రమాలు ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా, ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా ప్రత్యేక భద్రతా చర్యలు జిల్లా పోలీస్ అధికారులు చేపడుతున్నారు. ప్రజల భద్రతను అత్యంత ప్రాధాన్యంగా తీసుకుంటూ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి, డ్రోన్ల సాయంతో ఊరేగింపు మార్గాలు, నిమజ్జన స్థలాలను నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. నిమజ్జనాల సమయంలో జనసందోహం అధికంగా ఉండే అవకాశం ఉన్నందున ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా జిల్లా పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు. డ్రోన్ల సాయంతో పై నుంచి చిత్రీకరిస్తూ, జనసమూహాల కదలికలను పరిశీలిస్తూ, ఏదైనా అనుమానాస్పద పరిస్థితి కనబడితే వెంటనే తక్షణ చర్యలు తీసుకునేలా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా పోలీస్ శాఖ అనుమతితో 2,561 వినాయక విగ్రహాలను ప్రజలు ఏర్పాటు చేశారని తెలిపారు. వీటిలో ఎక్కువ శాతం వినాయక విగ్రహాలను వాడరేవు, రామాపురం, సూర్యలంక సముద్ర తీరాలతో పాటు పెనుమూడివారిది, ఎన్ఎస్పి కాలువల్లో నిమజ్జనం చేయనున్నారని చెప్పారు. అంతేకాకుండా పల్నాడు, గుంటూరు జిల్లాల్లోని పలు ప్రాంతాల నుండి కూడా వినాయక విగ్రహాలు నిమజ్జనం కోసం జిల్లాలోని సముద్ర తీర ప్రాంతాలకు వచ్చే అవకాశం ఉందన్నారు. దానికి అనుగుణంగా నిమజ్జనాల సమయంలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా తగిన భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా వినాయకుని ఊరేగింపు, నిమజ్జన సమయాల్లో పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడమే కాకుండా నిమజ్జన ప్రదేశాల్లో గజ ఈతగాళ్లను నియమించడం జరిగిందని, తగిన లైటింగ్, క్రేన్లను కూడా ఏర్పాటు చేశామని ఎస్పీ వివరించారు. ప్రజల భద్రతను అత్యంత ప్రాధాన్యంగా తీసుకుంటూ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి, డ్రోన్ల సాయంతో ఊరేగింపు మార్గాలు, నిమజ్జన స్థలాలను పోలీసులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారన్నారు. నిమజ్జనాలు ప్రశాంత వాతావరణంలో జరగడానికి ప్రజలు తప్పనిసరిగా పోలీసులకు సహకరించాలని జిల్లా ఎస్పీ తెలిపారు.

# ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల విక్రయ కేంద్రాలను ప్రారంభించాలి



- ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తిని వినియోగించి ఆరోగ్యాన్ని కాపాడాలి
- జిల్లా అధికారులకు జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి ఆదేశం

**నేటి సాక్షి, బాపట్ల జిల్లా ప్రతినిధి :** ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను వినియోగించి ప్రజలు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అన్నారు. బుధవారం, స్థానిక కలెక్టరేట్లోని వీక్షణ సమావేశ మందిరంలో, ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజా భాగస్వామ్య ప్రకృతి వ్యవసాయ విభాగం మరియు డి ఆర్ డి ఏ -వెలుగు వారు సమన్వయంతో ప్రతి మండల కేంద్రంలో మరియు జిల్లా కేంద్రంలో ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల విక్రయ కేంద్రాలను ప్రారంభించాలని ఆయన అన్నారు. పురుగుమందు అవశేషాలు లేని ఆరోగ్యకరమైన ఆకుకూరలు, కూరగాయలు, ఆహార ధాన్యాలు, పప్పు ధాన్యాలు, నూనెలు, మొదలగు గృహ వినియోగానికి అవసరమైన అన్ని ఉత్పత్తులను ప్రకృతి వ్యవసాయం చేసే రైతుల నుండి సేకరించి ఈ కేంద్రం లో విక్రయించాలని ఆయన తెలిపారు. విత్తనం విత్తిన నుండి పంట ఇంటికి వచ్చేవరకు ప్రకృతి వ్యవసాయ విధానంలో పండించిన పంటలకు రైతు సాధికార సంస్థ ద్వారా ఆర్గానిక్ సర్టిఫికేషన్ ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఆర్గానిక్ సర్టిఫికేషన్ పొందిన వారి నుండి మాత్రమే ఈ ఉత్పత్తులను సేకరించాలని ఆయన తెలిపారు. ప్రజలు ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను ఉపయోగించుట ద్వారా క్యాన్సర్ మధుమేహం, రక్తహీనత మరియు సంతానలేమి వంటి అనేక అనారోగ్యాల నుండి రక్షణ పొందవచ్చునని ఆయన తెలిపినారు. ప్రకృతి వ్యవసాయ విభాగం ద్వారా అమలు చేయుచున్న కార్యక్రమాల పై జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి సంబంధిత అధికారులను ఆరా తీశారు. ఆంధ్రప్రదేశ్ ప్రజా భాగస్వామ్య ప్రకృతి వ్యవసాయ విభాగం వారు నేషనల్ మిషన్ ఆన్ నేచురల్ ఫార్మింగ్ క్రింద గుర్తించిన 170 క్లస్టర్లలో అమలు చేయబోవుచున్న ప్రకృతి వ్యవసాయ కార్యక్రమాల విధివిధానాలపై జిల్లా వ్యవసాయ అధికారి జిల్లా కలెక్టర్ కు తెలిపారు. గతంలో 174 గ్రామ పంచాయతీలలో ప్రకృతి వ్యవసాయ కార్యక్రమాలు అమలు జరుగుతున్నాయని మరల కొత్తగా 273 గ్రామపంచాయతీలలో ప్రకృతి వ్యవసాయ కార్యక్రమాలను అమలు చేయడానికి ప్రణాళికలు రూపొందించడం జరుగుతుందని, ఈ కొత్త గ్రామపంచాయతీలలో పొదుపు సంఘాల ద్వారా గ్రామ-స్థులను కలసి ప్రకృతి వ్యవసాయ కార్యాచరణ ప్రణాళిక రూపొందించడం జరుగుతుందని జిల్లా వ్యవసాయ అధికారి సుబ్రహ్మణ్యేశ్వర రావు జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఈ కార్యక్రమాల అమలుకు డి.ఆర్.డి.ఏ, వెలుగు, వ్యవసాయ, ఉద్యానవన మరియు పశుసంవర్ధక శాఖ అందరూ సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రైతు సాధికార సంస్థ, ఆంధ్రప్రదేశ్ ప్రజా భాగస్వామ్య ప్రకృతి వ్యవసాయ సంక్షిప్త మార్గదర్శిని, ప్రకృతి వ్యవసాయ విధానాల కరపత్రాలను జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉద్యానవన శాఖ అధికారి ఫేక్ కలీం, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి వేణుగోపాల్, జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ సయ్యద్ అక్తర్ హుస్సేన్, ప్రకృతి వ్యవసాయ విభాగం అడిషనల్ డి పి యం జె. మోహన్, డి ఆర్ డి ఎ డి పి యం సరిత మరియు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్లలో మెకానిక్ హక్కుల రక్షణలో కీలక పాత్ర

- డాక్టర్ పేట భాస్కర్ తోడేటి బాబుకు ఆత్మీయ సన్మానం
- తెలంగాణ ఆల్ టూ-వీలర్ మెకానిక్స్ వెల్ఫేర్ సొసైటీ సమావేశం
- మృతి చెందిన మెకానిక్ బాలరాజు కుటుంబానికి పరామర్శ



మెకానిక్ లు హక్కుల సాధనలో సహకరిస్తాం

**నేటి సాక్షి - కోరుట్ల ( రాధారపు నర్సయ్య ) :** తెలంగాణ ఆల్ టూ-వీలర్ మెకానికుల హక్కుల సాధనంలో నిరంతరంగా ముందున్న మెకానిక్స్ వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు తోడేటి బాబుకు తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ బుధవారం ఆత్మీయ సన్మానం తెలిపారు. కోరుట్ల ఆల్ టూ-వీలర్ మెకానిక్ అసోసియేషన్ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న తోడేటి బాబు, అసోసియేషన్ అభివృద్ధి కోసం కృషి కొనసాగిస్తామని, ఇటీవల పట్టణంలో గుండెపోటుతో మృతిచెందిన మెకానిక్ బాలరాజు కుటుంబాన్ని దత్తత చేసుకుంటామని తెలిపారు.

సభలో ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొన్న డాక్టర్ పేట భాస్కర్ మెకానిక్ హక్కుల సాధనలో పూర్తిస్థాయి సహకారం అందిస్తామని తెలిపారు. అనంతరం వారు సంఘ నాయకులతో కలిసి మృతిచెందిన బాలరాజు ఇంటికి వెళ్లి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో టూ-వీలర్ మెకానిక్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అడేపు శంకర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాసిరి సాంబశివరావు, శ్రీమంతుల రమణ, ముజమ్మల్, స్థానిక నాయకులు అల్లె రమేష్, రాజారాం, గోపి తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల పోటీల్లో గెలుపే లక్ష్యం కావాలి

- మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా రెడ్డి సమక్షంలో భారీ చేరికలు



**నేటి సాక్షి ప్రతినిధి( సుధాకర్ గౌడ్ ముదేవి) చేవెళ్ల న్యూస్ :** మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి సమక్షంలో చేవెళ్ల మండల పరిధి ముడిమ్యాల గ్రామ మాజీ సర్పంచ్ శేరి స్వర్ణలతా దర్శన్‌తో పాటు కాంగ్రెస్, బీజేపీ నాయకులు బుధవారం బీఆర్ఎస్‌లో చేరారు. కాంగ్రెస్ ప్రజలను మోసం చేస్తోందని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపుకోసం కృషి చేయాలని సబితా రెడ్డి పిలుపునిచ్చారు. చేరిన వారిలో శేరి శ్రీనివాస్, కావలి శ్రీశైలం, ఊరడి వెంకటేష్, యంజాల రవి, గౌండ్ల శ్రీను, బండ్లకాడి శ్రీనివాస్, ఎర్రవల్లి ప్రవీణ్, జొన్నాడ సామయ్య, యంజాల సుధాకర్, ఎండీ ఆఫిజ్, అనిల్, గుండాల వెంకటయ్య, అంతారం నర్సింలు, మహిళలు ఉన్నారు. కార్యక్రమంలో పట్లొళ్ల కృష్ణారెడ్డి, వంగ శ్రీధర్ రెడ్డి, గోనె కరుణాకర్‌రెడ్డి, రాఘవేందర్ రెడ్డి మాధవరెడ్డి శేరి రాజు, ఎండీ ఆరిఫ్, బ్యాగరి శివకుమార్, సూర్యాపేట మహేందర్, కావలి రమేష్, ఎర్రవల్లి జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# భూములు కోల్పోయిన రైతులకు న్యాయం చేయాలి

జాతీయ రహదారిపై అప్పాజీపల్లి గ్రామస్తుల ధర్నా



**నేటి సాక్షి ( భూమయ్య):కొల్చారం :** జాతీయ రహదారి పునర్నిర్మాణంలో భూములు కోల్పోయిన రైతులకు న్యాయం చేయాలని బుధవారం మెదక్ - హైదరాబాద్, 765 డి జాతీయ రహదారిపై ధర్నా రాస్తారోకో చేపట్టిన అప్పాజీపల్లి గ్రామ రైతులు. గతంలో బి ఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ హాయంలో జాతీయ రహదారి పునర్నిర్మాణంలో భాగంగా అప్పాజీపల్లి గ్రామానికి చెందిన కొందరు రైతులకు సంబంధించి భూములు కోల్పోయారు వారికి అప్పటి శాసనసభ్యులు చిలుముల మదన్ రెడ్డి సుమారు 40 వరకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయిస్తానని అలాగే పాత రోడ్డు స్థలాన్ని వాడుకోవచ్చునని హామీ ఇచ్చారు. ఇది ఇలా ఉండగా మంగళవారం నాడు రెవెన్యూ అధికారులు పాత రోడ్డు స్థలంలో కడీలు వేయడంతో ఆగ్రహించిన రైతులు బుధవారం ఉదయం రాస్తారోకో చేపట్టారు దీంతో రోడ్డుకిరువైపులా భారీగా ట్రాఫిక్ జామైంది దీంతో స్థానిక ఎస్సై అహ్మద్ మోహినుద్దీన్, మెదక్ రూరల్ సీఐ రాజశేఖర్ రెడ్డిలు ఘటన స్థలానికి చేరుకొని కలెక్టర్ తో మాట్లాడుతామని హామీ ఇచ్చి రాస్తారోకో విరమింప చేశారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయానికి చేరుకొని మాకు న్యాయం చేయాలని తాసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు.

# ఉపాధి పనులపై సమీక్ష

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో చంద్రశేఖర్



**నేటి సాక్షి:పాములపాడు సెప్టెంబర్ 03 :**మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం యొక్క వారాంతపు సమావేశం ను ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించడం జరిగిందని ఎంపీడీవో చంద్రశేఖర్ తెలిపారు ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ లేబర్ బడ్జెట్ హార్టికల్చర్ పండ్ల మొక్కల పెంపకం కంపోస్ట్ ఫీట్లు 100 రోజుల పని కల్పన వంటి పలు అంశాలపై ఫీల్డ్ అసిస్టెంట్లకు టెక్నికల్ అసిస్టెంట్లకు సూచనలు చేసినట్లు ఆయన వెల్లడించారు ఫీల్డ్ అసిస్టెంట్లు పండ్లతోటల పెంపకంపై అవగాహన పెంచుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో ఏపిఓ జయంతి ఎఫ్ఏ టి ఏ లు పాల్గొన్నారు

# ప్రజావాణిలో వొచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి

ఎమ్మెల్యే బిఎల్ఆర్



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయం నందు ప్రతీ బుధవారం నిర్వహించే ప్రజా వాణి కార్యక్రమంలో భాగంగా బుధవారం సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ తో కలసి శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రజల నుంచి ఫిర్యాధులు స్వీకరించి, వెంటనే వారి సమస్యలు పరిష్కారం చేయాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ, ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు అధికారులను అందరిని ఒక్కదగ్గరకి తీసుకొని వచ్చి ప్రజా సమస్యలు పరిష్కరించే లక్ష్యంగా ప్రజా వాణి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని సాధ్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అన్నిశాఖల అధికారులు మరియు కాంగ్రెస్ నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..


# రాష్ట్రంలో తొలి ప్రాధాన్యం పాలమూరు జిల్లాకే






- పాలమూరు జిల్లా లో విద్య ,వైద్యం,సాగు నీటి ప్రాజెక్టులు పూర్తికి ప్రాధాన్యం
- పాలమూరు సాగు నీటి ప్రాజెక్టులకు గ్రీన్ ఛానల్ ద్వారా నిధులు అందించి ప్రాజెక్టులు పూర్తి చేస్తాం
- ఎస్.జి.డి కార్నింగ్ టెక్నాలజీస్ ఫర్నేస్ లైటింగ్ ప్రారంభ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి

**నేటి సాక్షి, దేవరకద్ర సెప్టెంబర్ 3 :** ఉమ్మడి పాలమూరు జిల్లాలో విద్య,వైద్య రంగాల తో పాటు సాగు నీటి ప్రాజెక్టుల పూర్తికి ప్రాధాన్యం నిస్తూ వలసల పాలమూరు జిల్లాను అభివృద్ధి కి కలిసి కట్టుగా కృషి చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు. బుధవారం మహబూబ్ నగర్ జిల్లా మూసాపేట మండలం వేముల గ్రామ పంచాయతీ పరిధిలో ఏర్పాటు చేసిన ఎస్.జి.డి కార్నింగ్ ఫార్మాస్యూటికల్ గ్లాస్ ట్యూబింగ్ జాయింట్ వెంచర్ ఫర్నేస్ లైటింగ్ ప్రారంభ వేడుకలో రాష్ట్ర మంత్రులు వాకిటి శ్రీహరి, జూపల్లి కృష్ణా రావు, దేవరకద్ర శాసనసభ్యులు జి.మధుసూదన్ రెడ్డి తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాబోయే రోజుల్లో మహబూబ్ నగర్ జిల్లా నూతన పరిశ్రమలకు వేదిక కాబోతోందన్నారు. రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలకు మహబూబ్ నగర్ జిల్లా వేదిక కాబోతున్నందుకు సంతోషంగా ఉందనీ చెప్పారు. ఒకప్పుడు పాలమూరు జిల్లా వలసలకు మారుపేరనీ, నాటి పాలకులు పేదరికం, వలసలు, సమస్యలను చూపించడానికి ప్రపంచ నాయకులను పాలమూరు జిల్లాను చూపించడానికి తీసుకువచ్చేదన్నారు. భవిష్యత్ లో మన అభివృద్ధిని,పరిశ్రమలను, యూనివర్సిటీలను, సాగునీటి ప్రాజెక్టులను చూపించేందుకు దేశ విదేశాల నుంచి పర్యాటకులు వచ్చేలా జిల్లాను అభివృద్ధి చేసుకోవాలన్నారు.ఈ ప్రాంత ప్రజలకు ఎడ్యుకేషన్, ఇరిగేషన్ అందుబాటులో లేకపోవడం వల్లే ఆ పరిస్థితి ఏర్పడిందనీ గుర్తుచేశారు. ఉమ్మడి రాష్ట్రంలో మొదలు పెట్టిన పాలమూరు రంగారెడ్డి, జూరాల, నెట్టెంపాడు వంటి ఏ ప్రాజెక్టులు సంపూర్ణంగా పూర్తి కాలేదు. ఆనాడు సోనియాగాంధీ పాలమూరు యూనివర్సిటీని మంజూరు చేసినా.. పేరుకే అది యూనివర్సిటీ.. కానీ అది పీజీ కాలేజీగానే మిగిలిపోయిందన్నారు. ఎడ్యుకేషన్, ఇరిగేషన్, ఎంప్లాయిమెంట్ లో మన జిల్లాను అభివృద్ధి చేసుకోకపోతే శాశ్వతంగా జిల్లాకు తీరని అన్యాయం జరుగుతుంది. అందుకే ఇంజనీరింగ్, లా కాలేజీ, డిగ్రీ కాలేజీలతో పాటు ట్రిపుల్ ఐటీని పాలమూరు జిల్లాకు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ఒక్కో నియోజకవర్గానికి రూ. 200 కోట్ల చొప్పున రూ. 2800 కోట్లతో ఉమ్మడి జిల్లాలోని 14 నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణానికి శ్రీకారం చుట్టామన్నారు. అంతేకాకుండా ఉమ్మడి పాలమూరు జిల్లాలో 14 నియోజకవర్గాల లో 14 అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్లను ఏర్పాటు చేసి విద్యార్థులకు నైపుణ్య శిక్షణ ఇచ్చి దేశ విదేశాల్లో ఉద్యోగాలు చేసుకునేవిధంగా నైపుణ్య శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. విద్య ఒక్కటే మన తలరాతలు మారుస్తుందనీ వలసలు వెళ్లే పాలమూరు బిడ్డలు ఆ వలసల బారి నుంచి బయటపడాలంటే చదువొక్కటే మార్గమన్నారు. పాలమూరు జిల్లా నుంచి ఇంజనీర్లు, డాక్టర్లే కాదు, %ఌూ% లు ఐపీఎస్ లు గా ఎదిగి రాష్ట్రానికే కాదు దేశానికి సేవలందించేలా ఎదగాలనీ తెలిపారు. చదవాలంటే మనకు వసతులు ఉండాలి, ఆ వసతులు అందించే బాధ్యత పాలమూరు బిడ్డగా నేను తీసుకుంటానని హామీ ఇచ్చారు.చదువు కోసం ఎక్కడ ఏది కావాలన్నా ఇవ్వడానికినేను సిద్ధంగా ఉన్నానన్నారు. పాలమూరు ప్రాజెక్టులకు గ్రీన్ ఛానల్ ద్వారా నిధులు అందించి ప్రాజెక్టులు పూర్తి చేస్తామన్నారు. ఉదండాపూర్ ప్రాజెక్టును పూర్తి చేయాలని మేం ప్రయంత్నిస్తుంటే%ౄ% ప్రతిపక్షాలు గ్రీన్ ట్రిబ్యునల్ లో కేసులు వేసి అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారనీ దుయ్యబట్టారు. ఏ ప్రాజెక్టులు కట్టాలన్నా, పరిశ్రమలు నెలకొల్పాలన్నా భూమి అవసరమని తెలిపారు. రైతులకు ఎప్పటికీ అన్యాయం చేయమనీ, భూసేకరణ విషయంలో రైతులతో మాట్లాడి ఒప్పించి మంచి పరిహారం అందించాలని జిల్లా కలెక్టర్ లు, అధికారులకు సూచిస్తున్నట్లు తెలిపారు. గతంలో నాయకత్వ నిర్లక్ష్యం వల్లే ఇప్పటికీ ఉమ్మడి పాలమూరు జిల్లా ప్రాజక్టులు పూర్తి కాలేదనీ ఇప్పుడు ఆ పరిస్థితి లేదన్నారు. అన్ని అడ్డంకులను అధిగమించి అసంపూర్తిగా ఉన్న పాలమూరు ప్రాజెక్టులను పూర్తి చేసుకుందామనీ చెప్పారు.ఎడ్యుకేషన్, ఇరిగేషన్ ఈ రెండే పాలమూరు జిల్లా రూపురేఖలు మారుస్తాయనీ పునరుద్ఘాటించారు. ఇది నా బాధ్యత, నైతిక ధర్మం అన్నారు. రాజకీయ కారణాలతో అభివృద్ధిని అడ్డుకుంటే మనకు మనమే మరణ శాసనం రాసుకున్నవాళ్లం అవుతామన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న దేవరకద్ర శాసన సభ్యులు జి.మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ పాలమూరు బిడ్డ అయిన ఎ. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి గా ఉన్నందుకు ఉమ్మడి పాలమూరు జిల్లాకు సంవత్సరానికి 20 వేల కోట్లు మంజూరు చేస్తానని హామీ ఇచ్చి నెరవేరుస్తున్నారని చెప్పారు. దేవరకద్ర నియోజకవర్గంలో ఇప్పటికే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ తో పాటు డిగ్రీ కళాశాల, వైద్య శాలలు మంజూరు చేయడం జరిగిందన్నారు. కురుమూర్తి దేవస్థానానికి ఘాటు రోడ్డు నిర్మాణానికి 110 కోట్లు మంజూరు చేయగా పనులు నడుస్తున్నాయన్నారు. దేవరకద్రకు నూతనంగా కోర్టు మంజూరు అయిందన్నారు. నియోజకవర్గంలో నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కల్పించేందుకు నియోజకవర్గం పొడవున జాతీయ రహదారి ప్రాంతాల్లో పరిశ్రమల కారిడార్ ఏర్పాటు చేయాలని కోరారు. దేవరకద్ర నియోజకవర్గంలో బ్రహ్మోస్ మిస్సైల్ తయారీకి కంపెనీ వ్యవస్థాపకులతో మాట్లాడి బ్రహ్మోస్ పరిశ్రమ ఏర్పాటుకు కృషి చేసినందుకు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. కొత్తగా ఏర్పడిన దేవరకద్ర మున్సిపాలిటీకి 30 కోట్లు మంజూరు చేయాలని ముఖ్యమంత్రిని కోరారు. అదేవిదంగా కొత్తకోట మున్సిపాలిటీలో ఒక డిగ్రీ కళాశాల మంజూరు చేయాల్సిందిగా కోరారు. జాతీయ రహదారి పై ప్రమాదాలు జరిగితే ప్రాణాలు కాపాడేందుకు ముసాపేట వద్ద ఒక ట్రామా కేర్ యూనిట్ మంజూరు చేయాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పశు సంవర్ధక, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లురవి, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జి.చిన్నా రెడ్డి, మహబూబ్ నగర్ శాసన సభ్యులు యెన్నం శ్రీనివాస్ రెడ్డి, జడ్చర్ల శాసన సభ్యులు అనిరుధ్ రెడ్డి, వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి, నారాయణపేట శాసన సభ్యులు పర్ణిక రెడ్డి, షాద్ నగర్ శాసన సభ్యులు వీర్లపల్లి శంకర్, రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ ఏనుగు నర్సింహ రెడ్డి, ఎస్.జి.డి టెక్నాలజీస్ మేనేజింగ్ డైరెక్టర్ దీపక్ సర్జిత్, సుధీర్, తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాన కార్యక్రమం

అప్పాజీపల్లి లో వన దుర్గ భవాని గణేష్ మండలి ఆధ్వర్యంలో



**నేటి సాక్షి, భూమయ్య(కొల్చారం :** కొల్చారం మండలంలోని అప్పాజీపల్లి గ్రామంలో బుధవారం వన దుర్గ భవాని యూత్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కమిటీ సభ్యులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని తీర్థప్రసాదాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కొడిపల్లి కృష్ణ, కొడిపల్లి ఏగొండ, తిమ్మక్కపల్లి యాదగిరి, తిమ్మక్కపల్లి నర్సింలు, కొంగోటి వీరేశం,చింతకింది రాజు, చింత కింది మహేష్, తిమ్మకపల్లి దుర్గాప్రసాద్, కోరం పల్లి సాయికుమార్, చిన్తకింది మల్లేశం, చింతకింది కృష్ణ, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ జడ్పీటీసీ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



**నేటి సాక్షి - కోరుట్ల ( రాధారపు నర్సయ్య ) :**కోరుట్ల నియోజకవర్గంలోని మెట్‌పల్లి మాజీ జడ్పీటీసీ కాటిపల్లి.రాధా శ్రీనివాస్ రెడ్డి దంపతుల కుమారుడు శ్రీకర్ ప్రమాదవశాత్తు కాల్వలో పడి గల్లంతైన నేపథ్యంలో బీఆర్ఎస్ నేతలు ఆ కుటుంబాన్ని కోరుట్ల మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు పరామర్శించారు.బుధవారం మాజీ జడ్పీ ఛైర్పర్సన్ దావా వసంత తో కలిసి బీఆర్ఎస్ జగిత్యాల జిల్లా పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, శ్రీనివాస్ రెడ్డిని కలసి ధైర్యం చెప్పారు. కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.కాగా..గత వారం రోజులుగా వినాయకుడి కోసం బల్ల తీసుకుని వచ్చేందుకు ట్రాక్టర్ పై వెల్లిన శ్రీకర్ కెనాల్ లో పడి గల్లంతైనా..ఇంకా అతని ఆచూకీ లభించలేదు.

# గుడిబండలో వినాయకుడికి పూజలు



**నేటి సాక్షి, దేవరకద్ర సెప్టెంబర్ 3 :** మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గ పరిధిలోని దేవరకద్ర మండలం గుడిబండలో బుధవారం రాత్రి వినాయకుడికి గ్రామస్తులు పూజలు నిర్వహించారు. వినాయక నవరాత్రి వేడుకలు పురస్కరించుకొని ఈ పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గౌని అమరేశ్వర్ రెడ్డి, చంద్రారెడ్డి, లక్ష్మీకాంతరెడ్డి, శ్రీనివాసులు, నగేష్, ఎం. శివ లతోపాటు గ్రామస్తులు, మహిళలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రెండు నెలల్లో పనులు పూర్తి చేయాలి

- జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ ఈజీఎస్ పనులపై సీరియస్ సమీక్ష

**నేటి సాక్షి - జగిత్యాల ( రాధారపు నర్సయ్య ) :**భారీ వర్షాలకు దెబ్బతిన్న రోడ్లు, భవనాలు, అంగన్వాడి , స్కూల్ భవనాల మరమ్మతులు రెండు నెలల్లో పూర్తిచేయాలని..జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ ఆదేశించారు. ఇంజనీరింగ్, పంచాయతీ రాజ్ శాఖ అధికారులు, ఎంపీడీవోలు సమావేశమై ఈజీఎస్ పనులపై సమీక్ష నిర్వహించారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో (ఈజీఎస్) నిర్వహించిన ఈ సమీక్షలో మహాత్మా గాంధీ ఉపాధి హామీ కింద జరిగే పనులపై జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ అధికారులకు కఠిన ఆదేశాలు జారీ చేశారు.జిల్లా పంచాయతీ బిల్డింగులు, అంగన్వాడి, స్కూల్ బిల్డింగ్స్, టాయిలెట్లు రెండురెండు నెలల్లో పూర్తి చేయాలని కలెక్టర్ చెప్పారు. అలాగే ఆగస్టులో కురిసిన భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న రోడ్లు, జాతీయ రహదారులు, గ్రామీణ ఇళ్లు, విద్యుత్ స్తంభాలు, కాలువలు, అంగన్వాడి, స్కూల్ భవనాల మరమ్మతులు వెంటనే చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ బి.ఎస్. లతా, మెట్పల్లి ఆర్డీవోలు మధుసూదన్, శ్రీనివాస్, ఇంజనీరింగ్ పంచాయతీ అధికారి లక్ష్మణరావు, డి ఆర్ డి ఓ రఘువరన్ మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# బాపట్లలో యూరియాకు కొరత లేదు

- అక్రమ నిల్వలపై పీడీ యాక్ట్‌తో కఠిన చర్యలు
- జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి

**నేటి సాక్షి, బాపట్ల జిల్లా ప్రతినిధి :** బాపట్ల జిల్లాలో యూరియాకు ఎలాంటి కొరత లేదని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి స్పష్టం చేశారు. అక్రమంగా యూరియాను నిల్వ చేసి, కృత్రిమ కొరత సృష్టించి రైతులను భయభ్రాంతులకు గురిచేసే వారిపై పీడీ యాక్ట్‌తో సహా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. సెప్టెంబర్ నెలలో జిల్లాకు 6759 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం కాగా, ప్రభుత్వం 6759 మెట్రిక్ టన్నుల యూరియాను సరఫరా చేసే దానికి సిద్ధంగా ఉన్నదని కలెక్టర్ వివరించారు. ఈ యూరియాలో 70 శాతం మార్క్‌ఫెడ్ ద్వారా, 30 శాతం ప్రైవేట్ డీలర్ల ద్వారా రైతులకు అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. రైతు సేవా కేంద్రాల వారీగా సాగు విస్తీర్ణం, యూరియా అవసరం, ప్రస్తుత నిల్వల వివరాలను ఎప్పటికప్పుడు జిల్లా కేంద్రానికి పంపాలని మండల వ్యవసాయ అధికారులను ఆదేశించారు. ఈ-పంట, భూ రికార్డులు, రైతుల ఆధార్ కార్డు ఆధారంగానే యూరియా పంపిణీ జరుగుతుందని ఆయన వెల్లడించారు. రైతు సేవా కేంద్రంలో అవసరానికి తక్కువ నిల్వలు ఉంటే, సమీపంలోని కేంద్రం నుండి వెంటనే తరలించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పంపిణీ సమయంలో విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్, వీఆర్వోలు పర్యవేక్షణ తప్పనిసరని, దీనిపై మండల వ్యవసాయ అధికారి, తహసీల్దార్ నిరంతర పర్యవేక్షణ వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సుబ్రహ్మణ్యేశ్వరరావు, మార్క్‌ఫెడ్ జిల్లా మేనేజర్ కరుణశ్రీతో పాటు బాపట్ల జిల్లా వ్యవసాయ అధికారులందరూ పాల్గొన్నారు. రైతులకు ఎరువులు అందడంలో సమస్యలు తలెత్తితే వెంటనే తెలియజేయడానికి కలెక్టర్ కార్యాలయంలో ప్రత్యేక కాల్ సెంటర్ 8247040131 ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు.

